సరిహద్దు ఉద్రిక్తతలతో

## రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

2

2వ పేజీలో..

TV3 CHANNEL

పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లపై

మంత్రి సీతక్క గుడ్ న్యూస్

2లో.

www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

ఆదివారం 11-5-2025 | సంపుటి : 21 | సంచిక : 234 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


మండుటెండలో ఎడ్లు...

## 'చేతి'నిండా దుడ్లు...

### కౌటాలలో మందలుగా మూగజీవాలు హైదరాబాద్‌కు అక్రమదారులు

మూగజీవుల రవాణాలో అసలేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మహారాష్ట్ర నుంచి వస్తున్న పశువులు కౌటాల కేంద్రంగా పెద్ద దుమారాన్ని లేపుతున్నాయి. కొన్నేళ్లుగా పశువుల అంగడి నడుస్తున్న క్రమంలో ఈ మధ్యకాలంలో అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోయింది. 'నినాదం' వరుస కథనాలతో పోలీసు ఉన్నతాధికారులు లోకల్ ఆఫీసర్లకు వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో రెండు రోజులుగా సర్కిల్ పోలీస్ అధికారులు పశువుల అక్రమ రవాణాను ఆపడంతో మహారాష్ట్ర నుంచి వచ్చిన పశువులు కౌటాలలో జమయ్యాయి. మండుటెండలో ఎడ్లు మాడిపోతున్నాయి.

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (నినాదం)



జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో వందల మూగజీవాలు హైదరాబాద్ కు తరలించడానికి సిద్ధంగా ఉన్నాయి. మహారాష్ట్ర నుండి కౌటాలకు రాత్రి సమయాల్లో వందల మూగజీవాలు తెచ్చి రాత్రి పగలు తేడా లేకుండా కౌటాలలో నిర్వహిస్తున్న ఎడ్ల అంగడి లో వందల మూగజీవాలను కుప్పలుగా ఎండకు పెడుతున్నారు. ప్రభుత్వం నుంచి టెండర్ పాడే ఎడ్ల అంగడి సోమవారం ఉండగా..,సదరు టెండర్ నిబంధనను లెక్కచేయకుండా వారంలో అన్ని రోజులు ఎడ్ల అంగడి నడుపుతున్నారు. చిట్టి రసీదు ఇస్తూ మహారాష్ట్ర నుండి వస్తున్న మూగజీవాల స్మగ్లర్లకు సహకరిస్తున్న ఎడ్ల అంగడి కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా ఎడ్లను కట్టేసి ఉంచారు. ఈ విషయమై నినాదం ప్రతినిధి ప్రశ్నించగా.., పోలీసులు రోడ్లపై పట్టుకుంటున్నారని , అందుకే ఇక్కడ మూడు రోజుల నుండి మూగజీవాలు ఆగి ఉన్నాయని అక్కడ ఉన్న వారు తెలిపారు. అంతేకాకుండా రెండు రోజుల నుండి 'నినాదం' కథనంపై పోలీసులు స్పందించి రోడ్లపై తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందుకు రెండు రోజుల నుంచి మూగజీవాల అక్రమ రవాణా ఆగిపోయి ప్రస్తుతం కౌటాలలో కుప్పలుగా ఎండకు



రాజారాంపల్లికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న బొలేరోలు


3వ పేజీలో..




# సీజ్ ఫైర్

- భారత్ - పాక్‌ల మధ్య ముగిసిన వార్
- ట్రంప్ ఎంట్రీతో ఇరుదేశాల అంగీకారం

అను బాంబులు గల రెండు దేశాల మధ్య వార్ ఎలాంటి దుశ్పరిణామాలకు దారితీస్తుందోనని చెందిన అందరి ఆందోళనకు ఫుల్ స్టాప్ పడింది. భారత్ - పాక్ మధ్య కొద్దిరోజులుగా జరుగుతున్న దాడుల క్రమంలో అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ ట్రంప్ వార్ కు తెరదింపారు.యుద్ధం సరికాదని ఇరుదేశాల మధ్య శాంతియుత చర్చలకు తాను మధ్యవర్తిత్వం వహిస్తానని ప్రకటించారు.దీంతో శనివారం సాయంత్రం ఇరుదేశాలు కాల్పులు విరమిస్తున్నట్లు ప్రకటించాయి.

కాగా అంతకుముందు వార్ ఈ విధంగా సాగింది..

- న్యూఢిల్లీ, మే10(నినాదం)

**తాజాగా ఢిల్లీని టార్గెట్ చేసుకున్న పాక్..**

శనివారం ఫతా 2 క్షిపణి ప్రయోగించింది. అయితే.. ఫతా2 క్షిపణిని భారతదళాలు కూల్చేసాయి. హర్యానాలోని సిర్సా సమీపంలో భారత వైమానిక రక్షణ దళాలు ఆ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సమాచారం. ఫతా 2 క్షిపణి ఉపరితలం నుండి ఉపరితలానికి 400 కిలోమీటర్ల రేంజ్ తో ఉంటుందని తెలుస్తుంది. శనివారం తెల్లవారుజామున, రావల్పిండి లోని నూర్ ఖాన్, పంజాబ్‌లోని చక్వాల్‌లోని మురిద్, షోర్కోట్ లోని రఫీకితో సహా 4పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు సమాచారం. పాకిస్తాన్ వైమానిక స్థావరా లపై దాడి జరిగినట్లు ఆ దేశ డైరెక్టర్ జన రల్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి వెల్లడించారు. ఎల్‌ఓసీ వెంబడి 26 డ్రోన్లు కనిపించాయని.. వీటిలో అనుమానిత సాయుధ డ్రోన్లు ఉన్నాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ,

2

## దెబ్బకు దిమ్మతిరిగిన పాక్

**నడ్డివిరిగి నిలబడలేని దుస్థితి**

**ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక**

భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు

కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం

భారత్ దెబ్బకు పాక్ ఎయిర్ బేస్‌లన్నీ ధ్వంసం

యుద్ధం చేయడానికి సత్తా..సత్తువ లేకుండా చేసిన భారత్

చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్

ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం

2

భారత్ దాడితో

## పాక్‌లో వణుకు

సైనికదాడి ఆపితే మేమూ దిగివస్తాం:

పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్

హతమైన టాప్

## టెర్రరిస్టులు వీళ్లే..

**వివరాలు వెల్లడి..!**

'ఆపరేషన్ సిందూర్'లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ఇటీవల కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో ఐదుగురు కీలక ఉగ్ర నాయకు లను కూడా మట్టుబెట్టినట్లు తెలుస్తోంది. వారి వివరాలు తాజాగా వెల్లడయ్యాయి.

4



సరిహద్దు ఉద్రిక్తతలతో

## విద్యార్థుల ఆందోళన

కేంద్రమంత్రి బండి చొరవతో స్వస్థలాలకు పయనం



**శ్రీనగర్, (నినాదం):** భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందులో 300 మందికిపైగా విద్యార్థులు ఉండగా.. వీరిలో పలువురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల మోతతో ఆందోళన చెందుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఏపీ, తెలంగాణ విద్యార్థులు లేఖ రాశారు. దీంతో కేంద్ర మంత్రి తక్షణమే స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్శిటీ డీన్‌తో మాట్లాడారు. సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి ఢిల్లీకి పంపించారు. అక్కడి నుంచి స్వస్థలాలకు చేరుకోనున్నారు.

## భారత్ స్ట్రాంగ్ వార్నింగ్

ఇకపై ఏ ఉగ్రచర్య జరిగినా మాపై యుద్ధంగానే పరిగణిస్తాం..



పలు జిల్లాల్లో


## తేలికపాటి వర్షాలు

2

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌పరిధిలో

## డ్రోన్లపై నిషేధం

02




పాక్ అరాచకాలకు గట్టిగా

## మోడీ సమాధానం

రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు

బహీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు




**హైదరాబాద్,(నినాదం):**

పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవా దుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు.

02

ఓపికకు హద్దు ఉంటుంది..

## ఇక సహించం



**హైదరాబాద్,(నినాదం):**

భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సహనానికి, ఓపికకు హద్దు ఉంటుందని.. చాలా సంవత్సరాలు ఓపికగా చూశామని... ఇప్పుడు భరించేది లేదని దేశ ప్రజల భద్రతే ముఖ్యమని స్పష్టం చేశారు. మతం పేరు అడిగి టూరిస్టులను చంపడం దేశ ప్రజల మనసులను కలచి వేసిందన్నారు. ఇలాంటి సమయంలో దేశంలోని ప్రతీ యువతీ యువకుడు త్యాగానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

02

## పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు

అసదుద్దీన్ ఓవైసీసంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, (నినాదం):**

పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు మంజూరు చేయడంపై ఏఐఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు మంజూరు చేయడంపై ఏఐఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పాకిస్తాన్‌కు నిధులు ఇవ్వడం అంటే ఒక ఉగ్రవాద సంస్థకు రుణం ఇవ్వడమేనని హాట్ కామెంట్స్ చేశారు.

02

పేదలకు ఇస్తే అన్యాయం..

## మీరు దోచుకుంటే న్యాయమా..?

### ఆరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు శంకుస్థాపన

**బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను పీల్చి పిప్పి చేసింది..**

**కాళేశ్వరం పేరుతో రూ. లక్ష కోట్లు తెచ్చి గోదావరిలో ..**

**తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు: మంత్రి పొంగులేటి**



**అశ్వారావుపేట,(నినాదం) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో రూ. 37 కోట్ల 72 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరు విద్యుత్ సబ్ స్టేషన్‌ల శంకుస్థాపన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం బాలరాజులతో కలిసి స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణపనులకు భూమి పూజ చేశారు.అనంతరం ప్రజా సభలో పాల్గొన్నారు.

దొరల పాలన కోసం దోపిడీ దారులు ఏకమవుతున్నారని, తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్తని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నువ్వు..నీ కుటుంబం.. నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయమా ? రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా ? అని బీఆర్ఎస్ పార్టీని ప్రశ్నించారు. ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి దోపిడీ చేయడానికి మేము అధికారంలోకి రాలేదన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని తెలిపారు. ఏ ఒక్క రైతు సోదరుడు గాని, విద్యుత్ వినియోగదారుడు ఇబ్బంది పడకూడదని ఎమ్మెల్యే జారే విజ్ఞప్తితో అశ్వారావుపేటలో 6 సబ్ స్టేషన్ లు మంజూరు చేశాం అని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో

2

జాతీయరక్షణ నిధికి

## నెల జీతం విరాళం

స్పీకర్ అయ్యన్నపాత్రుడుప్రకటన



**అమరావతి, (నినాదం):**

దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు.

5

యుద్ధప్రాతిపదికన సీతారామ

## ఎత్తిపోతల పథకం పనులు

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

జలసౌధలో ఉత్తమ్ సమీక్ష

పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లకు ఆదేశం

**హైదరాబాద్, (నినాదం):**

సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ సాగర్ ఆనకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హైదరాబాద్ జలసౌధలో ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు.




ఇల్లందుకు సాగునీరు అందించే విషయమై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను కూడా సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనుమతులు, పనుల పురోగతి, భూసేకరణ, సంబంధిత అంశాలపై ఇంజినీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఉత్తమ్ మాట్లాడుతూ.. సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా

2

## గ్రానైట్ లారీబోల్తా..

ముగ్గురు కూలీల మృతి



**పర్చూరు, (నినాదం):**

బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో పలకల కిందపడి నలిగిపోయి ముగ్గురు మృతి చెందారు. మార్టూరు నుంచి చిలకలూరిపేట, పర్చూరు మీదుగా గుంటూరు వెళ్తుండగా తిమ్మరాజుపాలెం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు క్రేన్ సహాయంతో పలకలను తొలగించారు. మృతులను మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను (25), తాళ్లూరి ప్రభుదాస్ (37), నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేంద్ర (26)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కగార్‌కు సింధూర్ బ్రేక్



కర్రిగుట్టల నుంచి కేంద్ర బలగాలు రిటన్

సీజీ రాష్ట్ర బలగాలతోనే ఆపరేషన్

మావోయిస్టులకి కలిసివచ్చిన కాశ్మీర్ సమస్య

**" సింధూర్ ఆపరేషన్ దూసుకొచ్చి కగార్ ఆపరేషన్‌కి బ్రేక్ వేసింది. ఈ సమయంలో మావోయిస్టుల ఏరివేత కంటె శత్రుదేశం పాకిస్థాన్‌తో యుద్ధం ముఖ్యమని భావించిన కేంద్రం తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కొనసాగుతున్న కగార్ ఆపరేషన్‌లో పాల్గొంటున్న కేంద్ర బలగాలు రిటన్ వచ్చి హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించడంతో కర్రిగుట్టల అటవీప్రాంతం నుంచి సిఆర్‌పిఎఫ్ జవాన్లు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బలగాలతో కగార్ ఆపరేషన్ కొనసాగనుంది. పాకిస్థాన్‌తో యుద్ధం మావోయిస్టులకి కొంతమేర కలిసివచ్చినట్లైంది. "**

- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)

కగార్ ఆపరేషన్ నుంచి కేంద్ర బలగాలు వైదొలుగుతున్నాయి. భారత్ - పాకిస్థాన్‌ల నడుమ యుద్ధవాతావరణం నలకొనడంతో కేంద్ర సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాలను కేంద్రం పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రాలైన జమ్ము కాశ్మీర్, గుజరాత్, రాజస్థాన్ పరిసర ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేసింది. కగార్ ఆపరేషన్ నుంచి వెంటనే వెనుతిరిగి వచ్చి హెడ్‌క్వార్టర్‌ల్లో రిపోర్టు చేయాలని కేంద్రం అత్యవసర ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో కేంద్ర బలగాలు కర్రిగుట్టల అటవీప్రాంతం నుంచి వెనక్కి వచ్చేస్తున్నాయి. సుమారు 6 వేల సిఆర్‌పిఎఫ్, కోబ్రా బలగాలు కగార్ ఆపరేషన్ నుంచి వైదొలగినట్లుగా సమాచారం. వీరంతా పాకిస్థాన్


2లో..

# ఓపికకు హద్దు ఉంటుంది..

**హైదరాబాద్, (నినాదం):** సైనికుల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ఈ దేశ ప్రజలపై ఉందన్నారు. 'మీ ధైర్యమే మాకు శక్తి, మీ నిబద్ధత మాకు గర్వకారణం, మీ పోరాటం మాకు స్ఫూర్తి, భారత దేశ సైనికులను చూసి గర్వపడుతున్నాం' అని అన్నారు. సరిహద్దులు అంటే భౌగోళికంగానే కాదు ఈ దేశ ప్రజల భద్రత, దేశ భవిష్యత్తు కూడా అని... దానిని నిలబెట్టడానికి సైనికులు పోరాడుతున్నారని తెలిపారు. పాకిస్తాన్.. భారత దేశం నుంచి విడిపోయినప్పటికీ మన దేశాన్ని ఇబ్బంది పెట్టాలని ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని మండిపడ్డారు. ముంబైలో తాజ్ హోటల్‌పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేశారన్నారు. వారు పాకిస్తాన్ పంపిన ఉగ్రవాదులు అని ప్రపంచం ముందు ఆ దేశాన్ని దోషిగా నిలబెట్టిందని తెలిపారు. అమెరికా లాంటి దేశాలపై కూడా బిన్ లాడెన్ లాంటి ఉగ్రవాదులను పాకిస్తాన్ నుంచి దాడులకు తెగబడ్డారన్నారు. భారతదేశం మీద జరుగుతున్న దాడికి పరిష్కారం చూపిస్తూ ఉగ్రవాదులపై దాడి చేయడం సరైన చర్య అని వెల్లడించారు.యుద్ధానికి అవసరం పడితే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ కూడా ముందుకు రావాలన్నారు. సైనికుల కోసం రక్తదానానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బార్డర్‌లో మన పోరాటం చేయకపోవచ్చు కానీ సైనికులకు అవసరమైనటువంటి రక్తాన్ని, వైద్యాన్ని అందించే బాధ్యత దేశ ప్రజలపై ఉందని తెలిపారు. సైనికుల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ఈ దేశ ప్రజలపై ఉందన్నారు. 'భారత సైనికుల్లారా మీరు బార్డర్లో మా కోసం పోరాటం చేస్తున్నారు. మీ వెనుక 140 కోట్ల మంది భారతీయులు ఉన్నారు. జై భారత్... జైహింద్' అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# కగార్‌కు సింధూర్ బ్రేక్

సరిహద్దుల్లోకి పయనమౌతున్నారు.

**సీజీ బలగాలతో కర్రిగుట్టల్లో గాలింపు**

కేంద్ర బలగాలు కగార్ ఆపరేషన్ నుంచి వెనక్కి వెళ్లిపోయినా కర్రిగుట్టల్లో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం ఆగదని తెలుస్తోంది. కర్రిగుట్టల్లో గాలింపు చర్యల కోసం ప్రత్యేకంగా వచ్చిన అదనపు బలగాలు మాత్రమే ప్రస్తుతం వెనక్కి వెళ్లిపోతుండగా స్పెషల్ క్యాంపుల్లోని ఫోర్స్‌తో సమన్వయం చేసుకుంటూ ఛత్తీస్‌గఢ్‌కి చెందిన డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, దంతేశ్వరి మహిళా కమాండోస్ కూంబింగ్ నిర్వహించనున్నట్లుగా సమాచారం.

**మావోయిస్టులకు కలిసి వచ్చిన కాశ్మీర్ సమస్య**

వేలాది బలగాలు మోహరించిన కర్రిగుట్టల అటవీప్రాంతం నుంచి కేంద్ర సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు వెనక్కి వెళుతుండటంతో ఇంతకాలం ఉక్కిరిబిక్కిరి అయిన మావోయిస్టులకు కొంత ఊపిరి పీల్చుకున్నట్లైంది. కేంద్ర బలగాలకుతోడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, మహిళా కమాండోస్ కర్రిగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు తీవ్రతరం చేయడంతో మావోయిస్టులు ఎటూ తప్పించుకునే దారి లేకుండా పోయింది. ఇప్పుడు కూంబింగ్ ఆపరేషన్‌లో సుశిక్షితులైన కేంద్ర బలగాలు కర్రిగుట్టల నుంచి వెనక్కి వెళుతుండటంతో ఇది మావోయిస్టులకు కొంతమేరకు కలిసి వచ్చిందని చెప్పవచ్చు. అయితే కేంద్ర బలగాల స్థానంలో తెలంగాణ బలగాలు కర్రిగుట్టల ఆపరేషన్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా రాష్ట్ర బలగాలు దూసుకపోనున్నాయి

# భారత సైన్యం పోరాటం అద్భుతం : హరీశ్‌రావు



**హైదరాబాద్, (నినాదం):** పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ హోమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొనాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతుందని. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT MALKAJGIRI

O.S. No. 334 OF 2025

Between:
T. Harikha ... Plaintiff
AND
The Tahsildar, Alwal Mandal, And another. ... Defendants

To
All concerned --- Defendant No.2

Please take notice that the Plaintiff has filed the above suit to declare her as legal heirs of **Late. C Abhishek** and the same is posted on **30-06-2025**, if any person/s having any objection/ claims kindly appear either in person or through an Advocate in the above said court at **10-30 a.m.** on the above said date, as otherwise the matter will be decided accordingly.

**// By Order of Court//**

Sd/-
**P.PRANAY REDDY**
ADVOCATE
FLAT NO.405, MANJEERA'S
SANJANA APARTMENTS
MOULA ALI, HYDERABAD
500040

# సీజ్ ఫైర్

ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా, జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్ లఖీ నాలా ఉన్నాయి. విచారకరంగా, ఫిరోజ్‌పూర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ దాడికి పాల్పడ్డట్టు ప్రభుత్వం తెలిపింది.భారత్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న పాకిస్థాన్ తాజాగా శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుళ్లు సంభవించినట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయని తెలిపారు. ఈ పేలుళ్ల కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారని.. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు. పేలుళ్ల శబ్దం వినిపించిన వెంటనే పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి.. ప్రజలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. అవంతిపురం సమీపంలో ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని దాల్ సరస్సులో క్షిపణి లాంటి వస్తువు పడినట్లు-గుర్తించామన్నారు. శనివారం తెల్లవారు జామున శ్రీనగర్ విమానాశ్రయంపై.. ఎయిర్ బేస్‌పై డ్రోన్లతో దాడి చేయగా.. సైన్యం వాటిని తిప్పికొట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో పాక్ వరుస దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో, బాల్కనీల్లో ఉండకుండా ఇళ్లల్లోనే ఉండాలని హెచ్చరించారు. పంజాబ్‌లోని బఠిండాలో అధికారులు రెడ్ అలర్ట్ విధించారు. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో పేలుళ్లు సంభవిస్తుండడంతో దానితో సహా ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 32 విమానాశ్రయాలను ఈనెల 15 వరకు మూసివేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. భారత్ సరిహద్దుల్లో పాక్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయని భారత సైన్యం వెల్లడించింది. అమృత్ సర్ ఖాసా కంటోన్మెంట్‌పైకి పాక్ డ్రోన్‌లు ప్రయోగించిందని, పాక్ డ్రోన్లను వచ్చినవి వచ్చినట్లు సమర్థంగా కూల్చివేశామని స్పష్టం చేసింది. సాధారణ పౌరులపై దాడులు ఆమోదనీయం కాదని పేర్కొంది. ఎలాంటి దాడులనైనా భారత సైన్యం దీటుగా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉందని బదులిచ్చింది.

# మేమెవరి జోలికి వెళ్లం

**మా జోలికి వస్తే మాత్రం వదిలి పెట్టం**

**బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పోస్ట్**



**ముంబై, (నినాదం):** పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేప ట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుం టోంది. సైనికు లకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. ఎవరి పనులు వాళ్లు చేసు కునే వారిని మేం ఇబ్బంది పెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్ అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పైటాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితీశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. మీ వెంటే మేమున్నామని సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేశారు. ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# దెబ్బకు దిమ్మతిరిగిన పాక్

**న్యూఢిల్లీ, (నినాదం):** దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాన్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్ధంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్తాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్దానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్ధానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్ధం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్–పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లపై మంత్రి సీతక్క గుడ్ న్యూస్



**హైదరాబాద్, (నినాదం):** గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి సీతక్క అన్నారు. ఆర్థిక పరమైన డిమాండ్లను కొంత సమయం తీసుకున్నా మిగతా వాటిని వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శనివారం హైదరాబాద్ అంబర్ పేటలో నిర్వహించిన పంచా యతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయతీ కార్యద ర్శుల చేతుల్లో ఉందనేది వాస్తవం అన్నారు. సమస్యల పరిష్కారానికి త్వర లోనే అధికారులతో సమీక్ష నిర్వహి స్తామని ఈ సమీక్షకు కార్యదర్శుల సం ఘం నేతలను ఆహ్వానిస్తామని చెప్పారు.

కార్యదర్శులపై పని భారం నిజమే:
గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో గ్రామాల్లో వీఆర్‌ఏ, వీఆర్వోల వ్యవస్థ రద్దయిందని దాంతో వారి పని భారం కూడా కార్యదర్శులపైనే పడుతోందని అలాగే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో ఆ పని ఒత్తిడి కూడా కార్యదర్శులపైనే ఉందని సీతక్క అన్నారు. బీసీలుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే స్థానిక సంస్థలకు ఎన్నికలు ఆలస్యం జరిగిందని త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులకు సర్వీస్ యాడింగ్, అక్రిమెంట్ లు, రెగ్యుల రైజేషన్ లతో వారి సమస్యల పరిష్కారం చూపుతామన్నారు. చెక్ పవర్ విషయంలో సమీక్ష చేసి కార్యదర్శుల ఉద్యోగ భద్రతను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్యలు వస్తే పై అధికారులు లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 93 వేల మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది అందరికీ గ్రీన్ చానల్ ద్వారా జీతాలు ఇవ్వబోతున్నామని చెప్పారు. పెండింగ్ బిల్లలను క్లియర్ చేస్తామని భరోసా ఇచ్చారు.

# యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు

మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుందని గుమ్మడి నర్సయ్య మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డిజైన్ ప్రకారం ముందుకెళ్తూ.. అవసరమైన చోట లింక్ కెనాల్ ద్వారా పనులు చేపట్టవచ్చని ఇంజినీర్లకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదన్న మంత్రి ఉత్తమ్ కుమార్.. కాంగ్రెస్ ప్రభుత్వ కృషితో నీటి కేటాయింపులు జరిగాయని మరోసారి తెలిపారు. సీతమ్మ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించామని.. పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామన్నారు.

## మిస్‌వరల్డ్ పోటీలు

# వాయిదా వేయలేం!

## ప్రతిష్టను దెబ్బ తీయాలని కవిత చూస్తోంది: ఎంపీ చామల

**హైదరాబాద్, (నినాదం):** మిస్ వరల్డ్కాం పిటీషన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన కామెంట్స్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ఎమ్మెల్సీ కవిత దెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయంలో ఉన్నాం కదా అని ఏదో ఒకటి మాట్లాడాలి అన్నా ఆలోచన ఆమెదన్నారు. మిస్‌వరల్డ్ కాంపిటీషన్‌లను పోస్ట్ ఫోన్ చేయడం లేదా రద్దు చేయడం లాంటి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వానికి చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం ఒక ఫెలిసేటేటర్ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు చాలా సేఫెస్ట్ ప్లేస్ అని.. తెలం గాణలో పెట్టుబడులు పెట్టొచ్చని.. తెలంగాణలో ఇంత పెద్ద ఈవెంట్లు ప్రపంచవ్యాప్తంగా చూసే ఈవెంట్లను చేయవచ్చని.. ఒక 4, 5 నెలల క్రితం ఈ ప్లేస్ తెలంగాణను సెలక్ట్ చేశారని తెలిపారు. తెలంగాణ మీద నమ్మకంతో ఇక్కడ ఈవెంట్ పెట్టుకున్నారని అన్నారు. ఈ రోజు మిస్ వరల్డ్ లిమిటెడ్ అనే కంపెనీ ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఆ కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొని పోస్ట్ ఫోన్ చేయాలనుకుంటే డెఫినెట్‌గా తెలంగాణ ప్రభుత్వం వారికి సహకరిస్తదని, వాళ్లు పోటీలు నిర్వహించాలి అని అనుకున్నప్పుడు మనం వాటిని పోస్ట్ పోన్ చేయలేమని స్పష్టం చేశారు. 105 దేశాల నుంచి మిస్ వరల్డ్, మిస్ కంట్రీస్ వచ్చి ఇక్కడ మిస్ వరల్డ్ కాంపిటీషన్‌లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. అలాగే వాళ్లతో పాటు వాళ్ళ కుటుంబ సభ్యులు మొత్తం కలిపి ఒక మూడు నుంచి నాలుగు వందల మంది డెలిగేట్స్ తెలంగాణలో ఉన్నారని చెప్పారు. వీళ్లతో పాటు ఈ ఇవెంట్ నడిపించే స్పాన్సర్షిప్ చాలామంది ఇక్కడే ఉన్నారని, వాళ్ళు తీసుకో వాల్సిన నిర్ణయం అది అని చెప్పుకొచ్చారు. కవిత ఒక తెలంగాణ నాయకురాలుగా ఉండి ఆమె ఒక రాజకీయ నాయకురాలిగానే కాకుండా ఇంతో అంతో ఇంకిత జ్ఞానం ఉండి అమెరికాలో కూడా చదువుకొని వచ్చింది.. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పరిధి ఏంటి అనేది ఆమెకి అర్థం అయి ఉండాలన్నా రు. కానీ రాజకీయం చేయాలనే దురుద్దేశం నుంచి దూరంగా ఉండి వాస్తవాలు మాట్లాడాలని ఎంపీ చామల కోరారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌పరిధిలో డ్రోన్లపై నిషేధం

**హైదరాబాద్, (నినాదం):** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు. డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్టు హైదరాబాద్ సీపీ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, భారీ ధ్వనులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు. ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# పాక్‌కు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ



**హైదరాబాద్, (నినాదం):** పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థైర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారత్ స్ట్రాంగ్ వార్నింగ్

## ఇకపై ఏ ఉగ్రచర్య జరిగినా మాపై యుద్ధంగానే పరిగణిస్తాం..

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో భారత్ ఉగ్రవాదులకు, ఉగ్రవాదులకు మద్దతు పలుకుతున్న వారికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిందని కేంద్ర ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇక నుంచి దేశంలో ఎలాంటి ఉగ్రవాద దాడి జరిగినా దానిని భారత్‌పై యుద్ధంగానే పరిగణిస్తామని, అందుకు ధీటుగా బదులిస్తామని స్పష్టం చేసిందని వెల్లడించాయి.గత నెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి యావత్ భారతదేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆ దాడిలో ఉగ్రవాదులు ఏకంగా 26 మంది పర్యాటకులను కాల్చిచంపడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ దాడికి పాల్పడింది పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులేనని తేలడంతో భారత్ రగిలిపోయింది. పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై సర్జికల్స్ స్ట్రైక్స్ చేస్తోంది. అందుకు ప్రతిగా పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పులు జరుపుతూ కవ్వింపులకు పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజా హెచ్చరికలు చేసింది.

## సరిహద్దు ఉద్రిక్తతలతో

# రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

**హైదరాబాద్, (నినాదం):** భారత్ – పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ వెల్లడించారు. ప్రయాణికుల భద్రతతో పాటు ఆస్తులపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లైన సికింద్రాబాద్, కాచిగూడలో భారీగా భద్రతను పెంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల సంఖ్యను సైతం పెంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలను మూసి వేయడంతో రైల్వేస్టేషన్లకు ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. దీంతో భద్రత కోసం ప్రత్యేక బలగాలను మోహరించినట్లు- చెప్పారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నామని సీపీఆర్‌వో శ్రీధర్ వెల్లడించారు.

# పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు

పాకిస్థాన్ లో పేదరిక నిర్మూలనకు అంతర్జాతీయ ద్రవ్య నిధి 1 బిలియన్ డాలర్ల రుణం ఇచ్చింది. దీనిపై ఎంపీ అసద్ మాట్లాడుతూ.. ఐఎంఎఫ్ ఇచ్చిన నిధులు పాకిస్థాన్ ప్రజలకు ఉపయోగపడవని, భారతదేశానికి వ్యతిరేకంగా సరిహద్దు ఉగ్రవాదాన్ని పెంచుతాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక ఇది ఒక ఉగ్రవాద సంస్థకు ఇచ్చిన రుణం అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ కు రుణం ఇవ్వడంపై పశ్చిమ దేశాలు మౌనంగా ఎందుకు ఉన్నాయో అర్థం కావడం లేదని, ఉగ్రవాదానికి సమకూరుస్తున్న నిధులు అని తెలిసే అమెరికా, జర్మనీ, కెనడా దేశాలు మౌనంగా ఉన్నాయని అన్నారు.పాక్ ఈ నిధులను పేదరిక నిర్మూలనకు, పోలియోపై పోరాటానికి, మహిళల సాధికారతకు ఉపయోగించదని, కేవలం భారతదేశాన్ని అస్థిరపరిచేం దుకే ఉపయోగిస్తుందని ఫైర్ అయ్యారు. పాకిస్థాన్ ఒక ఫెయిల్డ్ కంట్రీ అని, దాని వల్ల కలిగే ప్రమాదాన్ని ప్రపంచం గుర్తిం చాలని సూచించారు. అంతేగాక పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలను నిరాయుదీ కరించాలని, ఈ ఆయుధాలు మానవాళికి ముప్పు అని ఓవైసీ హెచ్చరించారు.

# పేదలకు ఇస్తే అన్యాయం..మీరు దోచుకుంటే న్యాయమా..?

ఒకేసారి రూ. 40 కోట్లతో 6 సబ్ స్టేషన్‌లు మంజూరు చేయడం స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పట్టుదల వల్లే జరిగిందన్నారు.

పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసింది. అడ్డగోలుగా సంపాదించిన డబ్బు ఫామ్ హౌస్ నుంచి ఖర్చు పెడుతూ సభలు పెట్టి నోటికొచ్చినట్టు మాట్లాడతారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. కాళేశ్వరం పేరుతో రూ. లక్ష కోట్లు తెచ్చి గోదావరిలో పోశారని ఎద్దేవా చేశారు. రూ.7 లక్షల కోట్లు అప్పు మా మీద పడేశారు. అలాంటి పరిస్థితుల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఒకేసారి మంజూరు చేసుకున్నామన్నారు. పదేళ్లలో ఒక్క సారైనా గ్రూప్ వన్ పరీక్ష పెట్టారా..? ఏడాదిలో 57 వేల ఉద్యోగాలు ఇచ్చాం, మరో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చే పనిలో ఉన్నాం. రూ. 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగులకు ఆసరా కల్పిస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం ఆపలేదు. ఇంకా పెంచి పథకాలు అమలు చేశామన్నారు. ధనిక రాష్ట్రాన్ని దివాళా తీసిన నీకు పదేళ్లలో సన్న బియ్యం ఇచ్చే సోయి లేనోళ్లు ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పథకం ప్రవేశ పెట్టామన్నారు.

మీ పదేళ్ల పాలనలో గిరిజన నియోజక వర్గాల్లో అటవీ పట్టా భూముల సాగు విషయంలో మహిళలను చెట్టుకు కట్టేసి కొట్టారు. రూ. 12,500 కోట్ల నిధులతో గిరిజనులు వ్యవసాయం కోసం ఇందిర గిరి జల వికాస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి ఎన్నికల హామీ నిలబెట్టుకుని పేదల కళ్ళలో ఆనందం చూస్తున్నాం.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పేదలకు మంచి చేయడానికి కేబినెట్ మొత్తం సంక్షేమ పథకాలు రూపకల్పన చేస్తున్నామన్నారు. పేదలకు సాయం చేయడానికి కేసీఆర్, కేటీఆర్, అల్లుడికి మనసు రాలేదు. వైయస్సార్ ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ నీ మీరు మూలకు పడేశారు. మేము విద్య పరిమితిని రూ.10 లక్షలకు పెంచి రూ. 90 లక్షల కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. పదేళ్లు రాష్ట్ర సంపద మొత్తం దోచుకుని వరంగల్ సభలో కేసీఆర్ కాంగ్రెస్ మీద బురద చల్లుతున్నారు. ఇందిరా క్రాంతి ద్వారా రూ. 21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ప్రతి మహిళ తలెత్తుకుని బతికేల చేస్తాం. రాష్ట్ర సంపద నాలుగు కోట్ల ప్రజలకి పంచుతాం తప్ప కేసీఆర్ మాదిరి దోచుకోము, మన ప్రజా ప్రభుత్వం లో మెరుగైన పాలన చేసుకుందామన్నారు.

తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టారు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంది. అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం అన్నారు. వైఎస్సార్ హయాంలో ప్రతీ తండాకు, ప్రతి గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. అలాంటి వాటన్నిటిని తట్టుకుని వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఎవరికీ ఉపయోగపడని ధరణిని పక్కన పెట్టి ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడేలా భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చాం.. విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నాం. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే రూ.50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చామన్నారు. రాజీవ్ యువ వికాస్ పేరుతో త్వరలోనే ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పించేందుకు లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం రైతుని రాజును చేశాం. రుణమాఫీని సక్రమంగా అమలు చేశాం, రైతు బంధు ఇచ్చాం. వర్షాకాలంలో సన్నాలకి బోనస్ ఇచ్చాం. యాసంగిలో కూడా ఇస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 8 లక్షల 19 వేల కోట్ల రూపాయలకు మన ప్రభుత్వం ప్రతీ నెల రూ.6500 కోట్లు అస్సలు, మిత్తి కడుతూ వస్తున్నాం. పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం. మొదటి విడతలో ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 4.50లక్షల ఇళ్లు ఇస్తామన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. గత ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకున్నది కొండంత మనం కొండంత చేసి గోరంత చెప్పుకుంటున్నాం. ఐ అండ్ పీఆర్ ద్వారా రూ.1052 కోట్ల రూపాయలను అసత్యపు ప్రచారానికి గత బీఆర్ఎస్ పాలకులు అక్రమంగా వినియోగించుకున్నారు. పదిహేను, పదహారు నెలల నుంచి ఏ విధమైన పాలనను మన ప్రభుత్వం అందిస్తుందో రాబోయే మూడున్నర సంవత్సరాల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అదే విధమైన మంచి సుపరిపాలన అందిస్తారని గర్వంగా చెబుతున్నానన్నారు.

**HINDUJA HOUSING FINANCE LIMITED**
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015. HINDUJA HOUSING FINANCE
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఖాతా నెం. / రుణగ్రహీతల పేరు / చిరునామా

1 AP/HDB/HYDB/A000000481. 1. శ్రీ సందీప్ కుమార్ పగదాల 2. మిస్. శోభా రాణి పగదాల. ఇ.నెం. 19-5-9/5, ఫ్లాట్ నెం. సి2 దేవి బాగ్, బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఎదురుగా, హౌసింగ్ బోర్డ్ కాలనీ, బహదూర్‌పుర, తెలంగాణ-500064 | స్వాధీనతా తేది: 07.05.2025 | డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 16.11.2024 & రూ. 22,24,005/-

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: తెలంగాణ, హైదరాబాద్, బహదూర్‌పుర వద్ద ఎంసిహెచ్ నెం. 19-599/5లో గల 24.0 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో ప్లింత్ ఏరియా 1085 చ.అ.లు మరియు కార్ పార్కింగ్ 8*12=92 చ.అ.ల విస్తీర్ణము (కామన్ ఏరియాలతో సహా) అనితా టవర్స్‌గా పిలువబడే 2వ అంతస్తు (డీలక్స్ ఫ్లాట్) పై ఫ్లాట్/ యూనిట్ నెం. సి-2 యావత్తు. ...

2 AP/HDB/HYDB/A000000402 & AP/HDB/MYPR/A000000027 ... స్వాధీనతా తేది: 07.05.2025 | డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 04.11.2024 & రూ. 10,48,308/-

3 AP/WGL/NZBD/A000000154 ... స్వాధీనతా తేది: 07.05.2025 | డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 16.11.2024 & రూ. 7,46,552/-

4 AP/HDB-MBNR-A000000911 ... స్వాధీనతా తేది: 07.05.2025 | డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 34,74,704/-

5 AP/HDB/HYDB/SCDB/A000000069 ... స్వాధీనతా తేది: 06.05.2025 | డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 04.11.2024 & రూ. 14,64,445/-

తేది: 11.05.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పల్లె పాలనకు కాసులు కరువు...




- గ్రామ పంచాయతీలకు నిలిచిన నిధులు
- విడుదలకాని కేంద్రం కోటా.. జమకాని రాష్ట్ర నిధులు
- పల్లెల్లో కుంటుపడుతున్న అభివృద్ధి

**కోదాడ(నినాదం):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు నిలిచాయి. ఖజానా ఖాళీగా ఉండటంతో గ్రామాల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. పాలకవర్గాల పదవీ కాలం ముగియగా.. 14 నెలలుగా ప్రత్యేక పాలన నామమాత్రంగానే కొనసాగుతోంది....నిధులు విడుదల కాకపోవడంతో రూ. లక్షల్లో అప్పులు చేసి కార్యదర్శులు నెట్టుకురావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిర్వహణ భారం కావడంతో.. ఇటీవల ఎంపీడీవోలు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందించి గోడును వెళ్లబోసుకున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన కార్యదర్శిని గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదు కొంచెం చూడండి అని ఒక రిపోర్టర్ అడిగిన సందర్భంలో.... ఎక్కడ రిపోర్టర్ గారు నిధులు లేవు అడిగినా పట్టించుకోవడం లేదు చెప్పుకోలేని పరిస్థితి, గ్రామాలలో ఏ ఒక్క పని కూడా చేయలేకపోతున్నాం. చేతుల నుండి డబ్బులు పెట్టాల్సి వస్తుంది. తిరిగి అవి ఎప్పుడు వస్తాయో కూడా తెలియదు. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో భారం మొత్తం కార్యదర్శుల పైన పడుతుంది.అంటూ ఆయన సమాధానం ఇచ్చారు. కార్యదర్శి చెప్పిన సమాధానం చూస్తేనే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. చిన్న పంచాయతీల్లో నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు, పెద్ద పంచాయతీలకు రూ. లక్ష వరకు వెచ్చించాల్సిన పరిస్థితి ఉంది. పన్నుల రూపంలో వచ్చే సాధారణ నిధులు 20 శాతం పనులకు సరిపోవడం లేదు. ఇప్పటికే రూ. లక్షల్లో అప్పులు చేసిన కార్యదర్శులకు అప్పు పుట్టడం లేదు. ఉన్నతాధికారులు సైతం ఈ వ్యయభారాలను గోప్యంగానే ఉంచుతుండటం గమనార్హం.

**నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న గ్రామపంచాయతీలు...**

ఏడాది కాలంగా నిధుల లేమీతో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరి 02 నుంచి సర్పంచ్ల పదవి కాలం ముగియడంతో పరిపాలన వ్యవస్థ ప్రత్యేక అధికారుల చేతిల్లోకి వెళ్ళింది. నాటి నుంచి నేటి వరకు ఖజానాలో కాసులు జమకు నోచుకోకుండా పోతుండడంతో వచ్చే అరకొర నిధులు సిబ్బంది వేతనాల చెల్లింపులకే సరిపోతున్నాయి. గ్రామాల్లో ఎటువంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నా ... పంచాయతీ కార్యదర్శులు అప్పులుచేయాల్సిన దుస్థితి దాపురించడంతో పంచాయతీల వైపు అధికారులు దృష్టి సారించకలేకపోతున్నారు. నిధుల లేమితో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాల్లో అడుగు పెట్టకుండా కేవలం సొంత కార్యాలయాల నుంచి మానిటరింగ్ చేయాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొంది.

**మొక్కుబడిగా గ్రామపంచాయతీకి వస్తున్న అధికారులు...**

ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా ... అందులో యాదాద్రి జిల్లాలో 421, నల్గొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీల చొప్పున ఉన్నాయి. గతంలో సర్పంచ్లుగా కొనసాగిన మాజీ సర్పంచ్లు ముందస్తుగా గ్రామప్రజల మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టి ఏడాది గడిచిపోతున్నా ఖజానాలో కాసులు లేకపోవడంతో నిత్యం బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 170 కోట్ల నిధులు గ్రామపంచాయతీల ఖజానాల్లో జమ కావాల్సి ఉంది. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 25కోట్ల పైచిలుకు నిధులు జమ కావాల్సి ఉంది. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులకు పంచాయతీల ఖాతాల్లో నిదులు లేకపోవడంతో వాటిని మరమ్మత్తులు చేయడానికి గ్రామపంచాయతీ కార్యదర్శులు మొగ్గు చూపకపోతుండడంతో పల్లెల్లోని ప్రజానీకం అందకారంలోనే కాలం వెళ్ళదీస్తున్నారు. ఇటీవల కొన్ని మండలాల్లో దొంగలు అంధకారంలో ఉన్న గ్రామాలను ఎంచుకుని దొంగ తనాలకు పాల్పడుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీయాల్సిన దుస్థితి నెలకొన్నా వీధి దీపాలకు మరమ్మత్తులు చేయకపోతుండడంతో అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేసిన పనులకు బిల్లులు రాక ఒకవైపు మౌళిక సదుపాయాల కల్పనకు ఖజానాల్లో కాసులు లేక గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు, ఇటు పంచాయతీ కార్య దర్శులు మొక్కుబడిగా గ్రామాలను సందర్శి స్తున్నారు. దీంతో గ్రామపంచా యతీల్లోని పరిపాలన హస్తవ్యస్తంగా మారింది. కనీసం మండే ఎండల్లో బుక్కెడు నీళ్ళు అందించాల్సిన పీడబ్ల్యూ ఎస్ స్కీం. మోటర్లు కాలిపోతే మరమ్మ త్తులు చేయడానికి కాసులు లేకపోవడంతో సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేపట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీలకు పేరుకుపోతున్న బకాయి నిధులను విడుదల చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

- అక్రమ నిర్మాణాలపై స్పందించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి




**హైదరాబాద్, మే 10 (నినాదం న్యూస్):** తార్నాక ఎర్రకుంట చెరువు ప్రభుత్వ స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి గుడిసెలు నిర్మిం చారని స్థానికులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డికి సమాచారం అందించారు. స్పందించిన డిప్యూటీ మేయర్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు రంగంలోకి దిగి, అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని, గుర్తుతెలియని వ్యక్తులు కడుతున్న గుడిసె లను వెంటనే తొలగించారు. ప్రభుత్వ స్థలంపై అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఆదేశించారు. ఈ విషయం గురించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు, సికింద్రాబాద్ ఆర్డీఓ శ్రీ సాయిరాంకు సమాచారం అందజేసి కబ్జాకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డిప్యూటీ మేయర్, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి తార్నాక ఎర్రకుంట ప్రభుత్వ స్థలాన్ని పరిశీలింఎతీ ఎవఓవష్టుఎవనఴ. "చెరువులు, నాళాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలను అరికట్టడంలో ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో ఎంతో తీవ్రంగా ఉన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వ స్థలాలను కాపాడటమే మా కర్తవ్యమని" పేర్కొన్నారు.

# ప్రెస్‌క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యవర్గం



**కీసర (ప్రతినిధి, మే 10, (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర మండలంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యవర్గం గురువారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఏర్పడింది. క్లబ్ ఆవరణలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో సీనియర్ పాత్రికేయుడు శివకుమార్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బొడిగె రజినీకాంత్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికవ్వగా, , నరేష్ కుమార్, సంతోష్ కుమార్ లు వైస్ ప్రెసిడెంట్ పదవులు చేపట్టనున్నారు. జాయింట్ సెక్రెటరీలుగా బసవరెడ్డి, దినేష్ కుమార్ ఎన్నిక కాగా, గురుమూర్తి, బాలకిషన్ లు కోశాధికారులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. నూతన కమిటీకి కరుణాకర్ గౌడ్, సాయికరణ్, నరసింహ, నరేష్ రెడ్డి, సతీష్ కుమార్, చిత్తారి రాజు సలహాదారులుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు పాత్రికేయులు, శ్రేయోభిలాషులు అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ మరింత క్రియాశీలకంగా పని చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మండుటెండలో ఎడ్లు... 'చేతి'నిండా దుడ్లు...




ఎండుతూ వానకు తడుస్తున్నప్పటికీ పట్టించుకునే వారేలేరు. పైగా ఈ ప్రాంతంలో అత్యంత పెద్దపట్టున్న ఓ నాయకుడు ఈ వ్యవహారంలో తలదూర్చినట్లు తెలిసింది. 'చేతి'నిండా దుడ్లు సంపాదించుకోవడం కోసమే ఎడ్లను నిల్వ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్కడ ఉన్న అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కౌటాల మండలం నడిబొడ్డున ఇంత పెద్ద ఎత్తున ఈ అక్రమ రవాణా వ్యవహారం నడుస్తున్నా, గ్రామస్తులు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఈ తంతు మాత్రం ఆగడం లేదు. ప్రస్తుతం వచ్చే నెలలో ఓ వర్గానికి చెందిన పండుగ ఉండడంతో పెద్ద ఎత్తున మహారాష్ట్ర నుండి కౌటాలకు మూగజీవాల అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు సమాచారం.

**డబుల్ రేట్..**

మామూలుగా సంవత్సరానికి రూ 15 లక్షలు మాత్రమే పలికే ఈ టెండర్ ను మార్చి నెలలో సుమారు 30 లక్షలకు పాడిన కొందరు కేటుగాళ్లు వారానికి ఒక్కరోజు (సోమవారం) మాత్రమే రసీదు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి పర్మిషన్ ఉన్నప్పటికీ , దాన్ని పట్టించుకోకుండా వారంలో ప్రతి రోజు రసీదు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా దాని గురించి తనకు తెలియదని, తాము మాత్రం ఎడ్ల అంగడి పాడిన టెండర్ కు సోమవారం మాత్రమే రసీదు ఇవ్వవలసిందిగా మా రికార్డుల్లో ఉందని చెప్పారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు స్మగ్లర్లకు సహకరిస్తూ మహారాష్ట్ర నుండి వస్తున్న మూగజీవాలకు రోడ్డు రసీదు ఇస్తున్నారు. లక్షలు రూపాయలు దండుకుంటున్న సదరు కాంట్రాక్టర్లు, మూగ జీవాల బలికి కారణమవుతున్న ఈ కాంట్రాక్టర్ల పైకూడా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**Omkara Assets Reconstruction Pvt. Ltd.** OMKARA
[అనుబంధం- IV-A] (రూల్ 8(6) నిబంధన చూడుము)
స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము బహిరంగ ప్రకటన

... సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని 8(6) రుణఖాతాకు సంబంధించి రుణగ్రహీత(లు)/ హామీదారుల(లు)లకు (ముప్పై) 30 రోజులు తప్పనిసరి నోటీసుగా పర్తించును, పైన తెలిపిన బకాయిలు, వడ్డీ, వ్యయములతో చెల్లించనిచో పైన తెలిపిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలము ద్వారా అమ్మకము నిర్వహించుట గురించి తెలియజేస్తూ, మీరు కోరుకున్నచో ఆస్తులను విడిపించుకోవలసిందిగా కోరడమైనది. ఒక వేళ విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(5) క్రింద సూచించిన ఏదైన విధానములో అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ఆస్తిని అమ్మబడును.

తేది : 11.05.2025 — సం/- అధీకృత అధికారి, ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రదేశం : హైదరాబాద్ — (Omkara PS 09/2023-24 ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సూర్యాపేట ప్రతినిధి మే 10(నినాదం న్యూస్):** మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడమే గాక ఎల్ఓసి లను పెద్ద సంఖ్యలో మంజూరు చేసి పేదలకు ఉపయోగపడే విధంగా చొరవ చూపించామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 70 లక్షలకు పైగా చెక్కులను పంపిణీ చేశామని పేర్కొన్నారు.

**Omkara Assets Reconstruction Pvt. Ltd.** OMKARA
(అనుబంధం - IV-A) (రూల్ 8(6) & 9(1) కు) ఇ-వేలం తేది : 30.05.2025
నిబంధనల చూడుము) స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

...

ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) రుణఖాతాకు సంబంధించి రుణగ్రహీత(లు)/ హామీదారుల(లు) లకు పదిహేను (15) రోజుల తప్పనిసరి నోటీసుగా వర్తించును, పైన తెలిపిన బకాయిలు, వడ్డీ, వ్యయములతో చెల్లించనిచో పైన తెలిపిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలము ద్వారా అమ్మకము నిర్వహించుట గురించి తెలియజేస్తూ, మీరు కోరుకున్నచో ఆస్తులను విడిపించుకోవలసిందిగా కోరడమైనది. ఒక వేళ విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) క్రింద సూచించిన ఏదైన విధానములో అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ఆస్తిని అమ్మబడును.

తేది : 11.05.2025 — సం/- అధీకృత అధికారి, ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రదేశం : ముంబయి — (Omkara PS 07/2023-24 ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)

SMFG Grihashakti Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్ జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600116, TN

**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) లోని నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తు (సెక్యూర్డ్ ఆస్తులు)లను SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి SMHFC/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనెందుకు దిగువ తెలిపిన తేది మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర : / ధరావత్తు సొమ్ము : | ఇ-వేలము తేది & సమయం | బయానా దాఖలు తేది |
|---|---|---|---|---|---|
| 1. | Lan No. 607407510492834 1. సుధాకర్ జి. 2. రాణి ప్రియాంక సల్గొండ | మెదక్ జిల్లా, సిద్ధిపేట మండలం, మిట్టపల్లి గ్రామపంచాయతీ, మిట్టపల్లి గ్రామం వద్ద సర్వే నెం.1089/ఎ, 1089/ఇ, 1089, 1088/ఎ, 1088/ఇ, 1088 ప్లాట్ నెం.68లో మొత్తం భూమి విస్తీర్ణం 125.00 చ.గ.లలో మరియు భూమిలో 1/3వ అవిభాజ్య వాటా భాగముతో కలిపి అనగా 41.66 చ.అ., 34.83 చ.మీ.లు మరియు ప్లింత్ ఏరియా 866.00 చ.అ. 96.22 చ.గ.లు 85.45 చ.మీ.లతో (అనుపాత కామన్ ఏరియా బాల్కనీలు, కారిడార్, గోడల మందం) "హర్ష రెసిడెన్సీ" పడమటి వైపు భాగంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో పూర్తి అయిన ఫ్లాట్ యావత్తు. సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెం.30, దక్షిణం : ప్లాట్ నెం.69, పడమర : 25' వెడల్పు రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.67. | రూ. 21,10,000/- / రూ. 2,11,000/- | 10.06.2025 న ఉ.11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు | 09.06.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/ వెబ్‌సైట్ చిరునామా: (https://BidDeal.in and https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ గిరీష్ కుమార్, మొబైల్ నెం.9176914699, ఇ-మెయిల్ girish.kumar2@grihashakti.com మరియు శ్రీ నిలోయ్ దేయ్, మొబైల్ నెం.9920697801, ఇ-మెయిల్: niloy.Dey@grihashakti.com కు సంప్రదించవచ్చును.
సం/-
ప్రదేశం: మెదక్, తెలంగాణ — అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది: 07.05.2025 — (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

# అమర జవాన్లకు.. ప్రతిఒక్కరూ రుణపడి ఉంటారు




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్లకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని, జవాన్ మురళి నాయక్ చేసిన పోరాటం, చూపిన సాహసం అజరామరం అని రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ జమ్మూ కాశ్మీర్లో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన యువతేజం మురళి నాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, ఆపరేషన్ సింధూర్ ర్యాలీకి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని రవి కుమార్ యాదవ్ ప్రశంసించారు. పాకిస్తాన్ మనదేశంలోని ఎయిర్ పోర్టులను టార్గెట్ చేసుకొని చేసిన దాడులను భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టిందని తెలిపారు. ఆపరేషన్ సింధుకు సంఘీభావంగా మియాపూర్ బొల్లారం చౌరస్తా నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా భారత ఆర్మీకి బలం చేకూర్చే విధంగా కులాలకు, మతాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకమై తమ మద్దతు తెలపాలని కోరారు. అంతేకాకుండా పోరాటంలో భారత ఆర్మీ గెలవాలని అన్ని డివిజన్లో పూజలు, అర్చనలు, ప్రార్థనలు చేసి భారత ఆర్మీకి ఆ భగవంతుని అండదండలు పుష్కలంగా ఉండే విధంగా మనమంతా మద్దతు ప్రకటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అభిరామ్, ప్రభాకర్, లక్ష్మణ్, గణేష్ సురేష్, శ్రీనివాస్, రాము, విజయేందర్, భాష, నాగులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

## గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్ !

భారత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్తాన్ అబద్ధాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసే మార్గాలు కొట్టేయాలన్న తపనలో అబద్ధాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది.జర్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్ధానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నా యి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందు నుదీ. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇస్తున్నది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అ+-దుకే భారత్ బలగాలను దెబ్బ తీశామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్ధాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్తవాలను ప్రపంచానికి తెలియచేస్తోంది.

భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్తాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శు క్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలను నివేదించింది. పాకిస్తాన్‌తో పాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడు తోంది. ఇందుకోసం అబద్ధాలను, అర్ధసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందో ళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావు లేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం ఇలాంటి వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్తాన్ వైమానిక దళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమా నాలను కూల్చడంతోపాటు, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్తాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్తాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్తాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయిం ది. ఆ పాత చిత్రాన్ని వక్రీకరించి పాకిస్తాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్లు కూలిపోయా యని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలోని నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించినదని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్తాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, భారతీయ మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంట్ లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముఖ్యపోలో సుఖోయ్ 30ఎంకెఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్తాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తవమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉండేవాడి పొలంలో కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించినదంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రచారం చేసుకుంది. ఆ పోస్ట్‌ను షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచా రానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబం ధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెం ట్‌ను షేర్ చేసే ముందు వాస్త వాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాం దోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్ర మాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పు దారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీ కారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడు తున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధిం చినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్ధమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయి ర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్ర చారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమం టూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణి కులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖం డించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతు న్న చిత్రాలు, వీడియోలకు సంబం ధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.

# అసమాన నృత్య కళాకారిణి మృణాళిని

### మృణాళిని సారాభాయ్ జయంతి



ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అనుకున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్రవేత్త హెూమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు.

మృణాళిని సారాభాయ్ (1918 మే 11 – 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నృత్య కళాకారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబొమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు.

మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్‌క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్‌లో రవీంద్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ప్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరతనాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని "తకఘి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు.



మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్సరం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు.

మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాటకాలు, కథలు పిల్లల కోసం రచించారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్ కు
ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు.

మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డును అందుకున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ప్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో "మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్సలెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత.

మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం.
ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పి. మృణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు.

మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# అబద్ధాల ప్రచారంలో ఆరితేరిన పాక్

### జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు

**రెండురోజులుగా రెచ్చొగొట్టేలా పాక్ చర్యలు**

**భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది**

**నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ**



**న్యూఢిల్లీ,మే10(నినాదం):** పాకిస్తాన్ అబద్ధాలు ప్రచారం చేస్తూనే.. జనావా సాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పికొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫి యా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరి గిన ఈ మీడియా సమావేశంలో మిస్త్రీ మాట్లాడుతూ..' గత 2రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోం ది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పంది స్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడు తోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడు తోంది. భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఏయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్‌పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- మరికొన్ని చోట్ల కాల్పులకు తెగబడింది. పలువురు సైనికులు గాయపడ్డారని అన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ఊ-400 సిస్టమ్‌ను.. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఏయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారా లు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాటి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపూర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరా ల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహీమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహిం చాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం.పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మొద్దని చెప్పారు.

## భారత్-పాక్‌ల మధ్య సయోధ్య కుదురుస్తాం.. పెద్దన్న పాత్ర కోసం చైనా తహతహ

**న్యూఢిల్లీ,మే10(నినాదం):** భారత్- పాకిస్థాన్ ల మధ్య సమస్యకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈమేరకు పేర్కొనడం గమనార్హం. ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అనీ బీజింగ్ పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో భారత్- పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

## భారత్ దాడితో పాక్‌లో వణుకు

**సైనికదాడి ఆపితే మేమూ దిగివస్తాం**

**పాక్ విదేవాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడి**

ఇస్లామాబాద్,మే10 (నినాదం): భారత్ తమపై దాడి చేస్తే ఎదురుదాడికి దిగుతామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాక్ ఇప్పుడు మాట మార్చేసింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఇషాక్ దర్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడులు ఆపితే తాము ఆపుతామని ఇషాక్ దర్ స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రక్తతల నేపథ్యంలో తాము తగ్గింపునకు సిద్ధంగా ఉన్నామని, అయిత భారత్ దాడులు ఆపితే తాము తగ్గుతామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికాకు స్పష్టం చేశామని వివరించారు.
ఇరుదేశాల మధ్య దాడుల వల్ల పాక్ ఆర్థిక పరిస్థితి కుదేలవ్వడం, ప్రజల పరిస్థితులు అధ్వానంగా మారే ప్రమాదం ఉండడంతో.. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని పాక్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయి దాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు. ఈ నేపథ్యంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గురువారం రాత్రి నుంచి పాక్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల పైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. శనివారం మరోసారి జమ్మూ, ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, బాడ్‌మేడ్, భుజ్ తదితర ప్రాంతాలపై వీటిని మళ్లీ పంపేందుకు ప్రయత్నించగా భారత సైనికులు వాటిని కూల్చివేశారు.

## హతమైన టాప్ టెర్రరిస్ట్‌లు వీళ్లే..

## వివరాలు వెల్లడి..!

పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా బదులు తీర్చుకుంది. లష్కరే తయ్యిబా, జైషే ఉగ్రముఠాలే లక్ష్యంగా వాటి స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. మే 7వ తేదీన అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్, పీఓకేలో జరిపిన మెరుపు దాడుల్లో తొమ్మిది కీలక ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసింది. ఈ 'ఆపరేషన్ సిందూర్ 'లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ఇటీవల కేంద్రం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో ఐదుగురు కీలక ఉగ్ర నాయకులను కూడా మట్టుబెట్టినట్లు తెలుస్తోంది. వారి వివరాలు తాజాగా వెల్లడయ్యాయి.

జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజార్ ఇద్దరు బావమరుదులతో పాటు లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది, మరో ఇద్దరు ముష్కరులు హతమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్లుగా పేర్కొంటూ ఆంగ్ల మీడియాలో ఓ జాబితా బయటికొచ్చింది.

1. ముదస్సర్ ఖదాయిన్ ఖాస్ అలియాస్ అబు జుందాల్
ఇతడు లష్కరే తయ్యిబా ముఠాకు చెందిన కీలక ఉగ్రవాది. ఇతడి అంత్యక్రియలను పాక్ ఆర్మీ లాంఛనాలతో నిర్వహించినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రౌఫ్ నేతృత్వంలోనీ జరిగిన ఈ కార్యక్రమానికి పాక్ ఆర్మీ చీఫ్, పంజాబ్ (పాక్‌లోని) సీఎం, ఐజీ పాల్గొన్నట్లు సమాచారం.
పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది: భారత్
2. హాఫీజ్ మహమ్మద్ జమీల్‌జైషే మహమ్మద్ ఉగ్ర ముఠాలోని కీలక సభ్యుడు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు మసూద్ అజార్‌కు పెద్ద బావమరిది.
3. మహమ్మద్ యూసఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ జీ అలియాస్ సలీమ్ అలియాస్ సాహబ్
జైషే ముఠాకు చెందిన మరో కీలక ఉగ్రవాది ఇతడు. మసూద్ అజార్ మరో బావమరిది అయిన అజార్.. ఐసీ-814 విమాన హైజాక్ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.
4. ఖలీద్ అలియాస్ అబు అకాస
లష్కరే తయ్యిబాకు చెందిన టాప్ ఉగ్రవాది. జమ్మూకశ్మీర్‌లో పలు ఉగ్రదాడులకు నేతృత్వం వహించాడు. అఫ్గానిస్థాన్ నుంచి ఆయుధాల స్మగ్లింగ్ చేసేవాడు. ఫైసలాబాద్‌లో జరిగిన ఇతడి అంత్యక్రియలకు పాక్‌లోని సీనియర్ ఆర్మీ అధికారులు, స్థానిక డిప్యూటీ కమిషనర్ హాజరైనట్లు సమాచారం.
5. మహమ్మద్ హసన్ ఖాన్
జైషే మహమ్మద్ ముఠాలో కీలక సభ్యుడు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని జైషే ఆపరేషనల్ కమాండర్ ముఫ్తి అస్గర్ ఖాన్ కశ్మీరీ కుమారుడు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను పంపించడంలో కీలక పాత్ర పోషించాడు. జైషే, లష్కరే ముఠాల కీలక స్థావరాలే లక్ష్యంగా భారత్ ఈ మెరుపుదాడులు చేపట్టిన సంగతి తెలిసిందే. భారత్ టార్గెట్ చేసిన వాటిల్లో.. లాహోర్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలో గల లష్కరే తోయిబా ఉగ్ర శిబిరం కూడా ఉంది. ఇక్కడ 26/11 ముంబయి దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ తీసుకున్నారు. ఇక, జైషేకు చెందిన ప్రధాన కేంద్రం బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్‌పైనా దాడి జరిగింది. ఈ దాడిలో మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది మృతిచెందినట్లు వార్తలు వచ్చాయి.

# అమ్మ - ఆకాశమంత ప్రేమ

(11 మే "జాతీయ మాతృ దినోత్సవం" సందర్భంగా)

అమ్మ లేని జన్మ లేదు. అమ్మే కదా ఆది గురువు. అమ్మ పదానికి వైరి లేరు. అమ్మ అంటే దైవ సమానం. అమ్మను తలవని రోజు లేదు. అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. అమ్మ పాల కన్న పోషకాహారం లేదు. అమ్మ లేని బతుకు లేదు. అమ్మ దీవెన కన్న అమూల్యమైంది లేదు. నా జన్మకు తను పునర్జన్మను పొంది, నా నవ్వులకు తానే ఇంధనం వలె కరిగి, నా తొలి పలుకులకు ఆది గురువై, నా ఆకలి తెలిసిన ఏకైక అమృత హస్తమై, నా చిరునవ్వు లతోనే తాను కడుపు నింపుకుంటూ నా నీడలా నిలిచింది అమ్మ. కుటుంబాన్ని ఏకం చేసే మహాశక్తి అమ్మ. ఇంటి గడపకు పూసిన పసుపు పారాణి అమ్మ. అన్నామృత వర్షిణి అమ్మ. బొడ్డు పేగు బంధం రుచి చూపినా, మమతానురాగాలు పంచినా, ఇసుమంతైనా కృతజ్ఞతను ఆశించని అపురూప దేవత అమ్మ. ఆమె చల్లని ఒడి, ప్రశాంతతను పంచే గుడి. పిల్లల గుండెల్లో కొలువైన దేవత అమ్మ. పిల్లల ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయించగ నేర్పరి అమ్మ. 'అమ్మ' అనే మాట అనిర్వచనీయమైన ఓ అద్భుత భావన. అమ్మ హృదయం హిమా యమంత చల్లదనం. ఆవేశమెరుగక బేషర తుగా ప్రేమలు పంచే అమాయక త్యాగశీలి అమ్మ.అపురూప ప్రేమకు ప్రతిరూపమే అమ్మ. అమ్మ ప్రేమ, అమ్మ రొమ్ము పాలు అత్యంత స్వచ్ఛమైనవి. పిల్లల ఉనికి, పిల్లల ఊపిరి అమ్మే. అమ్మకు అభయహస్తం నాన్న. అమ్మ ప్రేమను తత్సమానం లేదు.

జాతీయ మాతృ దినోత్సవం:
ఆకాశమంత అనురాగం, అంతరిక్షమంత సహనం, ఎవరెస్టుతో వ్యక్తిత్వం, మహోన్నత ప్రేమ శిఖరం అమ్మ. మాతృమూర్తి త్యాగానికి ప్రత్యామ్నాయం లేదు. అమ్మను నిత్యం మనసులో కొలుచుకున్నప్పటికీ ప్రతి ఏట మే మాసం 2వ ఆదివారం, అనగా 11 మే 2025 రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ మాతృదినోత్సవం" లేదా "నేషనల్ మదర్స్ డే" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 1914లో అమెరికన్ అన్నా జార్విస్ ప్రారంభించిన మాతృ దినోత్సవం రోజుల ప్రతి ఒక్కరు తమ అమ్మ పాదాల చెంతకు చేరి, పాదాలకు నమస్కరించి, ఆమె అమూల్య దీవెనలు పొంది అమ్మ ముఖంలో స్వచ్ఛమైన నవ్వులను చూద్దాం. మాతృదినోత్సవ శుభవేళ అమ్మతో విహారయాత్ర, కలిసి వంట చేయడం, చిన్నపాటి ఫోటో ఆల్బంను అమ్మ ఒడిలో పడుకొని చూడడం, లాంగ్ డ్రైవ్ వెళ్లడం, రోజంతా కలిసి గడపడం, అమ్మకు నచ్చిన బహుమతులు లేదా గ్రీటింగ్ కార్డులు ఇవ్వడం లాంటివి చేయవచ్చు. అమ్మతో గడపడం అసాధ్యం అయిన సందర్భాల్లో వీడియో మెసేజ్ పంపడం, ఈ-గ్రీటింగ్ కార్డులు పంపడం, అమ్మకు ఇష్టమైన పూలతో బొకే పంపడం, డిజిటల్ ఫోటో ఫ్రేమ్‌లు పంపడం చేయవచ్చు.

తల్లి రుణం తీర్చుకోలేనిది:
అమ్మ ప్రేమను వ్యక్తం చేయడానికి అక్షరాలు చాలవు. నవమాసాలు మోసి, ప్రసవ వేదన భరించి, ఆలనాపాలనా చూసి, అన్నీ తానై సేవలు చేసిన తల్లికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. మన ముందు నిలిచిన ఆది దేవుళ్లు అమ్మనాన్నలు మాత్రమే. నిస్వార్థతకు, నిజాయితీ కలిగిన ప్రేమకు, కొండంత త్యాగశీలతకు, అనిర్వచనీయ సురక్ష కవచాన్ని నిర్మించడానికి నిలువెత్తు నిదర్శనం అమ్మ. అమ్మకు పదవి విరమణ లేదు. పిల్లల కోసం తపించని రోజు ఉండదు. పిల్లల సేవలో అలసట ఎరుగదు. అమ్మ చనుబాల కన్న అమృతం లేదు. అమ్మ చేతి ముద్ద కన్న రుచి మరొకటి లేదు. బిడ్డ జీవితంలో ఉపాధ్యాయురాలు పాఠ్యాంశాలను నేర్పితే, అనంతజ్ఞాని వలె అమ్మ జీవిత పాఠాలను నేర్పుతుంది. బిడ్డకు తడబడే



బుడిబుడి తొలి అడుగులు వేయడం నేర్పుతుంది. నిరక్షరాస్యులు తానైన అనంత లోకజ్ఞానాన్ని అమ్మ నూరి పోస్తుంది, తొలి పలుకులు నేర్పుతుంది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు.

కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు తిరుగుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరాటంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. అమ్మనాన్నలు విడాకులు తీసుకున్నా అమ్మ ప్రేమ మాత్రం చెక్కు చెదరని విలక్షణ అమూల్య నిధి. అమ్మను మది మందిరంలో ప్రతిష్ఠించుకొని, ఆమె దీవెనల మాటల మూటలను నెత్తిన పెట్టుకొని, అమ్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం. అమ్మ ముఖంలో ఆనందాల సింగిడి వెలవడానికి మనం నేడే కారణం అవుదాం. అమ్మకు మనసారా కృతజ్ఞతల ప్రేమ పూల మాలలు వేద్దాం. అమ్మ నీ పాదాలకు వందనం, నీవు లేని మా బతుకు నిస్సారం.

# ఆపరేషన్ సింధూర్ వేళ..
# సీఎం చంద్రబాబు అనూహ్య నిర్ణయం

**అమరావతి, (నినాదం న్యూస్):** ఆపరేషన్ సింధూరతో దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఒక్క సారిగా మారిపోయాయి. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అయింది. భారత్ నిర్ణయానికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతుగా నిలిచారు. ఆ తరువాత సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతు న్నాయి. డ్రోన్లతో, మిసైల్లతో భారత్ లోని పలు నగరాల పైన దాడికి పాక్ చేస్తున్న ప్రయత్నాలను భారత్ సమర్ధవంతంగా తిప్పి కొడుతోంది. ఇదే సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా మంత్రాంగం చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తో సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇండియన్ ఆర్మీకి ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ తొలి మహానాడుకు సిద్దమైంది. వ్యూహాత్మకంగా కడపలో ఈ సారి మహా నాడు నిర్వహణకు ఎంపిక చేసారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 27,28,29 తేదీల్లో నిర్వహణకు



నిర్ణయించారు. కాగా, ఇప్పుడు దేశం మొత్తం యుద్ధ వాతావరణంలో ఉన్న ఈ సమయంలో పార్టీ మహానాడు ఘనంగా నిర్వహించటం సరి కాదనే అభిప్రాయం టీడీపీ సీనియర్ల నుంచి వినిపిస్తోంది. దీంతో, మమానాడు పై పార్టీ పునరాలోచనలో పడింది. మహానాడుతో పాటుగా పార్టీలో పదవులు.. ప్రక్షాళన దిశగా తీసుకునే నిర్ణయాల పై చర్చించేందుకు పార్టీ పాలిట్ బ్యూరో సమావేశానికి చంద్రబాబు నిర్ణయించారు. ఈ నెల 14న టీడీపీ పాలిట్ బ్యూరో సమావేశం జరగనుంది. ఈ భేటీలో మహానాడు నిర్వహణ పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. మహానాడుకు ఇంకా సమయం ఉండటంతో ఈ లోగా పరిస్థితుల్లో మార్పు వస్తే యథాతధంగానే నిర్వహించాలనే ఆలోచన చేస్తున్నారు. పరిస్థితుల్లో మార్పు లేకుంటే వాయిదా వేయటం లేదా ఒక రోజుకే పరిమితం చేయాలనే ప్రతిపాదన పైన పాలిట్ బ్యూరోలో చర్చించి తుది నిర్ణయం తీసు కునే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా పార్టీ పదవుల విషయంలోనూ చంద్రబాబు అనూహ్య నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. యువత - సీనియర్ల కాంబినేషన్ తో పార్టీ నాయకత్వం నిర్వహించేలా టీంకు తుది రూపు ఇవ్వనున్నారు.

## రోడ్డుపై అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి..

• అప్రమత్తమై పీఎస్‌కు తరలించిన పోలీసులు



**అమరావతి, (నినాదం న్యూస్):** రోడ్లపై అనుమానాస్పందంగా తిరుగుతూ స్థానికులను భయాందోళను గురిచేస్తున్న ఓ వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం. గత కొన్ని రోజులుగా విశాఖ జిల్లాలోని సిరిపురం ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే అతను స్థానికంగా ఉన్న ప్రాంతాల్లో అనుమానితంగా తిరుగుతూ ఉన్న దృశ్యాలు, ఫొటోలను కొందరు తీసి సోషల్ మీడియలో పోస్ట్ చేశారు. దీంతో ఫొటోలు కాస్తా వైరల్ అయి పోలీసుల దృష్టికి చేరాయి. దీంతో స్థానిక పీఎం పాలెం పోలీసులు అప్రమత్తమయ్యారు. అనుమానితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేటకు పార్వతీపురం వెళ్లే ఆర్టీసీ బస్సులో ఆ వ్యక్తిని పోలీసులు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు. అయితే అతను బొబ్బిలి ప్రాంతానికి చెందిన ప్రవీణ్ కుమార్‌గా పీఎం పాలెం పోలీసులు గుర్తించారు. అనుమానాస్పదంగా తిరుగుతూ స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్న ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని ప్రశ్నిస్తున్నారు. అసలు ఎందుకు అతని అలా తిరుగుతున్నారు. అతని ఏదైనా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా అనే కోణంలో పోలసులు దర్యాప్తు చేస్తున్నారు. గుర్తుతెలియని వాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తమ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగూ కనిపిస్తూ తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

## పహల్గాం హంతకులను అప్పగించాలి..

• పాక్‌పై ఒత్తిడి తేవాలి..
• సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి డిమాండ్



**అమరావతి, (నినాదం న్యూస్):** ఉగ్రవాదం అంతానికి సీపీఎం సహకరిస్తుందన్నారు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ. ఉద్రిక్తతల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పహల్గాం హంతకులను అప్పజెప్పడానికి పాకిస్తాన్ పై వివిధ వేదికల ద్వారా ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. దేశ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గించి సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు, శాంతి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తిరుపతిలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీలో పాల్గొన్న బేబీ మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో తీవ్రవాదుల అణచివేతకు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయ్యిందని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రకటించారన్నారు. దేశ సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తగ్గించే దిశగా కేంద్రం చర్యలు చేపట్టాలని కోరారు ఎంఎ బేబీ. దేశ సరిహద్దుల్లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే అందుకు దీటుగా బదులిచ్చేలా సరైన కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వం సమయాను కూలంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. అమాయకుల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**కులగణన బీహార్ ఎన్నికల కోసమే..**

కులగణనపై కేంద్రం నిర్ణయం కేవలం బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే చేసిందన్నారు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి బేబి. కేంద్రం ప్రకటనపై ప్రజల్లో అదే భావన ఉందన్నారు. కేంద్రం కులగణన చేపట్టేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం దీన్నే బలపరుస్తోందన్నారు. కేవలం కులగణన తో సమస్య పరిష్కారం కాదని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర స్థితిగతుల అధ్యయనంతో సమగ్ర సర్వే అవసరమన్నారు. అప్పుడే ప్రజల వాస్తవ పరిస్థితి క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. కులగణన సమగ్ర సామాజిక సర్వే గా చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సిపిఎం దీనిపై చర్చ లేవనెత్తనుందన్నారు బేబీ. రానున్న అక్టోబర్ లో నిర్వహించనున్న బీహార్ ఎన్నికల పోరులో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ మతతత్వ రాజకీయ పార్టీలను ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ఒక విశాల ప్రాతిపదికన ప్రజాస్వామ్య అభ్యుదయ రాజకీయ శక్తులతో కలసి వామపక్ష పార్టీలు మహాకూటమిగా పని చేయనున్నాయని బేబీ చెప్పారు. ఇప్పటికే బీహార్ ఆర్ జె డి నేత తేజస్వీ యాదవ్ తో సమావేశమై చర్చించినట్లు చెప్పారు. బిహార్ లోని సిపిఐ ఇతర వామపక్ష నాయకులతో కూడా చర్చినట్లు బేబీ పేర్కొన్నారు. మతతత్వ శక్తుల ఆకర్షణీయ విధానాలకు మోసపోకుండా ఐక్యత, అభివృద్ధి, మత సామరస్యం కోసం కృషి చేసే పార్టీలకు మద్దతివ్వాలిని పిలుపునిచ్చారు. కేరళ తమిళనాడు పాండిచ్చేరి పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర కమిటీ సమావేశంలో చర్చించి ఎన్నికల ఎత్తుగడలను రూపొందిస్తామని బేబీ వివరించారు.

## కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం..

• నెల్లూరులో పారిశ్రామిక వాడకు "భారత్ సిందూర్"గా నామకరణం




**నెల్లూరు, (నినాదం న్యూస్):** భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్క్‌కు భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్క్‌గా నామకరణం చేసింది. సీఎం చంద్రబాబు సూచన మేరకు భారత్ సిందూర్‌గా నామకరణం చేసినట్టు ఈ పార్క్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అమంచర్లలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాప చేశారు. ఈ పార్కుకు భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్క్‌గా నామకరణం చేశారు. సీఎం చంద్రబాబు సూచన మేరకే ఈ పేరు పెట్టినట్టు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడులకు భారత్‌లో బయపడేవాళ్లు ఎవరూ లేరని.. పాక్ దాడులను భారత్ సమర్ధవంతంగా ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. భారత మహిళల సిందూరాన్ని చేరిపేయడానికి ప్రయత్నించిన పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బుద్ధి చెప్పిందన్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను యావత్ ప్రపంచం నిశితంగా పరిశీలిస్తోందని. ధర్మ పోరాటం చేస్తున్న భారత సైన్యానికి మోరల్ సపోర్ట్ కోసం ఇలాంటి నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో 60 ఎకరాల్లో ఈ పార్కు పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. భవిష్యత్‌లో దీన్ని మరింత విస్తరిస్తామని ఆయన తెలిపారు. ఈ పార్కు ఏర్పాటుతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పదివేల మందికిపైగా ఉపాధి అవకాశం లభిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పార్కు భవిష్యత్ తరాలకు గుర్తుండేలా భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్క్‌గా నామకరణం చేసినట్టు ఆయన తెలిపారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకున్న వారికి 48 గంటల్లోనే అన్ని అనుమతులు వస్తాయని ఆయన అన్నారు.

## కోర్టు ధిక్కారం కేసులో.. భారీ మూల్యం చెల్లించుకున్న డిప్యూటీ కలెక్టర్

• సుప్రీం సంచలన తీర్పు



**గుంటూరు, (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న తాతా మోహన్‌రావును తహసీల్దార్ స్థాయికి డిమోట్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2013లో తహసీల్దార్‌గా పనిచేస్తున్నప్పుడు ఆయన హైకోర్టు హెచ్చరికలను బేఖాతరు చేస్తూ గుంటూరు జిల్లా అడవితక్కెళ్లపాడులో గుడిసెలను తొలగించడాన్ని కోర్టు ధిక్కరణ కింద పరిగణనలోకి తీసుకొని ఈ వేటు వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన బెంచ్ శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు హైకోర్టు మోహన్‌రావుకు 2 నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ 2015 మార్చి 27న తీర్పిచ్చింది. దీంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. ప్రభుత్వ భూమిని రక్షించడానికే తాను చట్టబద్ధంగా చర్యలు తీసుకున్నట్లు మోహన్ రావు కోర్టుకు వెల్లడించారు. ఏపీ విభజన ఉద్యమం జరుగుతున్న ఆ రోజుల్లో సరిహద్దు ప్రాంతాల్లో ఆందోళనకర పరిస్థితులు ఉండేవని, అందువల్ల కొందరు రాత్రికి రాత్రి వేసుకున్న గుడిసెలను మాత్రమే తొలగించామని చెప్పారు. అయితే హైకోర్టు తీర్పు ప్రకారం తాను 48 గంటలకు మించి జైల్లో ఉంటే ఉద్యోగం పోతుందని, దానివల్ల తన కుటుంబం రోడ్డున పడుతుందని, పిల్లల చదువులు దెబ్బతింటాయని మోహన్‌రావు కోర్టులో వాపోయారు. దీంతో సుప్రీం కోర్టు, హైకోర్టు మోహన్‌రావుకు విధించిన శిక్షను సవరించి.. డిప్యూటీ కలెక్టర్ పదవి నుంచి తహసీల్దార్ పోస్టుకు డిమోట్ చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఆయన పేదల ఇళ్ల నిర్మాణం కోసం నాలుగు వారాల్లోపు రూ.లక్ష జరిమానా చెల్లించి, రసీదు కూడా కోర్టుకు సమర్పించాలి. తదుపరి పదోన్నతుల కోసం ఆయన సీనియారిటీని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి' అని జస్టిస్ బీఆర్ గవాయ్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డిప్యూటీ కలెక్టర్ నుంచి తహసీల్దార్‌గా పనిచేసేందుకు అంగీకరిస్తూ అండర్‌టేకింగ్ లెటర్ ఇవ్వాలని గత వాయిదాల్లోనే సూచించినా మోహన్‌రావు అంగీకరించకపోవడంతో జస్టిస్ గవాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పిటిషనర్ తొలిరోజే ఇందుకు అంగీకరిస్తే మేం 2, 3 ఇంక్రిమెంట్ల కోతతో ఆపేసేవాళ్లం. కానీ నాలుగు వాయిదాల వరకు తీసుకొచ్చారు. ఈ రోజు కూడా అంగీకరించకపోతే ఏ ప్రభుత్వం సాహసించలేని ఉత్తర్వులిచ్చేవాళ్లం." న్యాయమూర్తి అన్నారు.

## తెలుగురాష్ట్రాల్లో భిన్న వాతావరణం..

• గరిష్ట ఉష్ణోగ్రతలతో పాటు.. వర్షాలు కురిసే ఛాన్స్



**అమరావతి, (నినాదం న్యూస్):** తెలుగురాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. ఓవైపు ఎండవేడి, ఉక్కబోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే.. మరోవైపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. శుక్రవారం ఆదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్ నగర్, ఖమ్మం, నల్లగొండ లలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. అత్యల్పంగా హైదరాబాద్ 36.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక శనివారం కూడా తెలంగాణలోని పలు జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్టు వాతావరణ శాఖ వెలువరించింది. ఈ రోజు గరిష్టంగా ఆదిలాబాద్ జిల్లాలో 40.3 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత.. కనిష్టంగా భద్రాచలం లో 36.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మరోవైపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ. తెలంగాణతో పాటు అటు ఏపీలోనూ ఇదే వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో క్రమంగా ఎండ తీవ్రత పెరుగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 42 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా.. శనివారం 42- 43.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వెలువరించింది. ఇకపోతే రాష్ట్రంలోని పలు జిల్లాలో వడగాలులు వీచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మన్యం జిల్లా పాలకొండ, తూర్పుగోదావరి జిల్లా గోకవరం, కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలాల్లో తీవ్రవడగాలుల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వెలువరించది. ఇక ఆదివారం 7 మండలాల్లో తీవ్ర వడగాలులతో పాటు, 46 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. ఇక ఓవైపు రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు, వడగాలులతో ప్రజలు సతమతమవుతుంటే మరోవైపు వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక శనివారం అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.

## నిఘా నీడలో శ్రీశైలం ఆలయం

• దేవస్థాన టోల్గేటు వద్ద ముమ్మర తనిఖీలు



**శ్రీశైలం, (నినాదం న్యూస్):** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ అయ్యన్న నేతృత్వంలో భద్రతా సిబ్బంది శ్రీశైలం టోల్గేట్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. దేశంలో ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీశైలం ఆలయానికి భద్రత కట్టుదిట్టం చేశారు .ఇదే క్రమంలో శ్రీశైలం ఆలయానికి వస్తున్న వాహనాలను అణువణువు క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రం లోపలికి అనుమతిస్తున్నారు. అలాగే శ్రీశైలం దేవస్థానం సీసీటీవీ కంట్రోల్ రూమ్ నందు నిరంతరం నిఘా కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టిన ఆలయ అధికారులు శ్రీశైల క్షేత్ర పరిధిలో పెట్రోలింగ్ సిబ్బందితో ఆయా పరిసరాలను పర్యవేక్షిస్తున్నారు.

## జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

• స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటన

**అమరావతి, (నినాదం న్యూస్):** దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.


## మురళీనాయక్ కుటుంబానికి ఆర్థికసాయం ప్రకటించిన బాలకృష్ణ



**అమరావతి, (నినాదం న్యూస్):** భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ తీవ్ర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. భారత నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వద్ద పాక్ సైన్యం భారత పోస్టులపై కాల్పులతో విరుచుకుపడింది. ఈ ఎదురుకాల్పుల్లో ఏపీలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన కల్లితండా జవాన్ మురళీ నాయక్ తీవ్ర బుల్లెట్ గాయాలతో యుద్ధ రంగంలోనే వీరమరణం పొందారు. జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన జవాన్ మురళినాయక్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జవాన్ కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మురళి నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా.. నందమూరి బాలకృష్ణ ఈనెల(మే) 12న(సోమవారం) మురళీ నాయక్ స్వగ్రామానికి వెళ్లనున్నారు. ఈ తరుణంలో జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రకటించిన నగదును వారికి అందజేయనున్నారు. అయితే.. తెలుగు జవాన్ మురళి నాయక్ మరణించడంతో కల్లితండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## చాకచక్యంగా యుద్ధం ఆపేశాను

• కేఏ పాల్ ప్రకటన



**అమరావతి, (నినాదం న్యూస్):** గత రెండు, మూడు రోజులుగా భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. శనివారం సాయంత్రం 5 గంటల నుంచే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. ఈనెల 12వ తేదీన భారత్ - పాక్ మధ్య ప్రత్యక్ష చర్యలు ఉంటాయని.. ప్రత్యక్ష చర్చల తర్వాతే కాల్పుల విరమణపై ఇరు దేశాలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. అయితే ఈ కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు. "గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. రాత్రి పగలు కృషి చేసి భారత్- పాక్ యుద్ధాన్ని ఆపాను. అమెరికాలో రిపబ్లికన్స్, డెమోక్రాట్స్, ఇరు దేశాల నేతలను కలిశాను. యుద్ధం ఆపేలా ప్రయత్నం చేశాను" అని చెబుతూ వీడియో విడుదల చేశారు. అంతకుముందు భారత్- పాకిస్తాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా ఇరు దేశాలకు ట్రంప్ ధన్యవాదాలు చెప్పారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



**తిరుమల, (నినాదం న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు దొడ్లపల్లి రామచంద్ర, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, గాలి భానుప్రకాష్, ఆదిరెడ్డి శ్రీనివాస్, ప్రముఖ ఎంటర్టైన్మెంట్ యాంకర్ శ్రీముఖి వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## అగ్నివీర్ సైనిక నియామకాల్లో నిబంధనలు సడలించాలి



**కడప, (నినాదం న్యూస్):** అగ్ని నియామకంలో నిబంధన సవరించి గతంలో మాదిరిగా నియామకాలు జరిపినట్లైతే యువకుల ముందుకు వస్తారని తద్వారా యువతకు దేశ సేవ చేసే అవకాశం, దేశ భద్రతకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని విజయ జ్యోతి అన్నారు. శనివారం కడపలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు సింధూర యుద్ధంలో అమరులైన మురళి నాయక్ నివాళులర్పించారు. పహల్గాం ప్రాంతంలో మరణించిన పర్యాటకులను గుర్తు చేస్తూ ఆ రోజు అమాయకులైన వారి ప్రాణాలు కోల్పోవడానికి, ఈరోజు యుద్ధం వలన వీర జవాన్ ప్రాణం కోల్పోవడానికి కారణం ఆ ప్రాంతంలో సరైన భద్రత ఏర్పాట్లు లేకపోవడమేనని అన్నారు. ల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మే నెలలో జరగాల్సిన 40 రోజుల కార్యక్రమం దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా, నియోజకవర్గాల, వారీగా మండల గ్రామ స్థాయిలో జరగవలసిన కార్యక్రమాలు రద్దు అయినట్లు విజయ జ్యోతి తెలిపారు.

**వైయస్ షర్మిల కడప జిల్లా పర్యటన రద్దు**

మే 12వ తేదీ కడప జిల్లా పర్యటనను వైయస్ షర్మిల ప్రస్తుత పరిస్థితుల రీత్యా రద్దు చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం, విజయవాడ నుండి సమాచారం అందిందని విజయ జ్యోతి తెలిపారు. సమావేశంలో కమలాపురం సమన్వయకర్త అశోక్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు

# చెరువుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

• పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఒకప్పుడు ప్రజలు తాగేందుకు, పంటలకు స్వచ్ఛమైన నీరందించిన చెరువులు నేడు మానవ తప్పిదాలతో కాలుష్య కేంద్రాలుగా మారుతున్నాయని, చెరువులు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువుల సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పనులను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి



ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మియపూర్ లోని చెరువులకు నేటితో దశ దిశ మారనున్నదని, ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. మురికి కూపంలాంటి చెరువులకు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుళ్లుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నిరూపించడం జరుగుతుందని, చెరువుల పునర్జీవనం తరువాత సుజల జలంతో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతమవుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యూజీడి నిర్మాణం, వాకింగ్ ట్రాక్ చేపడుతామని పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధి చైతన్య, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లూపస్ డే సందర్భంగా 2కే రన్




**నిజామాబాద్ ప్రతినిధి, మే 10 (నినాదం న్యూస్) :** వరల్డ్ లూపస్ డే సందర్భంగా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నిజామాబాద్ రుమటాలజీ అండ్ ఆర్థరైటిస్ సెంటర్ ఆధ్వర్యంలో నగరంలో శనివారం ఉదయం 2కే రన్ నిర్వహించారు. వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్ నుంచి నిజామాబాద్ రుమటాలజీ అండ్ ఆర్థరైటీస్ సెంటర్ వరకు నిర్వహించిన 2కే రన్ లో ఐఎంఏ వైద్యులు, నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ (ఇంటర్నల్ మెడిసిన్) డీఎం, (రుమటాలజీ) గోల్డ్ మెడలిస్ట్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్ ఇమ్యునాలజిస్ట్, అలెర్జీ సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూశరీరంలోని కళ్లు, మెదడు, ఊపిరితిత్తులు,మూత్రపిండాలు, రక్త నాళాలు ఏ భాగాన్నైనా లూపస్ వ్యాధి ప్రభావితం చేస్తుందని, ఈ వ్యాది శరీరంలో చర్మం దగ్గర నుంచి గుండె వరకు అన్ని అవయవాలపైన దాడి చేస్తుందని అన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐఎంఏ అధ్యక్షుడు అజ్జ శ్రీనివాస్, కోశాధికారి రాజేందర్ సూరినీడు మాట్లాడుతూ.. వ్యాధి బారినపడిన వారిలో జుట్టు ఎక్కువగా ఊడిపోతూ ఉంటుందని, ఎండలోకి వెళ్లినప్పును వేడికి చెంపలపైన దద్దుర్లు, ఎలాంటి కారణం లేకుడా జ్వరం వచ్చిపోతూ, కీళ్లు, తల నొప్పి వస్తుందన్నారు. ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే రుమటాలజిస్ట్ ను సంప్రదించి వ్యాధి తీవ్రతను బట్టి వారు సూచించిన మందులు వాడాలన్నారు. అనంతరం ఎంబీసీఎస్, ఎండీ (జనరల్ మెడిసిన్), డీఎం (కార్డియాలజీ) , పీడీఎఫ్ (ఫీటల్ కార్డియాలజీ) డాక్టర్ జి రవికిరణ్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, మంచి నిద్ర, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా వంటి ప్రక్రియలతో ఒత్తిడి తగ్గించుకోవడం వంటి మంచి జీవనశైలిని అలవరచుకోవాలి అన్నారు. డాక్టర్ జీవన్ రావు , శ్రీశైలం, పీబీ కృష్ణమూర్తి, దామోదర్ రావు, ద్వారకానాథ్, గాంధీ, రాజేందర్ సూరినీడు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులేని కోచింగ్ సెంటర్లపై సమైక్య పోరాటానికి సిద్ధం కావాలి

• రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎఐఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్




**నిజామాబాద్ ప్రతినిధి, మే 10 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని కార్యాలయంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనుమతి లేని కోచింగ్ సెంటర్లు వాటి ప్రక్షాళన కై విద్యార్థి సంఘాల కార్యాచరణ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట ప్రధాన కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో లక్షల్లో వేళల్లో ఫీజులు వసూలు చేస్తూ కనీస అర్హతలు లేకుండా ఎలాంటి రక్షణ లేకుండా అధికారుల అనుమతులు లేకుండా ప్రభుత్వానికి ఎలాంటి పనులు చెల్లించకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు.ఐఐటి, నీట్, జేఈఈ, అడ్వాన్స్ 8,9,10 క్లాస్ నవోదయ, గురుకుల, గ్రూప్ కోచింగ్ అంటూ అడ్వాన్స్ ఇంటర్మీడియట్ బ్రిడ్జి కోర్సులు , సబ్జెక్టు ట్యూషన్ లంటూ ఒక్కో సబ్జెక్టుకు నెలకు 3000 రూపాయల చొప్పున అదేవిధంగా ప్రతి తరగతికి ఒక స్పెషల్ క్లాసులో అంటూ 3000 నుంచి మొదలుకొని 45000, 50,000, లక్ష రూపాయలు 1,20,000 అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎలాంటి ర్యాంకులు రాకుండానే అంగులు ఆర్భాటాలు నిర్వహిస్తూ వారికి మాయ మాటలు చెప్పి ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరిస్తూ తల్లిదండ్రులని మభ్యపెడుతూ మీ పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పి ఫోన్ నెంబర్లు తీసుకొని జాయిన్ అయ్యే వరకు వాళ్లకు ఆశలు కల్పిస్తూ అడ్మిషన్లు చేసుకుంటూ లక్షల్లో డబ్బులు వసూల్ చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్హత లేని వ్యక్తులు డబ్బులు సంపాదన కోసం ఇద్దరు ముగ్గురు వ్యక్తులు కలిసి సార్లమంటూ డబ్బులు వసూలు చేస్తూ కోచింగ్ సెంటర్లు నడుపుతున్నారని కనీసం వీరి విద్యార్థులకు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులకు కానీ విద్యాశాఖ అధికారులకు డీఈఓ,ఎంఈఓ లకు అవగాహన లేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ప్రమోద్, ఎస్ ఎఫ్ ఐ నగర కార్యదర్శి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్ తదితరులున్నారు. అనంతరం సమావేశానికి హాజరైనటువంటి విద్యార్థి సంఘాలు ఐక్య కార్యచరణను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ప్రప్రథమంగా సోమవారం ప్రజావాణిలో విద్యార్థి సంఘాలు అందరూ కలిసి ప్రజావాణిలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని, ఇంత అవినీతి మయమైనటువంటి కోచింగ్ సెంటర్ల దందా పైన కచ్చితంగా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని అర్హతలు లేకుండా లెక్చరర్లమంటూ విద్యార్థులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న తుమ్మల యుగంధర్



**ఖమ్మం, మే 10 (నినాదం న్యూస్):** ఖమ్మం పట్టణంలోని గట్టయ్య సెంటర్ లోని జి.ఎం.ఆర్.ఫంక్షన్ హాల్ లో జరిగిన బోలగాని తిరుమల రావు, దేవమని ల ప్రథమ పుత్రిక కుమారి ప్రజ్ఞా ఓణిల వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. అదేవిధంగా 6 వ డివిజన్ లోని ఖానాపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సంగమేశ్వర సిరామిక్స్ టైల్స్ షాపు ను ప్రారంభించారు. బల్లేపల్లి లోని ఖానాపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జి.కే.స్వీట్ బేకరి షాపు ను ప్రారంభించారు. పాండురంగపురంలోని మేఘనాథ్ విల్లాస్ లో జరిగిన బానోతు సతీష్ నాయక్, నిరోషాల రిసెప్షన్ లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నేలకొండపల్లి కూసుమంచి రోడ్డులోని కొడవటిగంటి శివయ్య, నాగ సుజాత ల కుమార్తె హరిప్రియ పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్నారు. వి.వి.పాలెం లోని మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు తండ్రి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో నగర మేయర్ పునుకోల్లు నీరజ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు పెన్షనర్ల సదస్సును విజయవంతం చేయండి




**నిజామాబాద్ ప్రతినిధి, మే 10 (నినాదం న్యూస్) :** పెన్షన్ చెల్లింపులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించేందుకు పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్ లో ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కన్వీనర్ రామ్మోహన్ రావు తెలిపారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఈవిల్ నారాయణ,హమీ దుద్దీన్, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, రాధా కిషన్ తదితరులు ఉన్నారు.

## మల్లన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి






• టీపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్

**జవహర్‌నగర్, మే 10 (నినాదం న్యూస్):** మల్లన్న దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని జవహర్ నగర్ ప్రజలను సల్లంగా చూడాలని కోరుకున్నట్టు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవానికి హాజరై మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలందరిపై మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామి దీవెనలతో జవహర్ నగర్ ని చల్లంగా చూడాలని వేడుకున్నానని తెలిపారు. మల్లికార్జున యాదవ సంఘం ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం శుభదాయకమని ప్రతి సంవత్సరం కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఏం జరుగుతుంది..?



• నిధుల గోల్‌మాల్‌పై ఈడితో విచారణ జరిపించాలి
• సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్



**జమ్మికుంట, మే 10 (నినాదం న్యూస్):** స్వామియే శరణమయ్యప్ప అంటూ ఎంతో మంది భక్తులు అపర శబరిమలైగా పేరుపొందిన జమ్మి కుంటలోని అయ్యప్ప స్వామి ఆల యానికి తరలివచ్చి ప్రతినిత్యం ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వామిని పూజిస్తూ భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో ఎంతో పవిత్రంగా కొలిచే ఆలయంపై నీలి నీడలు కమ్ముకు న్నాయా అనే సందేహం జమ్మికుంటలో వినబడుతుంది. గత నెల రోజులుగా అయ్యప్ప స్వామి ఆలయం పై కొంతమంది గురు స్వాములు సోషల్ మీడియా వేదికగా ఆలయంలో నిధులు అవకతవకలు జరిగాయని విచారణ చేపట్టాలని సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలిసేలా చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఇదే విషయంపై అజ్ఞాత వ్యక్తి కరపత్రాలు పోస్టల్ శాఖ ద్వారా పంపించి కొంతమంది పేర్లను బహిరంగంగానే తెలుపుతూ వారిపై చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టాలని ప్రకటన విడుదల చేశారు. ఈ విషయం చిలికి చిలికి చివరకు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. దీనిపై ఈనెల 11వ తేదీన అనగా నేడు కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని అప్పుడు మాట్లాడుకుందాం అని ఆలయ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు కూడా అంగీకరించే నేడు జరగబోయే కీలక సమావేశానికి సిద్ధం అవుతుండగా అకస్మాత్తుగా శనివారం ఒకరోజు ముందుగానే అయ్యప్ప స్వామి ఆలయంలో అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తి చేత మీరు కంప్లైంట్ విత్ డ్రా చేసుకుంటున్నాను పాలకవర్గంతో కలిసి పనిచేస్తానని చెప్పడం మిగతా భక్తులకు అగ్రహావేశాలను తెచ్చిపెట్టింది. వారం రోజుల క్రితం కొరకు పాలకవర్గాన్ని వ్యతిరేకించిన వ్యక్తి ఉన్నపలంగా మాట మార్చడం వెనక భారీ ఎత్తున నగదు చేతులు మారాయని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఇదే విషయంపై సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ స్పందిస్తూ జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో జరిగిన అవినీతి పైన న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత విచారణ చేపట్టాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో జరిగిన అవినీతిపై సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఈడి చేత సమగ్ర విచారణ జరిపించాలని పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో 2006 నుండి 2025 వరకు అయ్యప్ప దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు మరియు భక్తులు కానుకలు గా ఇచ్చిన కోట్లాది రూపాయలను అయ్యప్ప దేవాలయంలో తామే అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన కోట్లాది రూపాయలను వివిధ రైస్ మిల్లులకు కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ చెక్కుల రూపకంగా కోట్లాది రూపాయలను అన్యాక్రాంతం చేసినారు. అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్ని తానే అని వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు వారి వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయాన్ని దేవాలయానికి సంబంధించిన డబ్బును వారి స్వార్థ ప్రయోజనాల కోసం అయ్యప్ప దేవాలయంలోని భాగస్వాములకు అయ్యప్ప స్వాములకు భక్తులకు తెలియజేయ కుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూముల పైన ఈడి చేత సమగ్ర విచారణ జరిపించి వివిధ రైస్ మిల్లులకు కాటన్ మిల్లులకు కాన్వాసింగ్ లకు వ్యాపారులకు లావాదేవీల ద్వారా జరిపిన డబ్బును తిరిగి అయ్యప్ప దేవాలయానికి సంబంధించిన డబ్బును మరియు భూములను తెలంగాణ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకోవాలని లేనియెడల జమ్మికుంట పట్టణ ప్రజలను తోపాటు అయ్యప్ప భక్తులను పట్టుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త సిలివేరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే.. కుల మతాలను పెంచి పోషిస్తున్నారు

• బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య
• మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మతోన్మాదులారా ఖబర్దార్
• సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల, మే 09( నినాదం న్యూస్):** కులం సామాజికం మతం వ్యక్తిగతం మతసామరస్యం పౌరుల బాధ్యత అనే అంశంపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా బికెఎంయు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెమినార్ చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అధికారిక లెక్కల ప్రకారం 3000 కులాలు ఉన్నాయి. 25 000 ఉప కులాలు ఉన్నాయని 8 మతాలు ఉన్నాయని అందులో నూటికి ఎనభై శాతం మంది హిందూ మతం విశ్వసిస్తున్నారని తెలిపారు కులాలు మతాలు రాజకీయ ప్రయోజనాల కోసం అధికార దాహం కోసం పుట్టినవి అని అన్నారు.ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య లు మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం కులమతాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని వారు మండిపడ్డారు ఇలాంటి దగులు బాజీ రాజకీయాలు చెయ్యడం అనేది సరైనది కాదు అని దుయ్యబట్టారు భారతదేశ సమాజంలో పుట్టిన ప్రజలకు వృత్తులను బట్టి మనుధర్మ శాస్త్రం ప్రకారం నాలుగు వర్ణాలుగా విభజించి బ్రాహ్మణులు తలలో నుంచి పుట్టారని వైశ్యులు భుజాల నుంచి పుట్టారని క్షత్రియులు తొడల నుంచి పుట్టారని శూద్రులు పాదాల నుంచి పుట్టారని తలా తోక లేని రాతలు రాసి భారత ప్రజలపై వృద్ధారని ఎవరైనా తల్లి కడుపులోనుంచి పుడతారు కానీ ఇలా మనిషి అవయవాలనుంచి పుట్టారని అది గుర్తుతెరగాలని వారు తెలియజేశారు వర్ణాల నుంచి వృత్తులను బట్టి కులాలను అంటగట్టారని వృత్తులన్నీ పొయ్యాయి అన్నికులాలవారు అన్యవృత్తులను చేస్తున్నారు అయిన కులాలు పోలేదు ఈ కుల పీడన ప్రజలను పట్టిపీడిస్తున్న పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కులం మతం సమస్యలతో ప్రజలు అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని చదువు కావచ్చు సామాజిక గౌరవంగా వచ్చు ఆర్థిక అభివృద్ధి కావచ్చు దేనిలో కూడా పేద ప్రజలను అభివృద్ధి వైపు పాలక ప్రభుత్వాలు నడిపిస్తలేవని వారు ఆరోపించారు నేటికీ గ్రామాలలో గుల్లోకిరానియని పరిస్థితులు కూడా ఉన్నాయి దేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతుంటే మనకు రాజ్యాంగమలై 75 సంవత్సరాలు అవుతుంటే నేటికీ కులవివక్ష అంటరానితనం గ్రామాలలో రాజమేలుతున్న పరిస్థితులున్నా అంటే దీనికి కారణం పాలక ప్రభుత్వాలు అనిఅన్నారు మతం మత విశ్వాసం వ్యక్తిగతమని ఎవరి మతాలు వారి సాంప్రదాయాల ప్రకారం పాటించుకోవచ్చని భారత రాజ్యాంగమే చెబుతుందని కానీ మతాల మధ్యలో చిచ్చులు పెట్టి మతపరమైన దాడులు జరుగుతున్నాయని దానికి కారణం మతవిద్వేషాలని రెచ్చగొట్టే రాజకీయ నాయకులు అని ఇలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది కానీ చట్టంలో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని బయట దర్జాగా తిరుగుతున్నారని మండిపడ్డారు ఇకనైనా యావత్ ప్రజానికం మతసామరస్యాన్ని పాటించి అందరూ కలిసిమెలిసి ఉండాల్సిందిగా వారు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కుల పరమైన మతపరమైన ఎలాంటి సంఘటనైన.ప్రతిఘటించి ఎదుర్కొని ప్రజలకు అండగా ఉండి పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఐ ప్రజాసంఘాలేనని వారు అన్నారు ఇకనైనా పాలక ప్రభుత్వాలు పేద ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ఆర్థిక అసమానతల పోగొట్టే విధంగా పథకాలను పేదలకు అందే విధంగా కూడు గూడు విద్య వైద్యంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని వారు పాలక ప్రభుత్వాల డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే రామస్వామి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రభు లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మహిళా సమైక్య జిల్లా కార్యనిర్వాక అధ్యక్షురాలు వడ్ల మంజుల ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి మక్బూల్ సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి కే శ్రీనివాస్ సుదీర్ నక్క జంగయ్య భాగాల నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వరూప యశోద రాములు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్సై రామారావు



**వైరా, మే 10 (నినాదం న్యూస్):** వైరా మండలం నూతన సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలిస్ గా నియమితులైన పుప్పాల రామారావు శనివారం క్యాంప్ కార్యాలయం నందు.వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగ కలిసారు.వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరావు,కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు,నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, మే 10 (నినాదం న్యూస్) :** వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్బన్ ధన్ పాల్ సూర్యనారాయణ పంపిణీ చేశారు. శనివారం నగరంలోని సుభాష్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎం సహాయ నిధి ద్వారా 49 మందికి 11,95,000 రూపాల విలువ గల చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే సెక్రటరేట్ కి పంపించి చెక్కుల జారీ విషయంలో జాప్యం లేకుండా చూడటం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15, 20 శాతం మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. భాదితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేల చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎమ్మెల్యే హయంలో సంవత్సరాలు గడిసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఆర్థికసాయం అందించిన మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట, మే 10(నినాదం న్యూస్):** ముల్కలపల్లి మండలం తాళ్లపాయ గ్రామానికి చెందిన సడియం వెంకటేశ్వర్లు గత మూడు సంవత్సరాలనుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు శనివారం వారి వద్దకు వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొమురయ్య, మాజీ సర్పంచులు బైటి రాజేష్, వాడే నాగరాజు, పుష్పల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యలపై అవగాహన



**భీమదేవరపల్లి మే 10 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో శనివారం ముల్కనూర్ కోపరేటివ్ సొసైటీ షాపింగ్ కాంప్లేక్స్ లో గల శరత్ మ్యాక్స్ విజన్ సెంటర్ వద్ద అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఆప్తమాలజీ ఆఫ్ ఇండియా (అకాయన్), తెలంగాణ, శరత్ మ్యాక్స్ విజన్, ములుకనూరు సొసైటి వారి ఆద్వర్యంలో కంటి సమస్యలపై అవగాహణ కల్పించుటకు ధృష్టి రథం ప్రారంభించడం జరిగింది. అకాయన్ కార్యదర్శి డా. స్వఫన్ సమంతా పాల్గొని కంటి సమస్యలతో బాదపడేవారికి ఉత్తమ వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. సంఘ అద్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుచు కంటి సమస్యలతో ఇబ్బంది పడే వారి గూర్చి సంఘ పరిదిలోని ములుకనూరు, కొత్తకొండ లో ఏర్పాటు చేసిన విజన్ సెంటర్లని వినియోగించుకోగలరని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో డా. శరత్ బాబు, డా. సంజన, సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మే 10(నినాదం న్యూస్):**
దుగ్గొండి మండలం గిర్ని బావి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో పునర్నిర్మాణమైన బీరప్ప స్వామి దేవాలయాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస రెడ్డి, దుగ్గొండి మాజీ ఎంపీపీ చుక్క రమేష్ గౌడ్,యూత్ నాయకులు శివాజీ, భరత్, కురుమ సంఘం నాయకులు,భక్తులు. పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణ
### -సుదర్శన హెూమం



**మంగపేట, మే 10 ( నినాదం న్యూస్ ) :**
రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల (మల్లూరు) లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ప్రత్యేక పూజల అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజైన శనివారం బ్రహ్మోత్సవాల నిర్వాహక పూజారులు, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వారి బృందం, శ్రీహేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ, అర్చకులు కారంపూడి పవన కుమారాచార్యులు, యేడునూతల ఈశ్వర చందు శర్మ తదితరుల ఆధ్వర్యంలో ఉదయం అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం, సుదర్శన హెూమం, మూలవరులకు తైలాభిషేకం, గరుడ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం దేవతాహ్వానము, బేరీ పూజ, నివేదన, తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ యర్రంగారి సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు కాటబోయిన నరసింహారావు, ఆలయ సిబ్బంది న్యాతాని సీతారాములు,శివరాజు శేషు,గోనె లక్ష్మీనారాయణ, గణేష్, నవీన్, నాగార్జున్, అజయ్, పుల్లయ్య, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఉచిత వైద్య సేవలు



**మంగపేట, మే 10 ( నినాదం న్యూస్ ) :**
రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలకు (మల్లూరు గుట్ట జాతర ) విచ్చేసే భక్తుల కోసం మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపం సమీపంలో, పార్కింగ్ ఏరియాలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరం జాతర పూర్తయ్యే వరకు ఉంటుందని, జాతరకు తరలివచ్చే భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చిన్నపాక యమున, డాక్టర్ అఖిల, డాక్టర్ మనోజ్, డాక్టర్ ప్రశాంత్ , ఫార్మాసిస్ట్ పొడుగు సంధ్య, సూపర్ వైజర్ పద్మ, స్టాఫ్ నర్స్ అమరావతి, ఏఎన్ఎంలు ఎట్టి జమునా రాణి, కారం రమాదేవి, మారబోయిన సీతమ్మ, జె.మమత, ఆశా సుజాత, యజ్ఞమ్మ , సుగుణ , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సైన్యానికి మద్దతుగా ర్యాలీలో పాల్గొనాలి

**మంగపేట, మే 10 ( నినాదం న్యూస్ ) :**



శత్రు దేశమైన పాకిస్తాన్ పై యుద్ధం చేస్తున్న భారత సైన్యానికి ( త్రివిధ దళాలకు ) మద్దతుగా నేడు ( ఆదివారం ) నిర్వహించే ద్విచక్ర వాహన ర్యాలీలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నేటి ( ఆదివారం ) ఉదయం మండలంలోని జిల్లా సరిహద్దు గ్రామమైన అకినేపల్లి మల్లారం నుంచి కమలాపురం వరకు ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించి భద్రతా బలగాలకు భరోసా ఇచ్చేందుకు తరలి రావాలని ధర్మపురి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నేటి ( ఆదివారం ) ఉదయం 8 గంటలకు అకినేపల్లి మల్లారం ప్రారంభమయ్యే ర్యాలీ కమలాపురంలోని అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకొని అక్కడ మానవహారాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ధర్మపురి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని ప్రతీ ఒక్కరూ జాతీయ జెండాలతో ఈ ర్యాలీలో పాల్గొనాలని, ర్యాలీలో ఏ రాజకీయ పార్టీల జెండాలను పెట్ట వద్దని ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ర్యాలీలో పాల్గొని జాతీయ భావాన్ని, దేశ భక్తిని చాటుకోవాలని ధర్మపురి శ్రీనివాస్ కోరారు.

## స్వేరోస్ నెట్వర్క్ దంతాలపల్లి మండల కమిటీ అధ్యక్షురాలుగా అమూల్య

**డోర్నకల్/దంతాలపల్లి మే 10(నినాదం న్యూస్):**



దంతాలపల్లి మండలకేంద్రంలో స్వేరోస్ మండల కమిటీని జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు గా లంజపల్లి అమూల్య స్వేరో ఎన్ను కోవడం జరిగింది..ప్రధాన కార్యదర్శి బోర భవానీ యాదవ్ ఎన్నుకున్నా రు.స్వేరోస్ ఇంటర్నేషనల్ దంతాల పల్లి మండల నూతన కమిటీని శనివారం దంతాలపల్లి కేంద్రంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బాషపంగు మహేందర్ స్వేరో,ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ స్వేరో లు దర్శణాల ఉమేష్ స్వేరో మరియు గుండె రాంనర్సయ్య మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచనతో అక్షరం,ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో ఈ యొక్క స్వేరోస్ ఇంటర్నేషనల్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.అనంతరం దంతాలపల్లి మండల స్వేరోస్ ఇంటర్నేషనల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా లంజపల్లి అమూల్య స్వేరో, ఉపాధ్యక్షులుగా మిడతపల్లి మహేష్ స్వేరో, తుళ్ల ప్రసాద్ స్వేరో, ప్రధాన కార్యదర్శి బోర భవానీ యాదవ్ స్వేరో,అధికార ప్రతినిధి పోలేపంగు మనో విక్రమ్ స్వేరో,లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండలఅధ్యక్షురాలు లంజపల్లి అమూల్య స్వేరో మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా పనిచేసి సైరో నెట్వర్క్ ని జ్ఞాన సమాజమే నిర్మాణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్ర సతీష్ గౌడ్ స్వేరో, ప్రిన్స్ స్వేరో,చరణ్ మీడతపల్లి స్వేరో, మిడతపల్లి నాగేష్ స్వేరో, తదితరులు పాల్గొన్నారు.

# అప్ గ్రేడ్‌లతోనే సరి పెడితే ఎలా..?

- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వేధిస్తున్న వైద్యుల కొరత
- మెరుగైన వైద్య సేవలు అందుతున్నా...వసతుల లేమితో ఎదురవుతున్న ఇబ్బందులు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి ప్రతినిధి, మే 10(నినాదం న్యూస్):**
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అప్ గ్రేడులతోనే సరి పెడితే ఎలా..? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు, వైద్యుల కొరత, వైద్య సిబ్బంది కొరతను ఆర్ఎంవో డాక్టర్ జావేద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా ఏరియా ఆసుపత్రిగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కాలక్రమేనా అప్ గ్రేడ్ చేస్తూ నేడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్చడం, అందులోనూ మెడికల్ కళాశాల మంజూరై టీచింగ్ ఆసుపత్రిగా కూడా కొనసాగుతుందని అన్నారు. కేవలం అప్ గ్రేడ్ తోనే సరిపెడుతున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించకపోవడం వల్ల రోగులకు, రోగుల సహాయకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఉన్న కొద్దిమంది వైద్యులే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రసవాలలో రాష్ట్రంలోనే సంగారెడ్డి, మహబూబ్ నగర్ తర్వాత వనపర్తి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఉందని, నెలలో దాదాపు 500 ప్రసవాలు చేస్తూ రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య విషయంలో సంతృప్తి ఉన్నప్పటికీ ఇంకాస్త మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రికి అనుగుణంగా వైద్య పోస్టులు లేకపోవడం ఇక్కడి ప్రజలకు ఒక శాపంలా మారిందని, 39 ప్రొఫెసర్ పోస్టులకు గాను 14 మంది మాత్రమే ఉన్నారని, అసోసియేట్ పోస్టులు 26 ఖాళీగా ఉన్నాయని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కూడా దాదాపు 65, ట్యూటర్ పోస్టులు 8, ఎస్ ఆర్ పోస్టులు కూడా చాలావరకు ఖాళీగా ఉన్నాయని అన్నారు. స్వయాన ముఖ్య మంత్రి చదువుకున్న జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండడం సరికాదని, వెంటనే అన్ని రకాల వైద్య పోస్టులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆసుపత్రి నిర్మాణ పనులు వీలైనంత త్వరగా మొదలు పెట్టాలన్నారు. పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందాలన్నదే తమ లక్ష్యమని, బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో గతంలో కూడా ఉచి త విద్యా, వైద్యం కోసం పాదయాత్ర చేశామని ఆయ న గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గిరిధర్ గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడపడం నేరం : ఎస్పీ నరసింహ






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 10(నినాదం న్యూస్):**
జిల్లాలో వాహనదారులు నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు . శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో మైనర్ల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు కూడా బాధ్యులేనని గుర్తు చేశారు. మోటారు వాహన చట్టం ప్రకారం 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష శాశ్వత లైసెన్సు రద్దు ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై శ్రద్ధ వహించాలని గాంజా లాంటి మత్తు పదార్థాలను సేవించిన పిల్లల తీరులో మార్పు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై దృష్టి సారిస్తామని వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ పార్థసారథి సూర్యాపేట పట్టణ సిఐ వీర రాఘవులు, రూరల్ సిఐ రాజశేఖర్ ఎస్ఐలు ఆంజనేయులు, బాలునాయక్, సాయిరాం, ఏడుకొండలు, ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు కోసం వీరయ్య ఎదురుచూపులు




**కోదాడ,మే 9(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి గ్రామీణ ప్రాంతంలో నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ ముందుకు కొనసాగుతుంది. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ దిశగా అనేక గ్రామాలలో నిరుపేదలను గుర్తించి వారికి సొంత ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతుంది . కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సైతం ఇండ్ల లబ్ధిదారుల విషయంలో నిజమైన పేదవాడికి ఇల్లు దక్కేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు నాయకులకు ఆదేశాలు జారీ చేసింది. పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సైతం అనంతగిరి మండల వ్యాప్తంగా నిరుపేదలకు ఇల్లు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విడతల వారీగా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో అధికారులు విచారణ చేస్తారని, అర్హులకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. దీంతో అనేకమంది ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన పేరబోయిన వీరయ్య ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన అద్దె ఇంట్లో కిరాయికి ఉంటున్నారు. జాబితాలో( ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేసింది కాదు) తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గత పదిహేను ల క్రితం గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నానని తాను నిర్మించుకున్న చిన్న గుడిసెను కాల్చివేసారని ఆయన ఆవేదన చెందాడు.అప్పటి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదగా ఉన్న వీరయ్యకు ఇల్లు ఇప్పిస్తానని చెప్పారని గుర్తు చేశారు. ప్రభుత్వ సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

**నాటి నుంచి నేటి వరకు కిరాయి ఇంట్లోనే... పేరబోయిన వీరయ్య, ఖానాపురం గ్రామం ...**




గత 15 సంవత్సరాలుగా అద్దె ఇంట్లోనే కిరాయి ఉంటున్న. కాంగ్రెస్ ప్రభుత్వంకు అనుకూలంగా ఉన్నామని గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల గొడవలు ఇంటికి నిప్పంటించారు. పెద్దలు రాజి కుదిర్చి ఇల్లు మంజూరయేలా చూస్తాను అన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇల్లు మంజూరయేలా చూడాలి .

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 10 (నినాదం న్యూస్):**
గౌడ ప్రొఫెషనల్ ఆఫీషియల్స్ జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు గా, నాతి సవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చీకూరి కృష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్, నామాల గురుమూర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యరగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, భూపతి నారాయణ గౌడ్, దోరెపల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మారగాని వెంకన్న గౌడ్, మారగాని శంకర్ గౌడ్, మల్లం రమేష్ గౌడ్, లను గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ ఎస్ స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. ఈసీ సభ్యులు గా బూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజుల గౌడ్, గుణగంటి సురేందర్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యమ గాని సూర్యం గౌడ్,లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గోపా బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు

## మహిళలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు




**కోదాడ,మే10(నినాదం న్యూస్):**
ఇక మీదట మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ఈనెల 5వ తారీఖు నుండి వారం రోజులుగా మైనర్ డ్రైవింగ్ పై కోదాడ సబ్ డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లుగా తెలిపారు. స్పెషల్ డ్రైవ్ నందు 108 మంది వాహనాలు నడుపుతున్న మైనర్లు, తోపాటు 108 వాహనాలను సీజ్ చేసినట్లుగా తెలిపారు. అనంతరం పట్టుబడిన మైనర్ పిల్లల తల్లిదండ్రులు పిలిపించి శనివారం కోదాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టాలు వాటి పరిణామాల గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. మధ్య తరగతి కుటుంబ సభ్యులు 18 ఏండ్లు పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సు తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రిపూట రోడ్లపై అనవసరంగా తిరగకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన నియమ నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తే ఒక్కసారి పట్టుబడితే అతని ఇరవై ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదని గుర్తు చేశారు. అలాగే గరిష్టంగా 25 వేల రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

## యువత క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి
### -ఎస్ఐ రవీందర్ నాయక్



**నేరేడుచర్ల మే10(నేరేడుచర్ల):**
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నర్సయ్య గూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం స్థానిక ఎస్ ఐ రవీందర్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరానికి దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ ను ఎస్ఐ రవీందర్ నాయక్ అభినందించారు.కార్యక్రమంలో అలక సైదిరెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్, కంపసాటి కృష్ణ,నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి,ఉదయ్ సింహారెడ్డి,మన్నెం సతీష్,మన్నెం వెంకన్న,నన్నేపంగ శ్రీను,బిక్షం,సందీప్,నాగరాజు,సైదులు నాయుడు,యారవ సురేష్,చారి, ధనుష్,ఉదయ్,చందు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరి ప్రభాకర్ సేవలు మరువలేనివి
### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మల్హర్ మే 10 (నినాదం న్యూస్):**
తెలంగాణ ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్ గా, సువార్త సహవాస సంఘాల కోశాధికారిగా, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా వివిధ క్రైస్తవ సంఘాలకు నాయకత్వం వహిస్తూ క్రైస్తవ సమాజానికి వల్లూరి ప్రభాకర్ అందించిన సేవలు మరువలేనివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఆకస్మిక మృతి చెందిన సీయోను చర్చి పాస్టర్ వల్లూరి ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. శనివారం ప్రభాకర్ స్వగ్రామం భువనగిరిలో నిర్వహించిన జ్ఞాపకార్థ కూడికకు ఆయన హాజరై నివాళులు అర్పించారు. పాస్టర్ వల్లూరి ప్రభాకర్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమన్నారు. అనంతరం ప్రబాకర్ సతీమణి దయామణి, కూతురు ప్రజ్వల సునయన, అల్లుడు అభిషేక్ ను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, ప్రేమకుమార్, ప్రసాద్, పాస్టర్లు మహేష్, రాజేష్ పాల్గొన్నారు.

## బంగారం దుకాణాల యజమానులకు అవగాహన



**హుజూర్ నగర్ మే 10 (నినాదం న్యూస్):**
హుజూర్నగర్ పట్టణంలో ఉన్న బంగారం దుకాణాల యజమానులను అందరిని పిలిపించి ప్రతి షాప్ లో కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోమని మంచి లాకర్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని తగు భద్రతతో కూడిన షట్టర్స్ ఏర్పాటు చేసుకోమని పలు సూచనలు చేయడం జరిగింది అదేవిధంగా బంగారం షాపు వద్దకు కొంతమంది దొంగలు గుంపుగా వచ్చి ఏమార్చి ఏ విధంగా దొంగతనం చేస్తారు వివరించడం జరిగింది. అదే విధంగా షాప్ యజమానులు అందరూ కలిపి రాత్రి వేళలో సెక్యూరిటీ గార్డునీ నియమించుకోమని సూచించడం జరిగింది హుజూర్నగర్ ఎస్సై ముత్తయ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

- వేడుకలకు హాజరైన కొలను హనుమంత రెడ్డి




**కుత్బుల్లాపూర్, మే 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాతృ దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ ప్రెసిడెంట్ సామ్రాజ్యలక్ష్మి (రాధా) ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృ దినోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలు కొలను శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి వేడుకలు చేపట్టారు. అనంతరము కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ "కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని ప్రోత్సహిస్తూ, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసే అమ్మకు పాదాభివందనం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అల్వాల్, మే 10 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన కి కె ఎస్ వినీత్ అనారోగ్యంతో బాధపడుతూ సీఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి కొరకు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.75,000 /- పత్రన్ని లబ్ధిదారునికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు డోలి రమేష్, శోభన్,పవన్, యాదగిరి, రేవంత్ రెడ్డి, అరుణ్, పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతు పలికిన మేడ్చల్ మల్కాజ్‌గిరి మానవ హక్కుల కమిటీ



**అల్వాల్, మే 10 (నినాదం న్యూస్):** పహల్గంలో అమాయిక జవాన్ల ప్రాణాలు బలి తీసుకున ఉగ్రవధులను హతమార్చెందుకు భారత ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ సింధూరకు మాధతు ప్రకటించిన మానవ హక్కుల కమిటీ చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్, మీడియా సమావేశం లో మాట్లాడుతు.దేశం కోసం ప్రాణాలు సైతం లేకచాయకుండా పోరాటం చేస్తున్నా భరత్ సైన్యంనికి వందనాలు తెలుపారు.ఆపరేషన్ సింధుర్ విజయవంతం కావలని ప్రత్యేక పూజలు జరిపించినట్లు ఆయన తెలిపారు. మనకోసం మన దేశంకోసం పోరాడుతున్న సైన్యం కోసం అందరూ ప్రార్థించాలి అని కొరారు. యుద్ధం లో మరనించినా సైనికులకు సంతాపం తెలిపారు, పాకిస్తాన్ చేసే ప్రతి దాడిని ఎదురుకున భారత ప్రభుత్వానికి అభినందనలు తేలియజేసారు. ఈ సమావేశంలో చీఫ్- డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్, పోషకుడు- నరహరి రావు, సలహాదారు- నర్సింగ్ రాజ్, సెక్రటరీ- రితిష్ రాజ్ పాల్గొన్నారు.

## వేసవి విడిదిలో ఉచిత మెడికల్ క్యాంప్



**అల్వాల్, మే10 (నినాదం న్యూస్):** చిన్నారులకు ఉచిత సమ్మర్ క్యాంపులు ఆల్వాల్,శ్రీ సత్య సాయి సేవా సమితి యువ విభాగము మరియు సమితి బలవికాస్ గురువులు సంయుక్తముగా గత 15 రోజులుగా సుమారు 200 మంది చిన్నారులకు ఉచితముగా శ్రీ సత్య సాయి సేవా మందిరము ఆల్వాల్ లో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు , ఇందులో పెయింటింగ్, డాన్స్, క్రాఫ్ట్, క్రీడలు, భారతీయ సంస్కృతి, పెద్దల పట్ల విధేయతగా , మరియు సంస్కార విలువలుతో కూడిన శిక్షణ ఇస్తున్నారు. రేపటితో వేసవి విడిది ముగింపు సందర్భంగా నేడు సమ్మర్ క్యాంపు లో పాల్గొన్న 150 మంది చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు వారి తల్లితండ్రుల సమక్షంలో కంటి , చెవి, మరియు దంత పరీక్షలు నిర్వహించగా సుమారు 80 మంది చిన్నారులకు చెవి మరియు దంత వైద్య చికిత్స సేవలు ప్రత్యేక మెడికల్ వ్యాన్ లో ఆర్మీ డెంటల్ హాస్పిటల్ వారి సౌజన్యముతో చికిత్సలు నిర్వహించారు. నేటి ఉచిత మెడికల్ క్యాంపు శిబిరానికి శ్రీ సత్య సత్య సాయి సేవా సంస్థల రాష్ట్ర సమానవ్యకర్త శ్రీ డి సి ఆనంద్, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం సోమసుందరమ్, జిల్లా వైద్య సేవల సమానవ్యకర్త శ్రీ సేతురాం గారు, కన్వీనర్ శ్రీ ఈశ్వర రావు, శ్రీమతి లీలావతి , శ్రీమతి వసంత, మాధురి, పద్మ, సుబ్రహ్మణ్యం, డిసి ఆనంద్ , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భరత్‌కుమార్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, మే 10 (నినాదం న్యూస్) :** బిజెపి నాయకులు రావుల శేషగిరి యువసేన సభ్యులు గడ్డమీది భరత్ కుమార్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానుల మధ్య నిర్వహించారు. భరత్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు ఆత్మీయులు హాజరై శాలువాలు కప్పి కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భరత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎర్ర శ్రీను, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, తెలంగాణ సాయి, రంజాన్, బిజెపి నాయకులు రావుల శేషగిరి యువసేన సభ్యులు మహేష్, సాయి రెడ్డి, పాలవలస రవి, అనిల్, సాయి, శంకర్, నవీన్, మనీష్, కార్తీక్, శాండీ, శ్రీకాంత్, సుమన్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలుద్దాం

- ఐకమత్యాన్ని చాటుదాం.. ఉగ్రవాదంపై పోరాటం చేద్దాం
- మాజీ మంత్రి హరీష్‌రావు
- ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్, మే 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని "మల్లారెడ్డి హెల్త్ సిటీ" వారి అధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా జాతీయ సమగ్రతను చాటుతూ నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జమ్మూ కాశ్మీర్ లో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమాయకులను చంపడం అనేది ఉగ్రవాద, ఉన్మాదానికి నిదర్శనమని పేర్కొన్నారు. బిన్ లాడెన్ వంటి ఉగ్రవాదులను పెంచి పోషించి ప్రపంచ మానవాళికే పాకిస్తాన్ దేశం ప్రమాదకరంగా మారిందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచదేశాలు ఏకమై పోరాటం చేయాలని కోరారు. ఇప్పటికే నాలుగు సార్లు పాకిస్తాన్ భారత్ తో యుద్ధానికి కాలు దువ్వి, భారత సైన్యం దాటికి నిలవలేకపోయిందన్నారు. అయినా పాకిస్తాన్ కు ఇంకా బుద్ధి రాలేదని, ప్రజాస్వామ్యంలో పాకిస్తాన్ కి విలువలేదని, ఆ దేశ ప్రజలే పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదాన్ని తన్నే దుస్థితికి దిగజారిందన్నారు.భారత సైన్యం అద్భుత ధైర్యసాహసాలతో పాకిస్తాన్ వణికిపోతుందని, ఈ యుద్ధంలో భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ భారతీయుడిపై ఉన్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, మల్లారెడ్డి హెల్త్ సిటీ యాజమాన్యం ప్రీతిరెడ్డి, ప్రొఫెసర్లు, డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు అప్రమత్తతే ముద్దు..!





- అరుంధతి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఏఎఫ్ మాక్‌డ్రిల్
- పౌరులకు అవగాహన కల్పించి మనోధైర్యం నింపిన బలగాలు
- యుద్ధ విన్యాసాలు చేస్తూ కళ్లకు కట్టినట్లు చూపించిన జవాన్లు

**జవహర్ నగర్ మే 10 (నినాదం న్యూస్):** ఆందోళన వద్దు అప్రమత్తతే ముద్దు అని సంక్షోభ సమయంలో పౌరులు ఎలా ప్రవర్తిస్తే ప్రమాదాన్ని అరికట్టు కోవచ్చునని కమాండర్ విజయ్ కుమార్ వర్మ ప్రజలకు వివరించారు. భారత్ పాక్ మధ్య ఉద్రిక్తలు తీవ్ర స్థాయికి చేరడంతో కేంద్ర హెూంశాఖ పౌరులు తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలి అనే కార్యక్రమం పై శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్లో ప్రభుత్వ పాఠశాలలో కాలనీ పౌరులకు 120 మంది రాపిడి యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఈ కమాండెంట్ విజయకుమార్ వర్మ మాట్లాడుతూ శత్రుయుద్ధ విమానాలు క్షిపణులు దూసుకొస్తున్న వేళ ప్రజలు సన్నద్ధతతో ఎలా తప్పించుకోవాలో విన్యాసాలతో సహా తెలిపారు. ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలించే ప్లాన్ల పనితీరు సైరన్ మోగగానే ప్రతి ఒక్కరూ లైట్లు ఆర్పేసి ఇంట్లో సురక్షిత స్థానాల్లో దాక్కోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. యుద్ధంతో ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎదురైతే వారిని హాస్పిటల్కు ఎలా తీసుకెళ్లాలని అంశాలను కళ్లకు కట్టినట్లు కమాండోలు చేసిన విన్యాసాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ మహేష్, పాత్రికేయులు అంబేద్కర్ కమ్యూనిటీ సభ్యులు, అరుంధతి నగర్ యువకులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### దేశంలో యుద్ధ వాతావరణం కమ్ముకుంటే..

## రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల పేరుతో క్యాట్ వాక్‌లు నిర్వహిస్తుంది

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, మే 10 (నినాదం న్యూస్):** యుద్ధ వాతావరణం నెలకొని దేశంలో ఒక ప్రక్క సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీలపై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరంలోని తెలంగాణ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేశ రక్షణకై సైన్యం చూపుతున్న పోరాట పటిమను హర్షిస్తూ నేడు ప్రతి ఒక్క భారతీయుడు సంఘీభావం తెలుపుతున్నారు. ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనక పోయిన వారి పోరాట పటిమను చూసి దేశ ప్రజలంతా సంతోషిస్తూ స్వాగతిస్తున్నారు. దేశ ప్రజలంతా సైనికులకు సంఘీభావం తెలుపుతూ వారిలో మనోస్థైర్యాన్ని అందిస్తున్నారు.జమ్మూ కాశ్మీర్లో జరిగిన కాల్పుల్లో వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబానికి దేశ ప్రజలు, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉండాలి. అందాల పోటీలు ఆహ్లాదకర వాతావరణం లో జరగాలి కానీ ఇటువంటి యుద్ధ వాతావరణంలో కాదన్నారు. కగార్ ఆపరేషన్ ను తాత్కాలికంగా నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను వెనక్కు రమ్మంటుంటే, ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం మూడం చాలా భద్రతా అంటూ అందాల పోటీలకు భద్రత కల్పించడం అనేది ప్రభుత్వ తీరుకు అద్దం పడుతోందని విమర్శించారు. దేశం మొత్తం ఉద్రిక్తత వాతావరణం ఉంటే పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర పరిస్థితి తయారయిందని ఎద్దేవా చేశారు. దేశంలో యుద్ధ వాతావరణం కమ్ముకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగ వాతావరణం లో అందాల పోటీలు నిర్వహిస్తామనడం ప్రభుత్వ అనాలోచిత విధానాలకు దర్పణం పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా సంఘీభావ ర్యాలీలో నిర్వహిస్తూ సైనికుల్లో మనోధైర్యం నింపుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం క్యాట్ వాక్, ర్యాలీలు జరుపుతుందని తప్పు పట్టారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో ప్రజలకు అవసరమయ్యే నిత్యవసర సరుకుల లభ్యతపై సమీక్షలు నిర్వహించకుండా అందాల పోటీలపై నిర్వహించడం సరికాదని హితవు పలికారు.ప్రభుత్వం ఇప్పటికైనా అందాల పోటీల నిర్వహణపై మరో మారు సమీక్షించి పోటీలను రద్దుచేసి యుద్ధమే జరిగితే రాష్ట్రంలోని ప్రజల పరిస్థితి, నిత్యావసర సరుకుల లభ్యతా, అవసరాలపై సమీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## కడ్తాల్ మండల కేంద్రంలో వీర జవాన్లకు ఘన నివాళులు

- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**మహేశ్వరం మే10 (నినాదం న్యూస్) :** భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ నిర్వహించి సైనికులకు తాము ఉన్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ పాకిస్తాన్ పై వీరుచుకో పడ్డారు దేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. పాకిస్తాన్లో టెర్రరిస్ట్ లు చనిపోతే పాకిస్తాన్ ప్రభుత్వం వాళ్ల సైన్యం ఉగ్రవాదులకు లాంచనప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల కంటే టెర్రరిస్టులకే ఎక్కువ ప్రధాన్యత ఇస్తుందని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ క్షమాపణ చెప్పి వెనకడుగు వేయకపోతే భారత్ చేతిలో కుక్కచావు చావడం ఖాయం అని అన్నారు. పాకిస్తాన్ ని మట్టి లో కల్పించడానికి భారతదేశ సైనికులు అవసరం లేదని కేవలం భారతదేశంలో ఉన్న మహిళలే చాలని అన్నారు భారత మహిళలు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే పేరే ఉండదని తెలిపారు. భారతదేశం ఎవరి జోలికి వెళ్ళదని తన జోలికి ఎవ్వరు వచ్చిన వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవుల మరణం వృధా కానివ్వమనీ దానికి ప్రతి కారం కచ్చితంగా భారత సైన్యం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ రాందాస్ నాయక్ పాండు నాయక్ మన్యా నాయక్ రెడ్డి నాయక్ రవీందర్ రెడ్డి రామచంద్రయ్య భగీరథ జైపాల్ నాయక్ కళ్యాణ్ నాయక్ రమేష్ నాయక్ సరియా నాయక్ శీను నాయక్ శివరాం శ్రీకాంత్ శ్రీను అంజి సోమ్లా కుమార్ సక్రు శ్రీకాంత్ నాయక్ రాజు బిచ్చ మధు సురేష్ సతీష్ శ్యామ్ శంకర్ రవి నాయక్ మహేష్ వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ



**కాప్రా, మే 10 (నినాదం న్యూస్) :** 320 హెచ్ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. మనోహర్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలను చేపట్టారు. శనివారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో వీధి వ్యాపారులకు 100 పెద్ద గొడుగులను పంపిణీ చేశారు. లయన్ అశోక్ కుమార్ స్వైన్ శారీరకంగా దివ్యాంగులకు 50 గొడుగులను అందజేశారు. వేసవి కాలంలో వీధి వ్యాపారులకు, వికలాంగులకు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు గొడుగులు ఉపయోగపడతాయని లయన్స్ గవర్నర్ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప నాగేశ్వర్ రావు, ఎ లింగారెడ్డి, పి రవీంద్రనాథ్ గుప్తా, కమలాకర్ ముస్త్యాల, ఎస్ పి వై రెడ్డి, లయన్ కొత్తపెల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**అల్వాల్, మే 10 (నినాదం న్యూస్):** కిమ్స్ ఫౌండేషన్ టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్‌ను శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో నిర్వహించారు. నిపుణులు అయిన డాక్టర్లతో అన్ని రకముల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపార్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, వెంకటరామిరెడ్డి, సత్యనారాయణ, రాము, శివ రామకృష్ణ, డాక్టర్ దినేష్, డాక్టర్ శ్రీలత రెడ్డి, డాక్టర్ రాజు, డాక్టర్ గౌరంగ్ మదర్ డాక్టర్ల బృందం పాల్గొన్నారు.



## బ్రహ్మపురి కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, మే 10 ( నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ మరియు జేఎన్ఎన్ యుఆర్ఎం కాలనీ ఫేస్ 2 లో చేపడుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు స్థానిక నాయకులు, స్థానిక బస్తి వాసులు పైళ్ల ప్రవీణ్, బేతల మల్లేష్, శ్రీనివాస్, కోతి యాదగిరి గౌడ్, నర్సింగ్ రావు, రామిరెడ్డి, తిరుపతి, విష్ణువర్ధన్, రాపోలు శ్రీనివాస్, మెండ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులకు ఈఎస్ఐ కార్డులు అందజేత



**నాచారం, మే 10 ( నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ నాయిబ్రాహ్మణ సంఘం వారికి ఈఎస్ఐ కార్డులను అందజేసిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మధుకుంట్ల వినోద్ నాయి,ప్రధాన కార్యదర్శి శివ కుమార్, ట్రెజరర్ రాజు, ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పరామర్శించిన కేటీఆర్



**కుత్బుల్లాపూర్, మే 10 (నినాదం న్యూస్):** ఇటీవల తన కాలుకు గాయమై చికిత్స పొందుతూన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో కలిసి వెళ్లి ఆ నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

- కోలన్ హనుమంత్ రెడ్డిని కలిసిన డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు





**కుత్బుల్లాపూర్, మే 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్యాలయంలో గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డబల్ బెడ్ రూమ్ వాసులు మౌలిక సదుపాయాలు కల్పించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. అందుకు కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పంధించి వారి ఇబ్బందులపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సంద ర్భంగా డబల్ బెడ్ రూమ్స్ వాసులు హనుమంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# భారత సైనికులకు మద్దతుగా జర్నలిస్టుల సంఘీభావ ర్యాలీ

- టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ప్రదర్శన



**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్)**
ఉగ్రవాదాన్ని ప్రేరిపిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచపటంలో లేకుండా చేయాలని జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ అన్నారు. భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్ లో జర్నలిస్టులు సంఘీభావ ర్యాలీ చేపట్టారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో టీయూడబ్ల్యూజే ఐజేయూ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబూని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు అన్యాయంగా పొట్టన బెట్టుకున్నారని గుర్తుచేశారు. ప్రతీకారంగా భారత్ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట చేసిన దాడులకు త్రివిధ దళాలు ప్రశంసలందుకున్నాయని చెప్పారు. తదనంతరం జరుగుతున్న కాల్పుల్లో పుట్టపర్తి సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యాడని తెలిపారు. ఆయన కుటుంబానికి యావత్ జర్నలిస్టులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. భారత్ పై కన్నెత్తి చూడాలంటే వణుకు పుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే - ఐజేయు అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్, కోశాధికారి గాజుల వెంకటేశ్, స్టేట్ హెల్త్ కమిటీ సభ్యులు విజయసింహారావు, ఎన్ మహేంద్ర చారి, యాంటీ ఎటాక్ కమిటీ మెంబర్ ఈద మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ శైలేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ పోలు సంపత్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి జి సతీష్, జాయింట్ సెక్రటరీ ఎచ్ సంపత్, ఎస్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం శ్రీనివాస్, ఎలుగెటి శ్రీనివాస్, కంకణాల రఘు, రేగుల నర్సింగం కే విజయశంకర్, బి సదానందం, ఎస్ శేఖర్, నినాదం సంపత్ ప్రిట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వీడియో జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఆర్మీ సంఘీభావ ర్యాలీకి సిపిని ఆహ్వానించిన జేఏసీ నాయకులు



**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్):**
కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం ఐపీఎస్ ను ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఇండియన్ ఆర్మీ కి మద్దతుగా తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ కరీంనగర్ ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ కలెక్టరేట్ నుండి అమరవీరుల స్థూపం వరకు నిర్వహిస్తు న్నామని దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ ముఖ్య అతిథులుగా హాజరవు తున్నారని తమరు కూడా హాజరై ర్యాలీని ప్రారంభింప చేయవలసిందిగా ఆహ్వానించారు. దీనికి సానుకూలంగా స్పందించిన సిపి తప్పకుండా హాజరవు తామని తమ ఉద్యోగులను కూడా హాజరయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ సందర్భంగా వారికి ఎంప్లాయిస్ జేఏసీ కృతజ్ఞతలు తెలియజేసింది ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పత్రికా విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమాయకులైన భారతీయ ప్రజలను పాకిస్తాన్ టెర్రరిస్టులు చంపివేయడం యావత్ భారత దేశ ప్రజలు కన్నీటి పర్యంత మయ్యారని వెంటనే స్పందించిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ, పాకిస్తాన్ టెర్రరిస్టులు పాకిస్తాన్లో వారు పాతాళ లోకంలో ఏ తొర్రలోజాక్కున్న వదిలి పెట్టేది లేదని అన్న మాట ప్రకారం 25 గంటల్లోనే ఆపరేషన్ సింధూరం ఏర్పాటు చేసి వారిని మట్టి కరిపించారని మన భారత దేశ ఆర్మీ పవర్ , సత్తాను చూపించారని లిభారత దేశఆర్మీ తలుచుకుంటే ప్రపంచ చిత్రపటంలో పాకిస్తాన్ చిత్రపటం లేకుండా చేయగల సత్తా దమ్ము ఉందని, మా భారతదేశంలో ఉన్న ప్రజలందరము భారత ప్రభుత్వానికి భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని అవసరమైతే ప్రత్యక్ష పోరాటంలో కూడా ముందుంటామన్నారు సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కలెక్టరేట్ నుండి అమరవీరుల స్థూపం వరకు జరగబోయే భారీ సంఘీభావ ర్యాలీకి ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు, పెన్షనర్లు గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లు, మున్సిపల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఉద్యోగులు, డిఫెన్స్ విద్యార్థులు ఎన్ సీ సి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావ ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ హర్మేందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల అంతమే భారత్ లక్ష్యం

- ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదుల అంతానికి కఠిన, నిర్ణయాలు
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రముకలు జరిపిన దాడిలో 26 హిందూ పురుషులు ప్రాణాలు కోల్పోయారని , భార్యల కళ్ళముందే అతి కిరాతకంగా భర్తలను చంపి ఉగ్రవాదులు ఆడబిడ్డల నుదుటిన సింధూరాన్ని దూరం చేసి, మోడీకి చెప్పుకపోమన్న ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారతదేశం పంతంతో ఉందని, చెదిరిన సింధూరం సాక్షిగా ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రముకులకు, దాయాది దేశానికి భారత్ దీటుగా బదులిచ్చిన నేపథ్యంలో దేశంలో అందరి నోట "సెల్యూట్ టూ ఇండియన్ ఆర్మీ" అనే మాట వినిపిస్తుందని , ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు, ప్రపంచ దేశాలకు దేశశక్తిని చాటి చెప్పిన భారత త్రివిధ దళాల కు హ్యాట్సాఫ్ చెబుతూ ప్రతి భారతీయుడు గర్వంతో, ఆనందంతో ఉన్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రముకలు అత్యంత కిరాతకంగా జరిపిన కాల్పులతో ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకొని హత్య చేయడం వల్ల అనేకమంది స్త్రీలు వితంతువులుగా మిగిలిపోయి, సింధూరం ను కోల్పోయా రన్నారు. బాధిత మహిళలకు సాంఘిక న్యాయం చేసేలా, పసుపు కుంకుమలు కోల్పోయిన తల్లులకి న్యాయం చేయడానికి దేశ త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సింధూర్" బాధ్యతలను ఆడబిడ్డ లకే బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఆర్మీ, నేవీ లకు చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ ల నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్లోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేపట్టి, వందమంది ఉగ్రవాదులను హతమార్చారని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన దాయాది దేశ ఉగ్రము ఖలకు, అదే ఆడ బిడ్డలతో తగిన గుణపాఠం, బుద్ధి చెప్పారని, ఆపరేషన్ సింధూర్ కి నాయకత్వం వహించి భరతమాత నుదుటిన వీర విజయ తిలకం దిద్దిన వీర వనితలు , కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లకు యావత్ దేశం వందనాలు తెలియజేస్తుందనిచెప్పారు. త్రివిధదళాలకుపూర్తిస్వేచ్ఛనిచ్చిందన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ లతో ఇండియన్ ఆర్మీ సత్తా ఏంటో ప్రపంచానికి చూపెట్టిందన్నారు.

## టౌన్ డివిజన్ అధికారులతో కమిషనర్ గౌస్ ఆలం సమీక్ష



**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్):**
కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం శనివారం రోజున టూ టౌన్ పోలీస్ స్టేషన్లో టౌన్ డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, టౌన్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విసబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రార్థనా మందిరాలు, షాపింగ్ కాంప్లెక్సు, మార్కెట్ ప్రాంతాల వంటి రద్దీ ప్రదేశాల్లో విసబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు పెంచాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్ల వద్ద స్టాటిక్ పికెట్స్ తో పాటు పలుచోట్ల వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వేలిముద్రలు సేకరించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీసులతో పాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ ల సిబ్బంది కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ లను వినియోగించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే బస్టాండ్లు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును క్రమంగా పర్యవేక్షించాలని సూచించారు. నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ ఎలిమెంట్స్, మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ ద్వారా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువుల గురించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని ప్రజలకు సూచించాలని కోరారు. ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ వన్ టౌన్, సృజన్ రెడ్డి టూ టౌన్, జాన్ రెడ్డి త్రీ టౌన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మండే ఎండలతో జాగ్రత్త

**-వడ దెబ్బ పై ఉపాధి హామీ కూలీలకు అవగాహన**



**జమ్మికుంట, మే 10 (నినాదం న్యూస్):**
నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం చెరువు వద్ద పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వడ దెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఉపాధి హామీ కూలీలకు వ్యవసాయ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయం లో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని తెలిపినారు. ఎండ వేడిమికి డి హై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, తిరుమల , ఆశా కార్యకర్త సరిత మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## దేశప్రజలందరు ఐక్యంగా ఉండి జాతీయతను చాటాలి

- మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- నెల వేతనాన్ని ఇండియన్ ఆర్మీకి పంపించనున్నట్లు తెలిపిన గంగుల



**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్):**
శనివారం రోజున కరీంనగర్ పట్టణం లోని మార్కెట్ రోడ్డు లోగల వెంకటేశ్వర స్వామి ఆలయంలో వారు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భారత సైనికులకు మద్దతుగా కరీంనగర్ గోవిందపతి సేవా సంస్థ, మరియు శ్రీ సేవమార్గ సంస్థ,నగర కిట్టి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో వినూత్నంగా సింధూరంతో కూడిన చేతి ముద్రలను తెల్లటి వస్త్రంపై ఉంచి భారత ప్రభుత్వానికి పంపించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హజరై తన మద్దతు తెలిపారు. అనంతరం నగరవీధుల గుండా జాతీయ జెండాలను చేత భూని ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై , జై జవాన్, అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ,దాయాదీ దేశానికి వనుకు పుట్టేలా కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి గర్వకారణం అన్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా అందరు ఒక్కటై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఆర్మీ కి మద్దతు ఇవ్వాలని కోరారు. యుద్ధంలో వీరమరణం పొందిన తెలుగు బిడ్డ మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలని వారి బలిదానం వృధా పోదని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనతో తన యొక్క ఒక నెల వేతనాన్ని ఇండియన్ ఆర్మీకి పంపించనున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన చెక్కును త్వరలోనే జిల్లా కలెక్టర్ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు శ్రీ సేవమార్గ సంస్థ అధ్యక్షురాలు మునిపెల్లి ఫణిత, గోవింద పతి శ్రీవారి సేవా సంస్థ ఫౌండర్ చైర్మెన్ పాలవేడు శ్రీనివాస్, పడకంటి ఇందు, నకిరేకొమ్ముల పద్మ, సరళ,కిట్టి మహిళలు భాగ్య, సుమ, గోవింద పతి శ్రీవారి సేవకులు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే



**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునందుకొని తాను సైతం దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని అందజేసి తన గొప్ప మనసును చాటుకున్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు నా సెల్యూట్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నేను భారతీయు డను, నేను భారత సైన్యానికి మద్దతుగా నిలబడతానని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నిలబడవలసిన సమయం వచ్చిందన్నారు.సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు నా సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు.దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమ కర్తవ్యం గా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు విరాళం అందజేసినట్లు తెలిపారు.పహల్గంలో అమాయక ప్రజల ఉసురు తీసి విర్రవీగుతున్న ఉగ్రముకలు, వారిని భారతదేశం పైకి ఉసిగలిపిన పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియన్ ఆర్మీకి భారతదేశ పౌరులు మద్దతుగా నిలబడే సమయం. వచ్చిందన్నారు.చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.

## అల్ఫోర్స్‌లో ముగిసిన ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు




**కరీంనగర్, మే 10(నినాదం న్యూస్):**
కరీంనగర్ జిల్లా రథసారథి పరిపాలన అధికారి పామెల సత్పతి, ఐఏఎస్, కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్, కరీంనగర్ సారథ్యంలో కరీంనగర్ జిల్లాలో విద్యార్థులకు అనేక కార్యక్రమాలను రూపొందించడం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అద్భుతమైన అవకాశమని ఈ అవకాశాలను విద్యార్థులందరు. సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉత్తమంగా ఉండాలని సిహెచ్.వీఎస్ జనార్ధనా రావు , జిల్లా విద్యాధికారి, కరీంనగర్, వేణు , మండల విద్యాధికారి, రామడుగు, అశోక్ రెడ్డి , ఒలంపియాడ్ సమన్వయకర్త, తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం అధ్యక్షులు మనోహర్ రెడ్డి , అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కరీంనగర్ జిల్లా విద్యాశాఖ, అల్ఫోర్స్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలో అగ్రగామిగా ఉండటమే కాకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఇతరులపై పైచేయి సాధించాలని తెలిపారు. ఈ క్రమంలో గణితం, సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించి అనేక కొత్త విషయాలను రూపొందించి విజయాలను మెరుగుపరచుకొని అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించడం చాలా శుభపరిణామని ముఖ్యంగా నరేందర్ రెడ్డి విద్యార్థుల సౌకర్యార్థమై అనేక కార్యక్రమాలను నిర్వహించడం సమాజానికి దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.జిల్లా కలెక్టర్ నిరంత పర్యవేక్షణ వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని రంగాలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశాలను విద్యార్థులందరూ ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించి కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రోత్సాహాన్ని కలిగించి విజయం వైపు పయనించే విధంగా తీర్చిదిద్దాలని చెప్పారు..అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సౌకర్యార్థమై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు, వారి చేపడుతున్న పలు కార్యక్రమాలకు ఆకర్షితులై అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యను అందించడమే లక్ష్యంగా గత రెండు నెలల పైగా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇప్పించడం జరిగినదని మరియు నేటి వారికి పరీక్ష నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత సైనికుల సంక్షేమం కోసం శివాలయంలో ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, మే 10 (నినాదం న్యూస్):**
భారత సైనికులకు మద్దతుగా వారి క్షేమం కొరకు ఈనెల 12 న సోమవారం రోజున జమ్మికుంట పట్టణంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం( బొమ్మల గుడి )శివాలయంలో ఉదయం 9:00 గంటలకు అన్నపూర్ణ సేవా సమితి వారు, భక్తుల ఆధ్వర్యంలో 108 లీటర్ల పాలతో 108 కొబ్బరికాయల తో విశేష అభిషేకం కోటి జపము మహా మృత్యుంజయ జపము ప్రారంభము అవుతుందని అన్నపూర్ణ సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో భారత సైనికులు విజయం సాధించాలని ఆ పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని దీనికి భారీ ఎత్తున పట్టణ ప్రజల తరలివచ్చి మన సైనికులకు అండగా నిలవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక చేయూత




**మల్హార్ మే 10 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం మల్లారం గ్రామంలో శనివారం రోజున నాయన్ బ్రహ్మ ,బొమ్మ కంటి మధుకర్ బర్త్డే సందర్భంగా అమ్మ పరివార్ ఆశ్రమం చిల్డ్రన్ కు రైసు బ్యాగు ఫ్రూట్స్ బ్రెడ్ కూరగాయలు మరియు పిల్లల కు చికెన్ తో పిల్లలు కడుపు నిండ తిండి పెట్టి పిల్లల అందరికీ హెయిర్ కటింగ్ చేసి మానవత్వం చాటుకున్నాడు అంతేకాక మనం కూడా బర్త్డేలకు చాలా డబ్బులు ఖర్చు చేస్తాం అందులో కొంతైనా ఇలాంటి అనాథ పిల్లలకు ఎంతో కొంత ఆర్థిక సాయం చేస్తే మంచిదన్నారు.

## ఆర్మీ జవాన్లకు సంఘీభావ ర్యాలీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 10(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పిఎం గ్రౌండ్ లో శనివారం ఉదయం వాకింగ్ చేస్తున్న వాకర్స్ అందరూ ఆర్మీ జవాన్లకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. భారతదేశం పాకిస్తాన్ మధ్య జరుగుతున్న మెరుపు దాడికి అమరుడైన మురళి నాయక్ కు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ముంజం ఆనంద్ కుమార్, ములకల సుభాష్, బోడేకర్ రాము, మధుకర్, రమేష్, శ్రీనివాస్, రామచందర్, తాజ్ మోయిన్ పాల్గొన్నారు.

## ప్రజల రక్షణకే జిల్లా పోలీసులు

- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు
- ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



**ఆసిఫాబాద్ నియోజవర్గం ,మే 10 ( నినాదం న్యూస్):**
ప్రజల రక్షణకే పోలీస్ శాఖ పని చేస్తోందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో పోలీస్ నిఘా పెంచినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రధాన బస్టాండ్ లు. రైల్వే స్టేషన్. రహదారుల్లో రద్దీ ప్రాంతాలలో బాంబు స్క్వాడ్. డాగ్ స్క్వాడ్ టీమ్ ప్రత్యేక బలగాలతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని.ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తూ అనుమానస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి. దేశ భద్రత. సున్నితమైన అంశాలపై పోస్ట్ చేసే ముందు జాగ్రత వహించాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

నినాదం అవని 10

# రెడ్ రైస్‌తో ప్రయోజనాలెన్నో..



దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు తగ్గేందుకు..**

రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

**షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..**

ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**వాపులు, నొప్పులు తగ్గేందుకు..**

రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.



# ఈ పండ్లను అంత తేలిగ్గా తీసిపారేయకండి

- **వీటితో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..**

ఆరోగ్యంగా ఉండేందుకు గాను తరచూ పండ్లను తినాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. పండ్లను తరచుగానే కాక రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని వైద్య నిపుణులు కూడా సూచిస్తుంటారు. అయితే మనకు సీజన్ల వారిగా లభించే పండ్లు మాత్రమే కాకుండా ఏడాది పొడవునా లభించే పండ్లు కూడా అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ప్లమ్స్ (%ూశ్రీబఎం%) కూడా ఒకటి. ఇవి చూసేందుకు పర్పుల్ రంగులో ఉంటాయి. నలుపు రంగులో ఉండే ప్లమ్స్ కూడా మనకు లభిస్తాయి. ఒకప్పుడు ఈ పండ్లు కేవలం సూపర్ మార్కెట్లలోనే లభించేవి. కానీ ఇప్పుడు దాదాపుగా చాలా వరకు ఫ్రూట్ స్టాల్స్‌లోనూ ఈ పండ్లను విక్రయిస్తున్నారు. వీటి ధర కాస్త ఎక్కువే. కానీ ఈ పండ్లు అందించే ప్రయోజనాలు మాత్రం అమోఘమనే చెప్పాలి.

**క్యాన్సర్ రాకుండా..**

ప్లమ్స్ పండ్లలో పాలిఫినాల్స్, ఆంథో సయనిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలకు నష్టం జరగకుండా చూసుకోవచ్చు. క్యాన్సర్, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. వృద్ధాప్యంలో చాలా మంది అల్జీమర్స్ బారిన పడుతుంటారు. కానీ ప్లమ్స్‌ను తినడం వల్ల ఈ సమస్య రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. అలాగే ప్లమ్స్ లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని తగ్గించేందుకు సహాయ పడుతుంది. కొలెస్ట్రాల్ కరిగేలా చేస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.



**జీర్ణ సమస్యలకు..** ప్లమ్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. రోజూ రాత్రి పూట ఒక ప్లమ్‌ను తింటే మరుసటి రోజు సుఖంగా విరేచనం అవుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారాన్ని శరీరం సులభంగా జీర్ణం చేస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇక ప్లమ్స్ రుచికి కాస్త పుల్లగా, తియ్యగా ఉంటాయి. అయినప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. పైగా ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ప్లమ్స్‌లో మన ఎముకలను ఆరోగ్యంగా ఉంచే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ కె, ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం ఈ పండ్లలో అధికంగా ఉంటాయి. కనుక రోజూ ఈ పండ్లను తింటే ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలతో బాధపడుతున్నవారు ఈ పండ్లను తింటే త్వరగా ఎముకలు అతుక్కునేలా చేయవచ్చు.

**చర్మ సంరక్షణకు..** ప్లమ్స్‌లో ఉండే పాలిఫినాల్స్ న్యూరో ప్రొటెక్టివ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఇవి జ్ఞాపకశక్తిని మెరుగు పరుస్తాయి. ఏకాగ్రత పెరిగేలా చేస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా మారి ఉత్తేజంగా పనిచేస్తుంది. బద్ధకం పోతుంది. ఏ పనినైనా చురుగ్గా పూర్తి చేస్తారు. ప్లమ్స్‌లో విటమిన్లు సి, ఇ ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. సూర్య కిరణాలతోపాటు ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

# ఐస్‌తో నైస్‌గా..

ఎండల్లో ఎక్కువగా తిరిగితే.. చర్మం తేమను కోల్పోతుంది. ముఖమంతా వాడిపోయి.. అంద విహీనంగా మారుతుంది. మళ్లీ ముఖవర్చస్సును పెంచడంలో 'ఐస్ థెరపీ' సమర్థంగా పనిచేస్తుంది. రూపాయి ఖర్చులేకుండా ఇంట్లోని ఫ్రిజ్‌లో తయారయ్యే ఐస్ క్యూబ్.. మిమ్మల్ని నైస్‌గా మార్చేస్తుంది. ఐస్ క్యూబ్‌ను మెత్తటి వస్త్రంలో చుట్టి, ముఖంపై సున్నితంగా మర్దనా చేసుకోవడమే.. ఐస్ థెరపీ. చర్మం రకాన్ని బట్టి రెండుమూడు నిమిషాలపాటు మర్దనా చేసుకోవాలి. ముఖ్యంగా, అందం కోసం టీ-జోన్ (నుదురు, ముక్కు, గడ్డం) ప్రాంతంలో సున్నితంగా మసాజ్ చేస్తే చాలు. ఈ చిన్న టెక్నిక్.. ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. ఐస్ థెరపీ.. చర్మానికి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాంతో చర్మం కాంతిమంతంగా, ఆరోగ్యంగా తయారవుతుంది. నిద్రలేమి, ఎండలో తిరగడం వల్ల కళ్ల కింద వాపు కనిపిస్తుంది. ఇలాంటి సందర్భాల్లో 5 నుంచి 10 నిమిషాల పాటు కళ్ల కింద సున్నితంగా ఐస్ థెరపీ చేయాలి. రక్త ప్రసరణ మెరుగుపడి.. కంటి కింద వాపు, నల్లటి వలయాలు తగ్గుతాయి. కళ్లు అందంగా కనిపిస్తాయి. ఐస్ థెరపీతో చర్మంలోని రక్తనాళాలు సంకోచించి.. చర్మం బిగుతుగా మారుతుంది. చర్మ రంధ్రాలు కూడా చిన్నగా కనిపిస్తాయి. దాంతో ముఖంలో కాంతి పెరుగుతుంది. చెమటతో మొటిమలు వస్తాయి. ఇలాంటి సందర్భాల్లో మొటిమలపై 10 నుంచి 15 నిమిషాలు ఐస్ థెరపీ చేయాలి. దీనివల్ల రక్తనాళాలు సంకోచిస్తాయి. వాపు, ఎరుపును తగ్గిస్తాయి. మొటిమలు పూర్తిగా తొలగకపోయినా.. దాని పరిమాణం తగ్గిపోతుంది. ఐస్ థెరపీతో చర్మంలో కొలాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా చర్మం మరింత బిగుతుగా తయారై.. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం మరింత సున్నితంగా ఉంటే.. ఎండలకు ఎర్రగా కందిపోతుంది. కొందరిలో మంట కూడా కలిగిస్తుంది. ఐస్ థెరపీతో ఈ సమస్యకు ఇట్టే చెక్ పడుతుంది. కందిపోయి మంట కలిగించే చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది.


**జాగ్రత్తలు..**

అనేక ప్రయోజనాలు అందించే ఐస్ థెరపీని ఇంట్లోనే ఈజీగా చేసుకోవచ్చు. అయితే, సరైన జాగ్రత్తలు పాటించడం మాత్రం తప్పనిసరి. కొన్ని సందర్భాల్లో ఐస్ క్యూబ్స్ చర్మానికి హాని కలిగించవచ్చు.






# NINADAM MARKET



## ఆ ఎఫ్‌డీ స్కీమ్‌లో పెట్టుబడితో నమ్మలేని రాబడి..



భారతదేశంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్న నమ్మకంతో చాలా మంది ప్రజలు తమ సొమ్మును బ్యాంకు ఖాతాల్లోనే ఉంచుకుంటున్నారు. అయితే ఇటీవల కాలంలో బ్యాంకులు పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లు తగ్గిస్తున్నాయి. పోనీ ఆ సొమ్మును పూర్తి స్థాయి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేద్దామనుకుంటే లిక్విడిటీ సమస్య వస్తుంది. ఇలా ఆలోచించే వారికి స్వీప్ ఇన్ ఎఫ్‌డీలు మంచి ఎంపికగా మారాయి. ఈ నేపథ్యంలో స్వీప్ ఇన్ ఎఫ్‌డీల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పొదుపు ఖాతాలు ఉన్న వినియోగదారులకు అధిక వడ్డీ కావాలని అనుకునేవారికి స్వీప్-ఇన్ ఎఫ్‌డీ మంచి ఎంపికగా ఉంటాయి. సాధారణ పొదుపు ఖాతా కంటే సాపేక్షంగా అధిక వడ్డీ రేటును పొందడానికి ఖాతాలో నిర్ణీత సొమ్ము ఉంటే ఆటోమెటిక్‌గా ఎఫ్‌డీ ఖాతాకు బదిలీ అవుతుంది. మీ పొదుపు ఖాతాను స్థిర డిపాజిట్ సౌకర్యంతో అనుసంధానించడం ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. అలాగే మీ ఖాతాలో నిర్ణీత సొమ్ము కంటే తక్కువ సొమ్ము ఉంటే మీ ఎఫ్‌డీ ఖాతా నుంచి స్వీప్-ఇన్ సౌకర్యం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ నుంచి స్వయంచాలకంగా పొదుపు ఖాతాకు జమ అవుతాయి. ఈ సమయంలో మిగిలిన డిపాజిట్‌పై అధిక వడ్డీ రేట్లను పొందవచ్చు.

**స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ఎలా తెరవాలి?**

ఒక వ్యక్తి కొత్త పొదుపు ఖాతాను తెరిచే సమయంలో లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్, కస్టమర్ కేర్ లేదా బ్యాంక్ బ్రాంచ్ ద్వారా అభ్యర్థించడం ద్వారా స్వీప్-ఇన్ డిపాజిట్ ఖాతాను ఎంచుకోవచ్చు. స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఎంచుకునే ముందు తరచుగా జరిగే లావాదేవీలు లేదా ఉపయోగించని నిధులను నివారించడానికి నిధులను స్థిర డిపాజిట్లలోకి పంపే థ్రెషోల్డ్ పరిమితిని జాగ్రత్తగా నిర్ణయించాలి. అయితే స్వీప్ ఇన్ ఎఫ్‌డీల విషయంలో ముందస్తు ఉపసంహరణ నియమాలు తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అలాగే లింక్డ్ డిపాజిట్ల కాలపరిమితిని అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. అలాగే స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నందుకు కొన్ని బ్యాంకులు ఛార్జీలు విధించవచ్చు. అలాగే కనీస బ్యాలెన్స్ అవసరాలను కలిగి ఉండవచ్చని డిపాజిటర్లు గమనించాలని నిపుణులు చెబుతున్నారు.

**ఖాతాదారుడికి లాభం ఇలా**

ఒక ఖాతాదారుడు తన పొదుపు ఖాతాలో రూ. 5 లక్షలు జమ చేస్తే కనీస సగటు బ్యాలెన్స్ రూ. 25,000 ఉందని అనుకుందాం. అతను తన పొదుపు ఖాతాపై సంవత్సరానికి 2.75% వడ్డీని పొందుతాడు. ఆటో-స్వీప్ ఫిక్స్‌డ్ డిపాజిట్ సౌకర్యం కోసం అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ రేటు 5.5 శాతంగా ఉంటుంది. ఆటో స్వీప్-ఇన్ సౌకర్యం లేకుండా సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీని మనం లెక్కిస్తే వచ్చే వడ్డీ రూ. 13,750 అవుతుంది. అయితే ఖాతాదారుడు ఆటో స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఎంచుకున్నప్పుడు అతని పొదుపు ఖాతాలో రూ. 25,000 ఉంటుంది. అలాగే రూ. 4.75 లక్షలు స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు బదిలీ అవుతాయి. అప్పుడు ఖాతాదారుడికి పొదుపు ఖాతా ద్వారా రూ.687.50 వడ్డీ, అలాగే ఆటో స్వీప్-ఇన్ సౌకర్యంతో వచ్చిన మొత్తం ద్వారా వడ్డీ రూ. 26,812.50 వడ్డీ పొందవచ్చు.

## పాత పన్ను విధానం నుంచి కొత్త విధానానికి మారాలా

**నిపుణులు సూచనలు ఇవే..!**

భారతదేశంలో నిర్ణీత ఆదాయం దాటిన తర్వాత ఆదాయపు పన్ను చెల్లించడం అనేది పౌరులకు తప్పనిసరి. ప్రస్తుతం ఆదాయపు పన్ను దాఖలు సీజన్ వచ్చేసింది. ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులు, వారి యజమాని నుండి ఫారం 16 తో ప్రారంభించి అవసరమైన పత్రాలను సేకరించాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మీ ఆదాయం మరియు తగ్గింపులను సమీక్షించేటప్పుడు పాత పన్ను విధానం లేదా కొత్త పన్ను విధానం ఎక్కువ పొదుపును పొందవచ్చో? సమీక్షించాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో ఆదాయపు పన్ను రిటర్న్ ఫారం డిఫాల్ట్‌గా కొత్త విధానానికి వర్తిస్తుంది. అయితే పన్ను చెల్లింపుదారుల సెక్షన్ 115 బీఏసీ ద్వారా మళ్లీ పాత విధానాన్ని ఎంచుకునే సౌలభ్యం ఉంటుంది. ఈ మేరకు ఆదాయపు పన్ను మార్గదర్శకాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. జీతం పొందే పన్ను చెల్లింపుదారులు తమ పన్ను రిటర్న్‌ను దాఖలు చేసేటప్పుడు పాత లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. ఒకవేళ మీ మీ యజమాని పాత పథకంపై పన్ను తగ్గించిన మీరు మీ రిటర్న్‌ను దాఖలు చేసే సమయంలో కొత్త విధానాన్ని పొందే అవకాశం మీకు ఉంటుంది. అలాగే పాత పథకం నుంచి పన్నును తగ్గించుకునే అవకాశం కూడా మీకు ఉంటుంది. కొత్త పన్ను విధానం



నుంచి పాత పన్ను విధానంలోకి మారాలంటే మీరు కచ్చితంగా గడువు తేదీకి లేదా అంతకు ముందు మీ ఐటీఆర్ దాఖలు చేస్తేనే పాత పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. మీరు గడువును కోల్పోయి ఆల స్యంగా రిటర్న్ దాఖలు చేస్తే, ఆదాయపు పన్ను పోర్టల్ పాత పన్ను విధానాన్ని ఎంచుకోవడానికి మిమ్మల్ని అనుమతించదు. అప్పుడు మీ ఐటీఆర్ డిఫాల్ట్ కొత్త పన్ను విధానం కింద ప్రాసెస్ చేయబడుతుంది. సెక్షన్ 115 బీఏసీ అనేది ఆదాయపు పన్ను చట్టంకొత్త పన్ను విధానం కింద పన్ను స్లాబ్లు, నిబంధనలతో వ్యవహరిస్తుంది. ఈ నిబంధన ద్వారా తక్కువ పన్ను రేట్లను అందిస్తుంది. మీ ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే తేదీ మీరు పన్ను చెల్లింపుదారుల రకాన్ని బట్టి మారుతుంది. ఆడిట్ చేయాల్సిన అవసరం లేని ఖాతాలు లేని సాధారణ వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌లు, ఏఓపీలు, బీఓఐల కోసం, ఐటీఆర్ దాఖలు చేయడానికి గడువు తేదీ జూలై 31గా ఉంది. ఖాతాలను ఆడిట్ చేయాల్సిన సంస్థలు, కంపెనీలు అక్టోబర్ 31 లోపు తమ ఐటీఆర్‌ను దాఖలు చేయాలి. సెక్షన్ 92ఈ కింద ఉన్నవారికి నవంబర్ 30 వరకు సమయం ఉంటుంది. మీరు ఈ గడువు తేదీలోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయకపోతే మీరు డిసెంబర్ 31 లోపు ఆలస్యమైన లేదా సవరించిన ఐటీఆర్ సమర్పించవచ్చు. అలాగే సంబంధిత అసెస్మెంట్ సంవత్సరం ముగిసినప్పటి నుంచి నాలుగో సంవత్సరం మార్చి 31 వరకు సవరించిన రిటర్న్‌ను సమర్పించవచ్చు.

## ఎక్కువ క్రెడిట్ కార్డులు ఉంటే సిబిల్ స్కోర్ పెరుగుతుందా

నేటి డిజిటల్ యుగంలో దాదాపు ప్రతి ఒక్కరి దగ్గర కనీసం ఒక క్రెడిట్ కార్డు ఉండటం సర్వసా ధారణమైపోయింది. షాపింగ్ నుండి బిల్లులు చెల్లించడం వరకు అనేక లావాదేవీలకు ప్రజలు క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తారు. కొంతమందికి ఒకే కార్డు ఉంటుంది. మరికొందరికి వారి వాలెట్‌లో 3-4 లేదా అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటాయి. ఇక్కడే ఒక పెద్ద అపోహ మొదలవుతుంది. ఎక్కువ కార్డులు ఉంటే క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉంటుంది అని.

**మరిన్ని కార్డులు నిజంగా స్కోర్‌లను మెరుగుపరుస్తాయా**

ఎక్కువ క్రెడిట్ కార్డులు కలిగి ఉండటం కొంతవరకు ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ వాటి సంఖ్య మాత్రమే సరిపోదు. మీరు ఆ కార్డులను ఎలా ఉపయోగిస్తున్నారు. వాటిని నిర్వహించడంలో మీరు ఎంత క్రమశిక్షణతో ఉన్నారనేది నిజంగా ముఖ్యం.

**మరిన్ని కార్డుల ప్రయోజనాలు:**



1. క్రెడిట్ వినియోగాన్ని తక్కువగా ఉంచడంలో సహాయపడుతుంది: మీకు ఎక్కువ కార్డులు ఉండి, ప్రతిదానిపై తక్కువ ఉపయోగిస్తే, మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తి తక్కువగా ఉంటుంది. ఈ నిష్పత్తి ఎంత తక్కువగా ఉంటే, మీ స్కోరు అంత సురక్షితంగా పరిగణిస్తారు.
2. విభిన్న ఆఫర్ల నుండి ప్రయోజనం పొందండి: ప్రతి కార్డ్ విభిన్న ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్‌లను అందిస్తుంది. తెలివిగా ఉపయోగిస్తే, అది ఆర్థిక ప్రయోజనాలను తెస్తుంది.

**చాలా కార్డుల వల్ల కలిగే నష్టాలు:**

1. కఠినమైన విచారణ ప్రభావం: ప్రతి కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు బ్యాంక్ మీ క్రెడిట్ ప్రొఫైల్‌పై 'కఠినమైన తనిఖీ' చేస్తుంది. దీని వలన స్కోరులో తాత్కాలిక తగ్గదల సంభవించవచ్చు.
2. ఖాతా వయస్సు తగ్గడం: మరిన్ని కొత్త కార్డులను తీసుకోవడం వల్ల మీ క్రెడిట్ ఖాతా సగటు వయస్సు తగ్గుతుంది. ఇది మీ స్కోర్‌పై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.
3. చెల్లింపు మర్చిపోయే ప్రమాదం: ప్రతి కార్డుకు వేరే గడువు తేదీ ఉంటుంది. అన్ని తేదీలను గుర్తుంచుకోవడం కష్టం. మీరు వాటిని మిస్ అయితే, ఆలస్య చెల్లింపులు మీ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి.
4. ఖర్చు పెరిగే అవకాశం: మరిన్ని కార్డులు అంటే పరిమితులు ఎక్కువగా ఉంటాయి. తరచుగా అనవసరమైన ఖర్చు అని అర్థం.

## ఛార్జింగ్ లేకుండా 50 సంవత్సరాలు పని చేసే బ్యాటరీ..



ఈ బ్యాటరీని బీజింగ్‌కు చెందిన బీటావోల్ట్ అనే స్టార్టప్ సృష్టించింది. ఇది ఒక న్యూక్లియర్ బ్యాటరీ. "న్యూక్లియర్" అనే పదాన్ని వినగానే ఒక భారీ పరికరం గుర్తుకు రావచ్చు. కానీ ఈ బ్యాటరీ నాణెం అంత చిన్నది. ఇంత కాలం నిరంతర విద్యుత్తును అందించగల ప్రపంచంలోనే.. స్మార్ట్‌ఫోన్‌లు, డ్రోన్‌లు లేదా సెన్సార్‌లను ఉపయోగిస్తున్నప్పుడు మీకు అతిపెద్ద ఇబ్బందిగా అనిపించేది ఏమిటి? ఛార్జింగ్! నేటి కాలంలో తరచుగా ఛార్జ్ చేయాల్సిన బ్యాటరీలు ఒక సాధారణ సమస్యగా మారాయి. కానీ ఇప్పుడు చైనాలోని ఒక స్టార్టప్ ఈ సమస్యకు ఒక గొప్ప పరిష్కారాన్ని కనుగొంది. ఈ కంపెనీ ఛార్జింగ్ లేకుండా 50 సంవత్సరాలు పనిచేస్తుందని చెప్పుకునే బ్యాటరీని అభివృద్ధి చేసింది.

**ఈ గరిష్ట బ్యాటరీ ఎంత?**

ఈ బ్యాటరీని బీజింగ్‌కు చెందిన బీటావోల్ట్ అనే స్టార్టప్ సృష్టించింది. ఇది ఒక న్యూక్లియర్ బ్యాటరీ. "న్యూక్లియర్" అనే పదాన్ని వినగానే ఒక భారీ పరికరం గుర్తుకు రావచ్చు. కానీ ఈ బ్యాటరీ నాణెం అంత చిన్నది. ఇంత కాలం నిరంతర విద్యుత్తును అందించగల ప్రపంచంలోనే మొట్టమొదటి బ్యాటరీ ఇదేనని బీటావోల్ట్ అన్నారు. దీనికి ఎటువంటి నిర్వహణ లేదా తరచుగా ఛార్జింగ్ అవసరం లేదు. అందుకే ఇది చాలా మన్నికైనది, నమ్మదగినదిగా పరిగణిస్తారు. ఈ బ్యాటరీని ప్రస్తుతం ప్రధానంగా ఏరోస్పేస్, %ూ×% పరికరాలు, వైద్య పరికరాలు, మైక్రో-రోబోట్‌లు, సెన్సార్‌లలో ఉపయోగించేందుకు పరిశీలిస్తున్నారు. పరికరాన్ని ఎక్కువసేపు ఆపరేట్ చేయడానికి నిరంతర విద్యుత్ సరఫరా అవసరమయ్యే అన్ని ప్రాంతాలలో ఈ బ్యాటరీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**మీరు దీన్ని మీ స్మార్ట్‌ఫోన్‌లో ఎప్పుడు ఉపయోగిస్తారు**

ఈ బ్యాటరీ ప్రస్తుతం ప్రధానంగా పారిశ్రామిక అవసరాల కోసం ఉత్పత్తి చేయబడుతున్నప్పటికీ, భవిష్యత్తులో ఇది స్మార్ట్‌ఫోన్‌లకు కూడా ఉపయోగించబడుతుందని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. బీటావోల్ట్ దీనిపై పని చేస్తోంది.

## వల్లూరి ప్రభాకర్ సేవలు మరువలేనివి

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని మే 10( నినాదం న్యూస్):**
ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా మంథని ఫీల్డ్ చైర్మన్ గా, సువార్త సహవాస సంఘాల కోశాధికారిగా, తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులుగా వివిధ క్రైస్తవ సంఘాలకు నాయకత్వం వహిస్తూ క్రైస్తవ సమాజానికి వల్లూరి ప్రభాకర్ అందించిన సేవలు మరువలేనివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఆకస్మిక మృతి చెందిన సీయోను చర్చి పాస్టర్ వల్లూరి ప్రభాకర్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. శనివారం వల్లూరి ప్రభాకర్ జ్ఞాపకార్థ కూడికకు ఆయన హాజరై నివాళులు అర్పించారు. పాస్టర్ వల్లూరి ప్రభాకర్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమన్నారు. అనంతరం ప్రబాకర్ సతీమణి దయామణి, కూతురు ప్రజ్వల సునయన, అల్లుడు అభిషేక్ ను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, ప్రేమకుమార్, ప్రసాద్, పాస్టర్లు మహేష్, రాజేష్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు
- మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



**సుల్తానాబాద్, మే 10(నినాదం న్యూస్):**
నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రబెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు.శనివారం సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని రైస్ మిల్ అసోసియేషన్ కెనాల్ వ ద్ద మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ముద్రించిన పోస్టర్ ను మండల సిఐటి యు కన్వీనర్ తాండ్ర అంజయ్య తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేం ద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానా లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు .కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపా యలు చెల్లించాలని, యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని ఆయ న అన్నారు. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ గుమాస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, లా రీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పోగుల తిరు పతి, రైస్ మిల్ ఆపరేటర్స్ పూసాల సంపత్, వీర గోని కిరణ్ గౌడ్, కొల్లూరి రాజు, అనిల్, విలాస్, మ హేష్, రాజయ్య, ప్రశాంత్, సతీష్, రమేష్, సత్యం, బాలు ప్రేమ్,బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### -రీజనల్ కోఆర్డినేటర్ డిఎస్ వెంకన్న



**మంథని మే 10( నినాదం న్యూస్):**
ఇంటర్ 2025-26 విద్యా సంవత్సరం లో ప్రవేశాలకు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఎస్టీ బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రీజినల్ కోఆర్డినేటర్, డిప్యూటీ సెక్రటరీ డీ.ఎస్.వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు), సిరిసిల్ల, ఎస్టీ గురుకుల జూనియర్ కళాశాల (బాలిక లు), మానాల (వేములవాడ), ఎస్టీ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు), అక్కన్నపేట (హుస్నాబాద్), ఎస్టీ గురుకుల జూనియర్ కళాశాల మంథనిలో సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సె లింగ్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినిలు తెలంగాణ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు), సిరిసిల్ల (ఇందిరమ్మ కాలనీ) సారంపల్లిలో మే 16న నిర్వహించే కౌన్సెలింగ్ హాజరు కావాలని కోరారు. 10వ తరగతి ఉత్తీర్ణులైనా విద్యార్థినిలు అన్నీ ఒరిజి నల్ ధృవీకరణ పత్రాలతో పాటు, ఒక సెట్ జిరాక్స్ తీసుకొని వచ్చి అడ్మిషన్లు పొందవచ్చని కోరారు. వివరాలకు ఫోన్ నంబర్ 83339 25362ను సంప్రదించాలన్నారు.

## తాడిచెట్టు పై నుంచి పడ్డ గీత కార్మికుడు



**ధర్మారం మే 10 (నినాదం న్యూస్.) :**
మండలంలోని దొంగ తుర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పంతంగి శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికుడు సాయంత్రం వేళ కల్లు గీయయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టుపైనుండి కిందపడి తీవ్రగాయాల కాగా ఆయనను వెంటనే స్థానికులు హుటాహుటిన పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించగా వైద్యుల సూచన మేరకు కరీంనగర్ ఆసుపత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

### -రైతులకు గుండె ధైర్యం ఇచ్చిన అడ్లూరి



**ధర్మారం మే 10 (నినాదం న్యూస్) :**
మండలంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షంతో రైతులకు అపారనాష్టాన్ని మిగులుస్తుంది. ఈరోజు కురిసిన అకాల వర్షానికి మార్కెట్ లో పోయిన వారి ధాన్యం మొత్తం తడిసి పోగా విషయం తెలుసు కొని హుటాహుటిన వరి ధాన్యాన్ని పరిశీలించారు ధర్మపురి ఎమ్మెల్యే అడ్డూరి లక్ష్మణ్ కుమార్, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు మరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొంటుందని రైతులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# మేమున్నాం... దేశం కోసం పోరాటం చేయాలే

- పార్టీలు కులాలుగా విడిపోయినా దేశం కోసం మేమంతా ఒక్కటే
- తీవ్రవాదులను మట్టుపెట్టి దేశ ఔన్నత్యాన్ని చాటుతున్నరు
- సైనికుల పోరాట స్ఫూర్తి సైన్యంలో చేరాలనే బావన కల్గిస్తోంది
- సంఘీబావ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని మే 10 (నినాదం న్యూస్):**
బారత దేశ ఔన్నత్యం చాటుతూ, పౌరుషాన్ని చూపుతూ పాకిస్తాన్ తీవ్రవాదులపై మట్టుపెడుతున్న వీర సైనికులకు మేమున్నామని, దేశం కోసం పోరాటం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం భారత జవాన్లకు సంఘీభావంగా మంథని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే చౌక్ నుంచి చాకలి ఐలమ్మ చౌక్ మీదిగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో విభిన్నమైన మతాలు కులాలు బాషలు ఉన్నాఈ దేశం మట్టి గొప్పతనాన్ని చాటుతూ ప్రతి పౌరుడు హింసలేకుండా అహింసామార్గంలో జీవిస్తుంటే పాకిస్తాన్‌లోని తీవ్రవాదులు హింసామార్గాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. పాకిస్తాన్ తీవ్రవాదులకు ఆశ్రయంగా మారిందని, అక్కడ స్థావరాలకు అడ్డగా ఏర్పాటు చేసుకుని దేశాన్ని ప్రపంచాన్ని ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అయితే ఏప్రిల్ 22న జరిగిన సంఘటనకు ధీటుగా దేశ సైనికులు తీవ్రవాదులను మట్టుబెట్టారని, ఈ దాడిలో సామాన్యులకు, దేశ సంపదకు ఎలాంటి నష్టం జరుగకుండా చూశారన్నారు. దేశంలో పార్టీలు కులాలుగా విడిపోయినా దేశ సంఘటితం, పటిష్టత కోసం ఏకతాటిపైకి వస్తామని ఈనాడు మూలమూలల నుంచి ప్రజలు సందేశం ఇస్తున్నారని అన్నారు. దేశంలోని ప్రజలంతా ఏకతాటిపై ఉన్నారంటూ ఈనాడు మంథనిలో సైతం అన్ని వర్గాలప్రజలు వ్యాపారులు తమ వ్యాపార సముదాయాలను మూసివేసి సైనికులకు సంఘీబావం తెలుపారని ఆయన అన్నారు. ప్రజల సంఘీబావాన్ని సైనికులు స్వీకరిస్తూ బార్డర్‌లో తీవ్రవాదుల కుట్రలను తిప్పి కొడుతున్నారని, వారి పోరాట స్ఫూర్తితో మనం కూడా సైన్యంలో ఎందుకు చేరకూడదనే బావన ప్రతి ఒక్కరిలో కల్గుతోందన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు తమ బార్యాపిల్లలను, సమాజాన్ని వదిలి కాపలాగా ఉండటంతోనే ఈనాడు మనం సంతోషంగా ఉంటున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మనకు రక్షణగా ఉండే సైనికులకు ఎన్ని విధాలుగా సంఘీబావం తెలిపినా తక్కువేనని ఆయన అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్‌లోని తీవ్రవాద స్థావరాలను అంతం చేసే వరకు దేశ సైనికులు పోరాటం కొనసాగించాలని ఆయన అన్నారు. అనంతరం పాకిస్తాన్ తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన తెలుగు బిడ్డ మురళీధర్ నాయక్‌తో పాటు పహల్గాంలో తీవ్రవాదులు హతమార్చిన టూరిస్టులకు ఆయన ఈ సందర్బంగా ఘన నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

### భూ నిర్వాసితులకు అర్హత ఆధారంగా

# నష్ట పరిహారం అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, మే 10 (నినాదం న్యూస్):**
జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన నష్ట పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆయన వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ రోజు పలు సేవా కార్యక్రమాలు



**ధర్మారం మే 10 (నినాదం న్యూస్)**
కొలుముల స్వర్ణలత దామోదర్ యాదవ్ పెళ్లిరోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని కిల వనపర్తి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు ఆ దంపతుల పేరు మీద హోమా అర్చన కార్యక్రమాలు ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో పురోహితుడు శ్రీనివాస్ నిర్వహించారు. ధర్మారం జూలపల్లి మండలాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మారం మండల కేంద్రంలో మజ్జిగ ప్యాకెట్లు చిరు వ్యాపారులకు గొడుగులు విద్యార్థికి సైకిల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ చేతుల మీదుగా అందించారు. కిలవనపర్తి గ్రామానికి చెందిన భూతగడ్డ వసంత ఇటీవల చనిపోగా వారి పిల్లలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నరసింహ స్వామి ఆలయ చైర్మన్ సంతోష్ మరియు డైరెక్టర్ ఆధ్వర్యంలో ఆలయంలో దంపతుల పేరు మీద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దొంగ తుర్తీ చింతల పావని రాజేశం కూతురు వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు నరసింహులపల్లి గ్రామంలో అమరగాని కొమరయ్య కాలుకు శస్త్ర చికిత్స జరిగి ఇంటికి పరిమితమై ఉన్నందున ఆయనకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ద్వారా అందజేశారు అలాగే సిరిసిల్ల లో వివిధ సేవా కార్యక్రమాలు పౌండేషన్ సభ్యులు చే సారు. దామోదర్ యాదవ్ సేవా కార్యక్రమాల గురించి మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ మాట్లాడుతూ దామోదర్ యాదవ్ చేసిన ఎన్నో కార్యక్రమాల గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ సేవా కార్యక్రమాలలో ఆయా సంబంధిత ఫౌండేషన్ సభ్యులు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## 42 ట్రాక్టర్‌లతో రాజన్న కోడెలకు ఉచిత పశుగ్రాసం



**సుల్తానాబాద్,మే 10 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం లో గల కోడెలకు 42 ట్రాక్టర్లతో ఉచితంగా పశు గ్రా సం తరలించారు.సుల్తానాబాద్ మండలం కను కుల,మారుతి నగర్, రామునిపల్లి ప్రాంత ప్రజలు జానకి రామ ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో 42 ట్రాక్టర్లతో వేములవాడ లోని శ్రీ రాజ రాజేశ్వర ఆలయలంలోని గోమాతలకు ఉచితం గా పశుగ్రాసాన్ని తరలించినట్లు ట్రాక్టర్స్ ఓనర్స్ పే ర్కొన్నారు. ఈ సందర్భంగా జానకిరామ ట్రాక్టర్స్ ఓనర్స్ మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి గోమాతలకు గత 8 సంవత్సరాలుగా ఉచి తంగా పశుగ్రాసాన్ని తరలించడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో పశుగ్రాసం లోడుతో వెళ్తున్న 42 ట్రాక్టర్ల ఒకేసారి వెళ్లడం పలువురినిఆకట్టుకుంది. కనుకుల, రాము నిపల్లి, మారుతినగర్ ప్రాంత జానకిరామ ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ వారు తరలివెళ్లారు.

## అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు

- జిల్లా కేంద్రంలో తనిఖీలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పెద్దపల్లి డిసిపి కరుణాకర్



**పెద్దపల్లి, మే10(నినాదం న్యూస్):**
భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి.పి కరుణాకర్ పర్యవేక్షణలో సబ్ డివిజన్ సిబ్బందితో పెద్దపల్లి రైల్వే స్టేషన్,బస్టాండ్ ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్, డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు తారస పడితే,వస్తువులు కనిపిస్తే, సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ తనిఖీ లలో డీసీపీ వెంట పెద్దపల్లి కెసిపి జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ, ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు, మల్లేష్, మధుకర్, నరేష్ బాంబు స్వాడ్, డాగ్ స్వాడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### -జెఎస్ఆర్ హాస్పిటల్ అడ్మిన్ ఆయిల రమేష్

**సుల్తానాబాద్, మే 10 (నినాదం న్యూస్):**
ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మండల ప్రజలు స ద్వినియోగం చేసుకోవాలని జె ఎస్ ఆర్ హాస్పట ల్ అడ్మిన్ అయిల రమేష్ పిలుపు నిచ్చారు.ఆది వారం 11వ తేదీన సుల్తానాబాద్ మండల కేంద్రం లోని పూసాల రోడ్లో గల జెఎస్ఆర్ హాస్పిటల్ ఆవ రణలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వ హించబ డునని నిర్వాహకులు తెలిపారు.ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## గాలి వానతో కూలిన రేకుల పైకప్పు



**ధర్మారం మే 10 (నినాదం న్యూస్):**
అకాల వర్షం గాలివాన తో రేకుల పైకాప్పు కూలిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది వివరాలలోకి వెళితే మండల కేంద్రానికి చెందిన బచ్చలి పోచయ్య కు చెందిన రేకుల షెడ్డు ఈరోజు కురిసిన అకాల వర్షం గాలి వానతో తన రేకుల పైకప్పు కొట్టుకపోయా ఇల్లును సైతం చిన్న భిన్నం చేసింది ఒక్కసారి వచ్చిన గాలితో పైకప్పు కూలిపోగా ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు భయంతో బయటికి పరుగులు తీశారు ప్రాణం అపాయం తప్పింది. ప్రభుత్వమే నా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

## మైనర్స్ డ్రైవింగ్ పై అవగాహన

### -సీఐ చరమంద రాజు



**హుజూర్ నగర్ మే 10 ( నినాదం న్యూస్):**
హుజూర్ నగర్ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటాము రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం కార్ డ్రైవింగ్ నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించి వాహనాలు నడపాలని సిఐ చరమందరాజు తెలిపారు హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్లలో మైనర్లు వాహనాలు నడిపి దొరకగా వారి తల్లిదండ్రులని సర్కిల్ ఆఫీస్ తీసుకువచ్చి వారందరికీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. తర్వాత పట్టుబడ్డ వాహనాలపై చట్టబకారం వారి పైన ఫైన్ విధించడం జరిగింది అని అన్నారు 18 సంవత్సరాల లోపు గల మైనర్లు ఎవరు కూడా వాహనాలు నడపరాదని ఎవరైనా నడిపించో చట్టప్రకారం వారిపైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది మైనర్ వాహనాలు నడపడం వలన ప్రమాదాలు కారణం అవుతున్నారని అదేవిధంగా వారి నిండు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆ విధంగా ఎవరు చేసుకోకూడదని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ గరిడేపల్లి నేరేడుచర్ల మఠంపల్లి పాలకవీడు ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత



**మంచిర్యాల ప్రతి నిధి, మే 10 (నినాదం న్యూస్):**
విద్యారంగా అభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. శనివారం లక్షెట్టీపేట్ మున్సిపాలిటీ పరిధిలో నూతన నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల, కళాశాల భవనాల పనులను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ నేను చదువుకున్న స్కూల్ , కళాశాల భవనాన్ని కట్టించడం నా అదృష్టమని అన్నారు.సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ కార్యాలయంలో

# స.హ చట్టం బోర్డు ఏర్పాటు

**నినాదం వార్తకు స్పందన..**







**వనపర్తి ప్రతినిధి, మే 10 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యా లయానికి సమాచార హక్కు చట్టం బోర్డులేదని 'నినాదం' దినపత్రికలో గురువారం వార్త ప్రచురిత మైంది. దీనికి స్పందించిన ఈ డబ్ల్యు ఐడిసి అధికారులు శనివారం కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా ఈ కార్యాలయంలో సహ చట్టం బోర్డు ఏర్పాటు చేయలేదు. 'నినాదం' పత్రికలో వార్త రావడంతో డిప్యూటీ ఈఈ వెంకట్ రెడ్డి స్పందించి సహ చట్టం బోర్డు ను కార్యాలయంలో ఏర్పాటు చేశారు. వార్తకు స్పందించి సహ చట్టం బోర్డు ఏర్పాటు చేసినందుకు 'నినాదం' దినపత్రికకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.



## ఈ కార్యాలయానికి సహ చట్టం వర్తించదా..?

**కార్యాలయం ఒకటి.. సహ చట్టం బోర్డు మరొకటి - అధికారుల నిర్లక్ష్యంతో దరఖాస్తుదారులు అయోమయం**

**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్)** కార్యాలయం ఒకటైతే.. సహచట్టం బోర్డు మరొక కార్యాలయానిది.. ప్రతిరోజు అధికారులు కార్యాలయానికి వస్తున్న కనీసం సహచట్టం బోర్డు లేదని, మరొక కార్యాలయం బోర్డు ఉందని గమనించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాల వెనక ఈడబ్ల్యుఐడీసీ (తెలంగాణ రాష్ట్ర విద్యా, మరియు సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సబ్ డివిజన్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో పాటు కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ ఉంటారు. గతంలో ఇక్కడ పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ఉండేది. ఈ కార్యాలయం ఇక్కడి నుండి మార్చ డంతో ఇందులో టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అప్పట్లో ఈ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం బోర్డును పంచాయతీరాజ్ సబ్ డివిజన్ అధికారులు ఏర్పా టు చేశారు. కార్యాలయం మార్చి ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసిన సహచట్టం బోర్డును మాత్రం ఏర్పాటు చేయలేదు. పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డే వచ్చి పోయే వారికి దర్శనమిస్తున్నది. ఈ డబ్ల్యు ఐ డి సి అధికా రులు సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ డబ్ల్యు ఐ డి సి పరిధిలో జరిగే పనుల్లో నిధుల వివరాలు, ఖర్చు చేసిన నిధులు, పనుల్లో నాణ్యత, పారదర్శకత తదితర వివరాలు తెలుసుకునేందుకు సహ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడు తుంది. కానీ ఈ కార్యాలయ అధికారులు సమాచార హక్కు చట్టం అధికారులు ఎవరో తెలవకూడదనా.. లేక నిర్లక్ష్యమా.. తెలియదు కానీ బోర్డును మాత్రం ఏర్పాటు చేయకుండా సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు

www.ninadam.co.in
నినాదం
TELANGANA PRANTHIYAM Page 3 08 May 2025
https://epaper.ninadam.co.in/clip/280430

# ప్లే గ్రౌండ్ ఇలా...

## సమ్మర్ క్యాంపు నిర్వహించడం ఎలా....

**జలమయమైన క్రీడల పుట్టినిల్లు సుల్తానాబాద్ మైదానం....**



**సుల్తానాబాద్, మే 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే ఖో ఖో క్రీడకు కంచు కోటైన పెద్ద పల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం క్రీడలకు పుట్టినిల్లుగా పేరుగాంచింది. రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్న ఈ క్రీడ మైదానం పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, చినుకు పడితేచాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం జలమ యం అవుతుందని పలువురు క్రీడాకారులు, వాకర్స్, ఖోలో ఇండియా కోచ్, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో వాలీబాల్, ఖో ఖో క్రీడలు ఆడుతున్న క్రీడా కారులకు ఆటంకంఏర్పడిందని అంత ర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం పెట్టిందే పేరు అని, ఈ మైదా నంలో క్రీడలు నేర్చుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి సు ల్తానాబాద్ పేరు ప్రఖ్యా తులు నిలిపారని అన్నారు. కానీ సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానం అభివృ ద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్టుంటుందని పలువురు అంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చినుకు పడితే చాలు మైదానం జలమయ మవుతుందని, క్రీడాకారులకు ఇబ్బంది ఏర్పడు తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి క్రీడా శిక్షణ నిర్వహించడం కష్టంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మైదానాన్ని అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.



## కేసీఆర్ కృషితోనే మెడికల్ కాలేజ్ ఏర్పాటు

**మంచిర్యాల ప్రతినిధి, మే 10 (నినాదం న్యూస్) :**

మాజీ సీఎం కెసిఆర్ కృషి వల్లనే జిల్లాలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. శనివారం మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాల జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు ఎంతో కాలంగా వైద్య కళాశాల కోసం ఎదురుచూస్తుం డడంతో వారి డిమాండ్ ను కెసిఆర్ నెరవేర్చారని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఇది వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ తిరుపతి, బేర సత్యనారాయణ, అక్కూరి సుబ్బయ్య కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.



# సరస్వతీ పుష్కరాల ప్రారంభానికి సమయం ఆసన్నమవుతుంది

**రాత్రి పగలు అనకుండా పనులు నిర్వహించాలి**

**పుష్కరాలను విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహాదేవపూర్ మే 10, (నినాదం న్యూస్):** ఈనెల 15 నుండి పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో అత్యంత వైభవంగా నిర్వహించే సరస్వతి నది పుష్కరాల ప్రారంభానికి సమయం ఆసన్నమైందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాల అభివృద్ధి పనులను పరిశీ లించారు. సరస్వతి మాత విగ్రహం, జ్ఞానదీపం, స్టాళ్లు, పుష్కర స్నానాలు ఆచరించే నదీ ప్రాంతం పారిశుద్ధ్య ఏర్పాట్లు విద్యుత్ సరఫరా త్రాగునీరు మరుగుదొడ్ల ఏర్పాటు లాంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటలు అభివృద్ధి పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్లకుఆదేశించారు. సరస్వతి మాత విగ్రహం పూలతో ముస్తాబ్ చేయాలని, పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలకు సమన్వయంతో ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్,దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## నాకు తెలియకుండానే హీరోను చేశారు




**శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్ మూవీపై వెన్నెల కిషోర్**

తాను హీరో అని తనకే తెలియకుండా ఒక సినిమా చేసినట్లు వెన్నెల కిషోర్ చెప్పుకొచ్చాడు. అసలు విషయం ఏమిటంటే, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాలో హీరో వెన్నెల కిషోర్ అని ముందు నుంచి సినిమా టీం చెబుతూవచ్చింది. అంతేకాక, వెన్నెల కిషోర్ ప్రమోషన్స్‌కి ఎందుకు రాలేదు అంటే, అది ఆయన్ని అడగాలంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. ఈ విషయం మీద వెన్నెల కిషోర్ స్పందించాడు. నాకు నేను ఈ సినిమాలో హీరో అనే సంగతి తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను. ఎందుకంటే కొంతమంది కథ మొత్తం అడిగితే ఫీల్అవుతున్నారు. కాబట్టి నా వరకు ట్రాక్ చెప్పమన్నాను, చె ప్పారు. ఏడు రోజుల డేట్స్ ఇచ్చాను, షూట్ చేశాను. తర్వాత ఇంకొన్ని ఎమోష నల్ సీన్స్ యాడ్ చేయాలన్నారు. వెళ్లి నటించి వచ్చాను. సినిమా రిలీజ్ సమ యంలో నేను హీరో అని పోస్టర్ వేస్తే ఆశ్చర్యపోయాను. అసలు నాకే తెలియ కుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు ముందు చెప్పినప్పుడు ఆ సినిమాలో వేరే హీరో ఉన్నాడు, అతనికి జంటగా అనన్య నాగాళ్ల నటిస్తుందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ముందే నాకు దర్శక నిర్మాతలు నేనే హీరోనని చెప్పి ఉంటే, అప్పుడు నేను ప్రమోషన్స్‌కి కూడా వచ్చి ఉండేవాడినేమో అంటూ ఆయన మాట్లాడారు.

# మరోమారు విజయ్, రష్మికల జోడీ






విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శు క్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, టి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 - 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టుగా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.

## బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్..!



'ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో యూనిఫాం ధరించి.. రైఫిల్ పట్టుకొని నుదుటన సిందూరం పెట్టుకుంటోన్న మహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు. ప్రస్తుతం భారత్ - పాక్‌ల మధ్య జరుగుతోన్న ఉద్రిక్తతలను, పహల్గాం సంఘటనను ఈ చిత్రంలో చూపనున్నట్లు స్పష్టమవుతోంది. త్వరలోనే ఇందులో నటించనున్న నటీనటుల వివరాలను వెల్లడించనున్నారు. ఉగ్రవాద లోకానికి వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా తీసేందుకు సినీ దర్శక నిర్మాతలు పోటీపడ్డారు. ఈ పేరును ప్రకటించినప్పుడే సుమారు 15 నిర్మాణ సంస్థలు దీనికోసం రిజిస్టర్ చేసుకున్నాయి. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో జీ స్టూడియోస్, టీ సిరీస్ లాంటి కొన్ని బాలీవుడ్ బడా నిర్మాణసంస్థలు కూడా ఈ పేరు కోసం పోటీ-పడుతూ దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.




## దశాబ్దాల బాధకు ఇది సమాధానం

**యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్**

పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. టెర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటున్నాం. ఇలాంటి టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ.

# ప్రదీప్ రంగనాథన్..డ్యూడ్ మూవీ



తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో దర్శనమిచ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ద్విభాషా ప్రాజెక్ట్ కోసం యంగ్ అండ్ టాలెంటెడ్ టీమ్‌ను రంగంలోకి దింపింది. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో రైజింగ్ స్టార్ సాయి అభ్యంకర్ లీడ్ చేస్తుండగా, సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి హ్యాండిల్ చేస్తున్నాడు. ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు, ఎడిటింగ్‌ను బరత్ విక్రమన్ స్టీర్ చేస్తున్నారు, సినిమా విజువల్ వరల్డ్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడాని కిప్రస్తుతం షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. దీపావళికి ఆడియన్స్‌కు కిక్కిచ్చే ఎంటర్‌టైనర్ ఇవ్వడానికి టీమ్ ఫుల్ స్పీడ్‌లో వర్క్ చేస్తోంది. 'డ్యూడ్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ లాంగ్వేజెస్‌లో రిలీజ్ కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741